సంపుటము – IV
నెం. 2

30 ఆగస్టు, 1996
మంగళవారము,
(శక సం. 1918)
భాద్రం-8)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయసూచిక

| | | పేజీ.నెం. |
|---|---|---|
| 1. | సభాకార్యక్రమము: వాయిదా తీర్మానం గురించి. | .. 87 |
| 2. | ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు | .. 88 |
| 3. | జీరో అవర్. | .. 120 |
| 4. | అర్జీల సమర్పణ | .. 133 |
| 5. | రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొనివచ్చిన విషయము: మెదక్‌జిల్లా, రామచంద్రాపురం, పటాన్ చెరువు మండలాలలోని ప్రభుత్వ భూమిని దురాక్రమణ చేయుట గూర్చి. | 134 |

(తరువాయి మూడవ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1997.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ టి. గోపాలకృష్ణారెడ్డి |
| | | శ్రీ ఎం. రాజయ్య |
| | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి. సుబ్బారావు |
| | | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ టి.వి. శర్మ |
| | | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | | శ్రీ అహమద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| సహాయ కార్యదర్శులు | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఎన్. సువర్ణరాజు |
| | | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ షైకూర్ రెహమాన్ అన్సారి |
| | | శ్రీ ఆర్. అంజయ్య |
| | | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| చీఫ్ రిపోర్టర్ | | శ్రీ పి. కాశిరాజు |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

### (పదవ శాసనసభ)

### ఎనిమిదవ సమావేశము : ఎనిమిదవ రోజు

---

శుక్రవారము, 30 ఆగష్టు 1996

---

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

### సభాకార్యక్రమము

### వాయిదా తీర్మానం గురించి

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మేము అడ్జర్న్‌మెంట్ మోషను యిచ్చాము. ప్రొద్దుటూరు నుండి కార్మికులు వచ్చారండీ. సుమారు 30 వేల .....

**Mr. Speaker:-** I have received the adjournment motion.

(Interruptions)

Please. The adjournment motion given by Sarvasri P. Janardhan Reddy, N. Varadarajulu Reddy, Dr. D.L. Ravindra Reddy, M. Kodanda Reddy, D. Nagender and E. Prathapa Reddy with regard to non-payment of dues to the farmers and also non-payment of salaries to the employees of Proddatur Milk Products of Cuddapah district has been disallowed. Notice under Rule 74 is already given and I have posted it to Monday.

(Interruptions)

I will include these names.

(Interruptions)

No. Let him mention after Question-Hour.

---

* An asterisk before the name indicates confirmation by the Member.

## ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### నాగార్జునసాగర్ ఎడమకాలువ ఆధునికీకరణ

*2364–(వై)–శ్రీ వి. చందర్‌రావు (కోదాడ), శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి), శ్రీ ఎ. సుదర్శన్ (సూర్యాపేట):– పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కాలువకొననున్న భూములకు నీరు అందేటట్లు చూసేందుకుగాను నాగార్జునసాగర్ ఎడమకాలువ ఆధునికీకరణను చేపట్టాలను ప్రతిపాదన ఏదైనా కలదా;

(ఆ) అయినచో, ఆధునికీకరించదలచిన పెద్ద, చిన్న నీటిసరఫరా కాలువల వివరాలేమి;

(ఇ) ఎత్తిపోతల నీటిపారుదల పథకాలన్నిటినీ ప్రభుత్వ బాధ్యత నుండి తప్పించి ఆయకట్టుదారులకు అప్పగించాలను ప్రతిపాదన ఏదైనా కలదా?

భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి (డాక్టర్ కోడెల శివప్రసాదరావు):–
(అ) అవునండి.

(ఆ) నాగార్జునసాగరు ప్రాజెక్టుకు ఆధునీకరణ పథకాన్ని ప్రతిపాదించడమయింది. ఈ ఆధునీకరణ పథకానికి సవివరమైన మార్గదర్శక సూత్రాలను జారీ చేయడమయింది; సవివరమైన అంచనాలను తయారు చేయడం జరుగుతున్నది. అయితే, నాగార్జునసాగర్ ప్రాజెక్టులో గండ్లను నివారించే ఉద్దేశంతో తగిన చర్యలను సూచించడానికి, 3–2–93 తేదీ మెమో నెం. 6230/ఎన్.ఎస్.పి.II (1)/93–1 (పిడబ్ల్యుడి) ద్వారా, ఒక సాంకేతిక నిపుణుల సంఘాన్ని నియమించడం జరిగింది. సిఫారసుల ప్రకారం పనులను చేపట్టడం జరుగుతున్నది.

(ఇ) ఈ ప్రతిపాదన పరిశీలనలో వుంది.

శ్రీ వి. చందర్‌రావు:– అధ్యక్షా, కాలువల చివరి భూములకు నీళ్లు అందించేందుకు లిఫ్టు ఇరిగేషన్ ద్వారా, సప్లిమెంటరీ స్కీము ద్వారా చేస్తామన్నారు. అందుకోసం సబ్ డివిజనును వేశారు. తరువాత దానిని ఎత్తివేశారు. అది ఎందుకు చేశారో తెలియదు. వాస్తవానికి ఈ రోజు కాలువల చివరి భూములకు 50 శాతం భూములకు కూడా నీరు అందడం లేదు. పోయిన సంవత్సరం రెండవ పంటకు నీరు యిస్తాం అన్నారు. యివ్వలేదు. 13వ నెంబరు కాలువకు నీళ్లు యివ్వలేదు. కాలువలను ఆధునికీకరణ చేస్తాము అన్నారు. అందుకోసం ఏ మాత్రం ఖర్చు చేయలేదు. వాస్తవానికి మోటర్లు కాలిపోయి, కరెంటు కనెక్షన్స్ లేక కాలువలకు, పంటలకు కూడా నీరు లేక పరిస్థితులు అధ్వాన్నంగా వున్నాయి. ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి కరెంటు కనెక్షన్స్ విషయంలో చెప్పుకోవడం జరిగింది. అందువల్ల కాల్వల మరమ్మత్తుల కోసం, రైతుల యిబ్బందులను

పరిష్కరించేందుకు నిధులు కేటాయించవలసిందిగానూ, వారి ఆందోళనను దూరం చేయవలసిందిగానూ తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, లెఫ్ట్ కెనాల్‌ను ఆధునికీకరించి కాలువల చివరి భూములకు నీరు అందించాలనే ప్రధానోద్దేశ్యం మాకు వుంది. దానితోబాటు ఈ కెనాల్ మోడరన్నైజేషను తద్వారా దానిని ఎస్.ఎల్.బి.సి కి అనుసంధానం చేయాలన్న వుద్దేశ్యం కూడా వుండటంతో, రెగ్యులర్ డివిజనుకు సబ్ డివిజనును ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రయత్నించాము. హుజూరునగర్‌లోని రెగ్యులర్ డివిజను దీనిని చూస్తూ వుండటం వల్ల ఈ సబ్ డివిజనును ఎత్తివేయడం జరిగింది. నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ పదకానికి సంబంధించి సభ్యులతోనూ, రైతు ప్రతినిధులతోనూ సమావేశం ఏర్పాటు చేసి వివరంగా చర్చించడం జరిగింది. కరెంటు కనెక్షన్స్ యిచ్చాము. అయితే కాల్వల రిపేర్స్‌కు సుమారు 80 లక్షల రూపాయలు అవసరం అవుతాయని ఎ.పి ఎస్.ఐ.డి.సి అంచనా వేసింది. రిపేర్స్ చేయిస్తాము. 1992 నుంచి కాల్వలలో రిపేర్స్ చేయకపోవడం వల్ల సమస్యలు ఉత్పన్నమయ్యాయి. ఈ విషయం ముఖ్యమంత్రిగారికి తెలయజేయడం జరిగింది. త్వరలో సమస్యలను పరిష్కరిస్తాము.

శ్రీ వి. చందర్ రావు:– సబ్ డివిజనును నేసి ఎత్తి వేశారు. తిరిగి దానిని ఏర్పాటు చేస్తారా?

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– ఈ సబ్ డివిజనును సప్లిమెంటేషను కోసం వేయడం జరిగింది. ఇప్పుడు రెగ్యులర్ డివిజనే ఆ విషయాలను చూడడం వల్ల సబ్ డివిజనును ఎత్తి వేయడం జరిగింది.

శ్రీమతి వై. సీతాదేవి:– అధ్యక్షా, 1995–96కు గాను రెండవ పంటకు యివ్వవలసి వుంది. కాలువలలో బ్రీచెస్ వున్నాయి. అందువలన త్వరగా మరమ్మత్తులు చేయించవలసిందిగా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేశాము. త్వరలో బ్రీచెస్ పనులు పూర్తి చేస్తామన్నారు. I want to know how many works are taken up, what is the estimated cost, how many works are completed, how many works are leftever and by which time the leftever works will be completed.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– ఆయకట్టు క్రింద భూములన్నింటికీ ఒక క్రాప్‌కే నీరు యివ్వాలని ఒరిజినల్ డిజైనులోనే వుంది. పోయిన సంవత్సరం ఒక పంటకు నీరు యివ్వడం జరిగింది. అంతేగాకుండా లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్ క్రింద భూముల రైతులకు 10 కోట్ల రూపాయల చొప్పున రిపేర్స్ నిమిత్తం నిధులు యివ్వడం జరిగింది. లెఫ్ట్ కెనాల్ క్రింద 534 పనులు చేపట్టడం జరిగింది. అందులో కొన్ని పూర్తి అయ్యాయి. మిగిలినవి పూర్తి అవుతున్నాయి. వివరాలన్నీ అందజేస్తామని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. సుదర్శన్:- అధ్యక్షా, ఈ కాల్వల ఆధునికీకరణ కొరకు మార్గదర్శక సూత్రాలను వేయడం జరిగిందని మంత్రిగారు చెప్పారు. 3.2.1993న జి.ఓ. జారీ చేయడం జరిగింది. నిపుణుల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేయడం జరిగింది? అది ఎప్పటి లోగా నివేదికను సమర్పిస్తుంది? వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, 1993లో నిపుణుల కమిటీ, ముఖ్యంగా సాగర్ కెనాల్ క్రింద కాల్వలకు గండ్లు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకునేందుకుగాను ఏర్పాటు చేయబడింది. మార్గదర్శక సూత్రాల ప్రకారం హెడ్ వర్క్స్ కొరకు కాలువల గండ్లు పడేందుకు సిద్ధంగా వున్న వాటిని పూడ్చి, లైనింగు వేయడం కోసం, రిపేర్స్ నిమిత్తం నిధులు కేటాయించడం జరిగింది. అందుకొరకు సుమారు 119 కోట్ల రూపాయలు అవుతాయని అంచనా వేయబడింది. 1994-95 సంవత్సరానికిగాను 10 కోట్ల రూపాయలు కేటాయించాము. అందులో 8.6 కోట్ల రూపాయలు ఖర్చు అయింది. 1995-96కుగాను కేటాయించిన దానిలో 5.43 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. 1996లో 10 కోట్ల రూపాయలు కేటాయించినా, అవి పూర్తిగా ఖర్చు కాలేదు. నాలుగున్నర కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చుపెట్టడం జరిగింది. ఫండ్సును ఎలకేట్ చేసిన తరువాత, మేము కేంద్రం నుండి సహాయం అడిగాము. వనరులను బట్టి సహాయం అందించడం జరుగుతుందని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నక్రేకల్):- నిపుణుల అంచనాల ప్రకారం యిందుకోసం 100 కోట్ల రూపాయలు కావలసి వుంది. మంత్రిగారు చెప్పినట్లు 10 కోట్ల రూపాయలు యిస్తే అందులో రూ. 4 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. నీళ్ళు వదిలేముందు కంట్రాక్టర్‌కు యిస్తారు. పనులు జరిగినా జరుగకపోయినా బిల్లులు చేస్తారు. పనులు జరుగవు. పోయిన సంవత్సరం రెండవ పంటకు నీళ్ళు లేవు. వాస్తవాలను ఆలోచించి, మెటీరియల్ అదీ యిచ్చి ముందుగా పనులు చేయించండి. ఆ పనులు వేసవి లోపు అంటే, జూన్ లోపు అయిపోయేట్లు చూడండి.

8.40 ఉ. అధ్యక్షా, ఎంత చెప్పినా కూడా ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు కొల్యూడ్ జరుగుతూ వుంది. మీరు ఇచ్చిన 10 కోట్ల రూపాయలు తెగిన గండ్లకు పోతున్నాయి. 5, 10 కోట్ల రూపాయలు కేటాయిస్తే దాని వల్ల ఏమీ ఉపయోగం లేదు. అసలు 100 కోట్ల రూపాయలు ఒకేసారి కేటాయిస్తే దానివల్ల నీరు మిగులుతుంది లేకపోతే ఇదే పరిస్థితి ఉంటుంది. జపాన్‌తో ఎన్ని కోట్ల రూపాయలకు సంప్రదింపులు ప్రారంభం అయ్యాయి అనేవి దయచేసి చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, ఈ 10 కోట్ల రూపాయలు గత సంవత్సరం ఎడమ కాలువకు కేటాయించాము. గౌరవసభ్యులు చెప్పినట్లు కొంతవరకు వాస్తవం. ఇది నేను కూడా అంగీకరిస్తున్నాను. పూర్తిగా ఎస్టిమేట్సు అయిన తరువాత టెండర్లు ఖరారు చేయడం కెనాల్ క్లోజ్ చేసే నాటికి జరిగి ఉంటే పూర్తిగా పనులు చేయడానికి అవకాశం ఉంటుంది. అది జరగకపోయినందువల్ల పనులు సంతృప్తిగా

కాకపోవడం ఒక ఎత్తు. ఇంజనీర్లతో కొల్యూడ్ అయి తక్కువ నాణ్యతతో పనులు చేయించి కొన్ని చోట్ల అవినీతి జరిగిన సందర్భాలు ఉన్నాయి, నేను కూడా అంగీకరిస్తున్నాను. దానిని నివారించడం కోసం పోయిన సంవత్సరం, ఎక్కడైతే పనులు పూర్తి చేయగల్గుతారో అంతవరకే చేయండని చెప్పాము. గతంలో మాదిరిగా కాకుండా పనులు పూర్తి అయిన తరువాత కాలువలలోకి నీరు వదిలే ముందు ఒక 5, 6 రోజులు టైము కేటాయించి క్వాలిటీ వెరిఫై చేసుకోవలసింది అని చెప్పాము. ప్రజాప్రతినిధులు కాని అధికారులు కానీ ఎక్కడన్నా అవినీతి ఆరోపణలు ఉంటే క్వాలిటీ కంట్రోల్ వారితో సరిదిద్దుకొని నీరు మాత్రం వదిలాలి అని చెప్పాము. ఎటువంటి అవినీతి లేకుండా చేయమని స్పష్టమైనటువంటి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అందుకనే 10 కోట్ల రూపాయలు పూర్తిగా ఉపయోగించుకోలేక పోతున్నాము. 111 కోట్ల రూపాయలతో కొంత డబ్బు మాడ్రనైజేషన్‌కి కేటాయించి ఇవ్వడం జరిగింది. అయినప్పటికి కూడా మోడ్రనైజేషన్ పథకం అమలులో బ్రీచెస్ పడకుండా, బ్రీచెస్ పడే వల్నరబుల్ పాయింట్సు ఉంటే వాటికి తగిన జాగ్రత్తలు తీసుకోమని స్ట్రిక్చర్సు మళ్ళీ మార్చుకోమని చెప్పాము. అన్ని కార్యక్రమాలు ఇంతకుముందే మనవి చేశాను. రైట్ కెనాల్ నిధుల లభ్యతను బట్టి పూర్తి చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):– అధ్యక్షా, ముందుగా 10 శాతం తీసుకొన్నారు పని ఎట్లా పూర్తి అవుతుంది?

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా వారు అనవసరమైన ఆరోపణలు చేస్తే మర్యాదగా ఉండదు. చేతనైతే రుజువుచేసుకోమనండి.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– అధ్యక్షా, ఈ ఆరోపణలు, ప్రత్యారోపణలతో కాలువలు బాగుపడవు. కాలువలు బాగుపడి టేలెండు ఏరియాకు నీరు పోవాలి. రైట్ కెనాల్ సంగతి మంత్రిగారికి తెలుసు. జోన్ 1 లో మొత్తం నల్గొండ జిల్లా, జోన్ 2లో ఖమ్మం జిల్లా, జోన్ 3లో బోడేపూడి వెంకటేశ్వరరావుగారి నియోజకవర్గం మరియు కృష్ణా జిల్లా వస్తాయి. కృష్ణా జిల్లాకు నీరు పోవడం అనేది బహు అరుదు. జోన్ 2లో చాలా బ్రీచెస్ ఉన్నాయని పోయిన శాసనసభ సమావేశాల్లో ఇక్కడ రిపోర్టు చేశాము. ఇచ్చినటువంటి డబ్బు ప్రాపర్‌గా ఖర్చు కాలేదు. 10 కోట్ల రూపాయలు ఇస్తే 8 కోట్ల రూపాయలు ఖర్చు అయినదని ఇప్పుడు కూడా మంత్రిగారు చెబుతున్నారు. అప్పుడు 119- కోట్ల రూపాయలు కాని ఇప్పుడు ఎస్.ఎస్.ఆర్. రేట్లు పెరిగాయి కాబట్టి మోడ్రనైజేషన్ చేయాలంటే 200 కోట్ల రూపాయలు అవుతుంది. టేలెండ్‌ఏరియాకు ఎప్పుడూ నీరుపోలేదు. ఈ బ్రీచెస్‌పడకుండా టెక్నికల్ ఎక్స్‌పర్ట్సు కమిటీ వేశారు. 1993–96 ఈ 3 సంవత్సరాలలో బ్రీచెస్ పడకుండా ఏయే చర్యలు తీసుకొన్నారు? ఎంత పూర్తి చేశారు? నీరు అందడంలేదని చాలా ఆందోళన వెలిబుచ్చుతున్నారు. దీనిని నివారించడానికి ఈ బడ్జెటులో మరింత డబ్బుని కేటాయించాలి. ఇప్పుడయితే నీరు విడుదల చేశారు, ఇప్పుడు డబ్బులు ఇవ్వమని నేను అనడంలేదు. ఇప్పుడు ఇచ్చినట్లయితే తినడానికి ఉపయోగపడుతుంది. ఈ సీజన్ అయిపోయిన తరువాత విడుదల

చేయండి. ఎక్కడెక్కడ బ్రీచెస్ జరిగాయో వాటిని పరిష్కారం చేయడానికి, పర్మినెంటు లైనింగ్ చేయడానికి మంత్రిగారు తీసుకొనే చర్యలు ఏమిటి? అట్లాగే 1993 కమిటీ రిపోర్టు సభ ముందు పెడతారా?

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, గత సంవత్సరంలో కృష్ణాజిల్లాలో కాని ఖమ్మం జిల్లాలో కాని మెరుగ్గానే నీరు అందించగలిగామని మాత్రం మనవిచేస్తున్నాను. అదేవిధంగా టే లెండ్ ఏరియాకు సంబంధించిన దాని మీద చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. ఇవ్వాళ రివైజ్డు ఎస్టిమేట్సు ప్రకారం 20, 30 కోట్ల రూపాయలు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి నిధులు లభ్యతను బట్టి లేదా ఇంకా నిధుల్ని ఎక్స్‌ప్లాయిట్ చేసే అవకాశాలు ఏమైనా ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించి వర్క్ టేకప్ చేయడం జరుగుతుంది. ఈ బడ్జెటులో తగిన నిధులు కేటాయించి పనులు చేస్తామని చెప్పి తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

Mr. Speaker:- Will you place the expert committee report on the Table of the House?

Dr. Kodela Siva Prasada Rao:- Yes, Sir.

శ్రీ టి. వెంకటేశ్వరరావు (మధిర):– అధ్యక్షా, ఇందులో 3, 4 ప్రశ్నలు ఇమిడి ఉన్నాయి. సమస్య తీవ్రమైనది కావడం వలన 10 మంది అడగవలసి వచ్చింది. కుడి, ఎడమ కాలువల కోసం 10 కోట్ల రూపాయలు కేటాయించి డబ్బులు రిలీజ్ కాగా ఎండాకాలం పోయిన తరువాత వర్షాకాలం ప్రారంభంలో పనులు ప్రారంభించారు. శ్రీ రాఘవరెడ్డిగారు చెప్పినట్లు మూడు కమిటీలు వేశారు. ఆఖరు కమిటీని శ్రీ విజయభాస్కర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వేశారండి. ఉన్న మరమత్తులను చేయడానికి 187 కోట్ల రూపాయలు కావాలని చెప్పారు. ఎడమ కాలువ ద్వారా కృష్ణా జిల్లాలో, పశ్చిమ గోదావరి జిల్లాలో గత 25 సంవత్సరాల కాలంలో ఒక్క చుక్క కూడా పారలేదు. వేములపాడు మేజర్ ఎంత అధ్వాన్న స్థితిలో ఉన్నదో మంత్రిగారు ఆలోచించాలి. 10 లక్షల ఎకరాలు ఆయకట్టును స్థిరీకరించారు. దానిలో ఇంకా 2 లక్షల ఎకరాలు సేద్యం కావడంలేదు, అది యదార్థం అని చెబుతున్నాను. ఆధునీకీకరణ పేరుతో నల్గొండ జిల్లాలో నాపరాళ్లు పెట్టి లైనింగ్ చేశారు. అది కూలిపోయింది. నాపరాళ్లు ఎత్తుకొనిపోయే పరిస్థితి ఉన్నది. చుక్క నీరు రాదు. గత సంవత్సరం నీరు వచ్చిన మాట నిజం. ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని రెండవ పంటకు నీరు ఇవ్వకుండా, మొదటి పంటకు నీరు ఇవ్వవలసిన అవసరం ఉందనే పేరుతో కేంద్రీకరించి చూస్తే చివరి దాకా నీరు వచ్చే ఛాన్సు పోయింది. రైతు కమిటీలు అంటున్నారు. మీకు ఒక ఉదాహరణ చెబుతాను. కీర్తిశేషులు రజబ్అలీగారు బ్రతికి ఉన్నప్పుడు నేను ఆయన కలసి చొరవ తీసుకొని 3 సంవత్సరాల క్రితం రైతులకు 5 లక్షల రూపాయల వర్క్సు ఇప్పించాము. రైతులు డబ్బులు వసూలు చేసుకొని పని బాగా చేశారు. అధికారులు బాగా ఉందని అన్నారు. రెండు సంవత్సరాలు అయినది. ఇంతవరకు ప్రభుత్వం పైసా డబ్బు ఇవ్వలేదు. ఆ వివరాలు మీరు విచారించండి. 73వ కిలోమీటరు

దగ్గర 33 వర్కుకు సంబంధించి పనిలేని చోట ఊరికే మట్టిపోసి సగం డబ్బులు కంటే ఎక్కువ ఖర్చు చేశారు. మంత్రిగారికి రిపోర్టు కూడా ఇచ్చాను. ఈ సంవత్సరం గుంటూరు, ప్రకాశం జిల్లాలకు కొంత వర్క్ జరిగిందనే మాట మీరు మా దగ్గర చెప్పారు. మైలవరం దగ్గర 10 కిలోమీటర్ల నుంచి 292 కిలోమీటర్లు వరకు 10 యూనిట్లు వర్క్స్ బెడ్ లెవల్‌కు పోలేదు. దాని గట్టుకి ఉన్న మరొక ప్రమాదం ఇంతవరకు తొలిగిపోలేదు. తరువాత 50 వేల రూపాయల వర్కుని రెండు లక్షల రూపాయలకు చేశారు. నేను బాధ్యతాయుతంగా చెబుతున్నాను. మీకు కంప్లయింట్ వచ్చింది. ఎవరైతే ఇ.ఇ. ఆరోపణకు గురి అయినారో, వారినే విచారణకు వేశారు. అవినీతివంతులను సమర్థిస్తే మాత్రం మన పని జరగదు. మీరు ఆలోచించండి. తమరు దీని మీద చర్య తీసుకోవాలి. మన సభ్యుల అందరి సూచనలు ప్రకారం అదనంగా నిధులు కేటాయిస్తే తప్ప ఉపయోగం ఉండదు ఈ నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వినియోగించుకోడానికి ప్రభుత్వం దానిని ప్రాధాన్యత ఇస్తుందా? ముఖ్యమంత్రిగారు దానికి స్పందించి అవసరమైతే నిధులు సమీకరించి చేయాలని చెప్పి తమ ద్వారా మనవిచేస్తున్నాను.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇంతకుముందుకన్నా నీరు బాగా వస్తుందని చెప్పారు. ఇంకా మంచిగా నీరు సరఫరా చేయాల్సిన అవసరం ఉందని మేము గుర్తించామని మీ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. అక్కడ జరిగిన పనుల్లో అవకతవకలు జరిగాయని గౌరవసభ్యులు చెప్పారు. ఆ అధికారులను బదిలీ చేయడం కూడా జరిగింది. వీరి మీద కూడా తప్పకుండా విచారణ చేసి అక్కడ అవినీతి జరిగినా, అక్రమాలు జరిగినా తప్పకుండా వారి మీద చర్య తీసుకొంటామని చెప్పి మీ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

8.50 ఉ. శ్రీ పి. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, ఈ నాగార్జునసాగర్ లెఫ్టు కెనాల్, రైట్ కెనాల్, ముఖ్యంగా రైట్ కెనాల్‌కు రూ. 10 కోట్లు కేటాయించడం జరిగింది. రూ. 10 కోట్లు శాంక్షన్ చేశామని కూడా చెప్పడం జరిగింది. ఈ రూ. 10 కోట్ల వర్క్స్ అన్నీ నామినేషన్ బేసిస్ మీద ఇచ్చారా? రైట్ కెనాల్ క్రింద పనులు చేపట్టేందుకు టెండర్స్ పిలిచారా, లేక టెండర్స్ పిలవకుండా నామినేషన్ మీద ఇచ్చారా? నామినేషన్ మీద ఇస్తే ఎవరికి ఇచ్చారు, ఎందుకు ఇచ్చారో తెలియజేయాలని మనవిచేస్తున్నాను.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– గత సంవత్సరం గౌరవనీయ ముఖ్యమంత్రిగారు గుంటూరు, ప్రకాశం జిల్లాలలో పర్యటన చేసినప్పుడు కాలువ చివర భూములకు నీరు రావడం లేదని రైతులు ఆందోళన చేస్తున్న సందర్భములో, సాగర్ రిజర్వాయర్‌లో కాని, శ్రీశైలం రిజర్వాయర్‌లో కాని ఈ సంవత్సరం బాడ్ ఇయర్ అయినందువల్ల నీటి నిల్వ సరిగాలేదు కాబట్టి గుంటూరు జిల్లాలో కూడా ఒక పంటకే నీరు తీసుకోండి రెండవ పంటకు నీరు లేకుండా – గుంటూరు జిల్లాలో ప్రతి సంవత్సరం రెండవ పంటకు కూడా నీరు తీసుకొనే అలవాటు ఉంది – మీరు మానుకున్నట్లయితే ప్రత్యేకంగా రూ. 10 కోట్లు, గతములో కేటాయింపులు జరిగాయి కాని పనులు జరగలేదు కాబట్టి ఈ సంవత్సరం ప్రత్యేకంగా రూ. 10 కోట్లు ఇచ్చి పనులు చేయిస్తామని ముఖ్యమంత్రిగారు ఆ రోజున

హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామీ మేరకు గుంటూరు జిల్లాలో రబీకి ఒక ఎకరంలో కూడ వరి వేసుకోకుండా రైతులు ఊరుకోబట్టి ఈ రోజున రైట్ కెనాల్ రెండో జోన్‌లో సక్రమంగా నీళ్ళు అందాయి ప్రతిరైతుకు ఒక పంటకు. ఆ మాట మేరకు రూ. 10 కోట్లు, ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు రిపేర్స్‌కి కేటాయించడం జరిగింది. అయినప్పటికి పూర్తిగా ఎస్టిమేట్స్ సిద్ధం అయినా మరి శాంక్షన్ జి.వో.లు సరిగా టైమ్‌కి రాకపోవడంవల్ల ఆదేశాల మేరకు మళ్ళా కాలువలు తెరచి నీళ్ళు ఇచ్చే లోపల పనులు పూర్తి కావాలి, గతములో లాగ ముందు ఏదో పనులు చేశాము నీళ్ళు వదలి పెట్టారు అని కాగితాల మీద రాసుకొని డబ్బు తినడం .....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- సూటిగా జవాబు చెప్పమనండి....

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- చెప్పేది వినమనండి.....

Mr. Speaker:- Let him complete .... Please take your seat.....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- పూర్తిగా అవినీతితో నిండిపోయింది. నామినేషన్ మీద ఇవ్వడం జరిగింది .....

మిస్టర్ స్పీకర్:- కంప్లీట్ చేయనివ్వండి .....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- రూ. 10 కోట్లు పంచుకున్నారు ....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- రూ. 10 కోట్లు పంచుకున్నారు ...

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- *** నీకు ప్రతి వాడు అవినీతిపరుడు *** అలాగే కనిపిస్తాడు ...

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Please take your seats ... He is giving reply... Please take your seats ...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రికి తెలుసు ఈ నామినేషన్ మీద ఇచ్చినది...

Mr. Speaker:- He is giving reply....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- మేము ప్రూవ్ చేస్తాము .....

---

*** Expunged as ordered by the Chair.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- *** గుడ్డోడికి లోకం అంతా గుడ్డిగా కనిపిస్తుంది .....

(ఇంటరప్షన్స్)

శ్రీ కన్నా లక్ష్మీనారయణ:- ఎవరు గుడ్డోళ్ళో తెలుస్తాను .....

Mr. Speaker:- I will tell him, please ... Please take your seats .....

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- నీ దగ్గర నేర్చుకోవాలి .....

(ఈ దశలో శ్రీ కన్నా లక్ష్మీనారాయణ, శ్రీ డి. నాగేందర్, శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్, శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి స్పీకర్ టేబుల్కి ఎదురుగా వచ్చి వాదించడం ప్రారంభించారు)

Mr. Speaker:- I will ask him to withdraw the word ... Please go to your seats .....

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- నీ సంగతి తెలుసు లేవయ్యా? *** కన్నా లక్ష్మీనారాయణ నీకు ప్రతివాడు లంచగొండిగానే కనపడతాడు ....

(Interruptions)

Mr. Speaker:- Please take your seats .....

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా .....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారు ఉన్నారు .....

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- ముఖ్యమంత్రిగారు అవసరం లేదు, నేను సమాధానం చెపుతాను, మీరు వినండి దయచేసి .....

Mr. Speaker:- I request all of you to take your seats first. Let the Minister complete. Then you can have a chance to ask questions.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- ఇది పవిత్రమైన చట్టసభ .....

(ఇంటరప్షన్స్)

*** Expunged as ordered by the Chair.

Mr. Speaker:- Please, withdraw that word.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- నేను చెప్పేది కూడా వినండి. తరువాత మీరు ఏ ఆదేశం ఇచ్చినా పాటిస్తాను. పవిత్రమైన .....

Mr. Speaker:- You withdraw that word... Allegations cannot be made against ay member without giving any notice Please take your seats....

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- వారి ఆరోపణలు బాగా ఉన్నాయా? ఏమీ లేకుండా ఆరోపణలు ఏమిటి? వారిని విత్‌డ్రా చేసుకోమంటే నేనూ విత్‌డ్రా చేసుకుంటాను....

Mr. Speaker:- You cannot demand enquiry... Please take yours seats ,.. Please come to the point ... No allegation can be made without giving prior notice ... Minister is replying ... Please take your seats.

(ఈ దశలో శ్రీ కన్నా లక్ష్మీనారాయణ, శ్రీ డి. నాగేందర్, శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్, శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి వారి సీట్లలోకి వెళ్ళారు)

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- ఇది పవిత్రమైన చట్టసభ. గౌరవ సభ్యులు మాట్లాడే దానికి, విషయాన్ని లేవనెత్తే దానికి అధికారం ఎంత ఉందో బాధ్యత కూడా అంతే ఉందని నేను మనవిచేస్తున్నాను. తమ సన్నిధిలో నిరూపణ అయిన విషయాలను ఎవరైనా మాట్లాడవచ్చు. ఎవరి మీద అయినా ఆరోపణలు చేయవచ్చు. నేను మనవిచేస్తున్నాను ఒకటే. ఈ రోజున గుంటూరు జిల్లాలో, ప్రకాశం జిల్లాలో అటు కొండవీటి వాగును బాగు చేయించిన విషయం కాని, నాగార్జునసాగర్ రైట్ కెనాల్ బాగు చేయించిన విషయం కాని ప్రతి ఒక్కరూ ఈ రోజున సంతోషపడుతున్నారు. సంతోషపడడమే కాదు అధిక వర్షాలతోటి కొన్ని విలేజెస్ మునిగే ప్రమాదమున్నటువంటి కొండవీటి వాగులో నీటి ప్రవాహాన్ని.....

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఏమిటి అధ్యక్షా ఇది ...

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- నేను చెప్పేది వినమనండి ...

Mr. Speaker:- Let him reply.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఏమైనా నామినేషన్స్ మీద వర్క్స్ ఇచ్చారా? దానికి జవాబు చెప్పమనండి. ఎన్ని కోట్లది ఇచ్చారు?

Mr. Speaker:- Let him complete ....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నామినేషన్ మీద ఇచ్చారు టెండర్స్ పిలవకుండా .....

Mr. Speaker:- Let the Minister complete. If you are not satisfied I will permit you again. Why do you put interruptions? Let the Minister complete.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇదేమీ కొత్త కాదు. నేను ఇదే హౌస్‌లో చెప్పాను. ఈ రోజు కంట్రాక్ట్ ఇచ్చే దాని వల్ల ఒక్కో దగ్గర పనులు కాకుండా పోవడమే కాకుండా రూ. 100 లు ఖర్చుపెడితే రూ. 50ల పనులు కూడా కావడం లేదు. దీనివల్ల కూడా డిలే అవుతోంది. ఆ విధంగా ఈ రోజున నాగార్జునసాగర్ రైట్ కెనాల్‌కి ఒక సీజన్ క్రాప్ నిలిపేసి వారికి నీళ్ళు ఇవ్వకుండా, నీళ్ళు లేవని, ఆ నీళ్ళను హైడ్రో జనరేషన్‌కి ఉపయోగించుకొని రూ. 10 కోట్లు పెట్టి మొత్తం కెనాల్స్ రిపేర్ చేయిస్తానని నేను కమిట్ అయ్యాను. దాని ప్రకారంగా మొత్తం వర్క్స్ అన్నీ కూడా ఎవరయితే ఆయకట్టుదారులు ఉన్నారో, ఫార్మర్స్ ఉన్నారో వారికి ఇచ్చాము. ఆల్ ఫ్లోర్ లీడర్స్ వెళ్ళండి, అక్కడ పనులు ఏ విధంగా జరిగాయో మీరు చూడండి. పనులు జరక్కపోతే మీరు ఏది చెప్పినా ఈ ప్రభుత్వం డెసిషన్ తీసుకోడానికి సిద్ధముగా ఉంది, సందేహం అవసరం లేదు. ఆల్ ఫ్లోర్ లీడర్స్ పోయి మూడు రోజుల లోపల చూసి రిపోర్టు ఇవ్వండి, ఫార్మర్స్‌తో ఇంటర్‌ఏక్ట్ కండి. ఏ విధంగా జరిగాయో పనులు చూసి మీరు చెపితే ఏ ఏక్షన్‌కి అయినా నేను సిద్ధముగా ఉన్నాను.

(ఇంటరప్షన్స్)

9.00 ఉ. Mr. Speaker:- Let the Minister complete ... After his reply if you are not satisfied you will get a chance. Please don't interrupt in the middle.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారు ఇంటర్‌ఫియర్ చెప్పారు. మమ్మల్ని అడగనివ్వండి.

Mr. Speaker:- Don't you want the reply of the Minister?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అవసరం లేదు, ముఖ్యమంత్రిగారు చెప్పినదానికి ...

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, ...

మిస్టర్ స్పీకర్:- రిప్లయి అక్కరలేదట, కూర్చోండి .....

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- ఆరోపణ నా మీద చేశారు కాబట్టి ఒక మాట చెప్పాలి కనుక గౌరవ సభ్యులు అవాస్తవమైన ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రిగారు గానీ, గౌరవ ప్రతిపక్ష సభ్యులుగానీ విచారణ జరిపి ఇందులో అవినీతి జరిగింది, ఎవరికైనా డబ్బులు ఇచ్చారని నిరూపణచేస్తే మంత్రిగానేకాదు, శాసనసభ్యుడిగానే కాదు, అసలు రాజకీయాలనుంచే మానుకొంటాను. ఇక్కడ వున్న సి.పి.ఐ., సి.పి.ఎం. గౌరవసభ్యులకు అందరికి కాకపోయినా ఎక్కువ మందికి తెలుసు, ఎవరైనా సరే ఇందులో అవినీతి జరిగింద[illegible] ఇస్తే నేను దానికి కట్టుబడి వుంటానని ఈ సభాముఖంగా మనవిచేస్తున్నాను. అయితే [illegible] ఒక విషయం మనవిచేస్తున్నాను, రాజకీయాలు వేరు, అభివృద్ధి కార్యక్రమాలు వేరు. కేవలం రాజకీయాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలను, ప్రజా ప్రయోజనాలను, రాష్ట్రాభివృద్ధిని తాకట్టుపెట్టవద్దని మాత్రం మీ ద్వారా ఈ సందర్భంగా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి చిత్తశుద్ధిని నేను శంకించడం లేదు. ఆయన గుంటూరు జిల్లాకు వచ్చినప్పుడు మంచి ఉద్దేశంతోనే నాగార్జునసాగర్ కెనాల్స్‌కు 10 కోట్ల రూపాయలను కేటాయిస్తామన్న మాట నిజమే. కాని అక్కడ ఎంత దారుణంగా జరిగిందో నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. మంత్రులను మీరు సపోర్ట్ చేయవచ్చు. కాని జరిగింది చెపుతున్నాను. టెండర్లు లేకుండా ఏ విధమైన పనులు జరిగాయో గుంటూరు జిల్లాలోని పేపర్లలో కథలు కథలుగా వ్రాశారు. టెండర్లు లేకుండా, డబ్బు శాంక్షన్ లేకుండా అడ్వాన్స్‌గా నామినేషన్ బేసిస్‌మీద సెటిల్ చేసుకొని రైతు కమిటీలు అనే పేరుతో అడ్వాన్స్‌గా ఈచ్ నామినేషన్‌కు 10 పర్సెంట్ అని బేరం మాట్లాడుకొని 5 పర్సెంట్ కలక్ట్ చేసుకొన్నారు. ఆఖరి నిమిషంలో ఈ విధంగా చేయడంవల్ల రైతులు కూడా ఒక పంట నష్టపోయారు. రైతుల శాక్రిఫైజ్ మీద 5 పర్సెంట్ ఎడ్వాన్స్ కలక్ట్ చేసుకొన్న మాట వాస్తవం. మా జిల్లాలో ప్లానింగ్ బోర్డు మీటింగులో కూడా చెప్పాం, అప్పుడు మాధవరెడ్డిగారు కూడా ఉన్నారు. ఈ విషయం గురించి మాట్లాడి ఎంక్వయిరీ వేస్తే నిరూపణ చేస్తామని కూడా చెప్పాం, కాని ఎంక్వయిరీ చేయించలేదు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఎంక్వయిరీ చేయిస్తామన్నారు, సంతోషం. నాగార్జున సాగర్ రైట్ కెనాల్‌లో నామినేషన్‌పై జరిగిన పనుల మీద ముఖ్యమంత్రిగారిని సిట్టింగ్ జడ్జితో ఎంక్వయిరీ జరిపించమనండి, మేము ప్రూవ్ చేస్తాం. ఎడ్వాన్స్‌గా డబ్బు కలక్ట్ చేశారు. ఇక మీరు ఆయనను (మంత్రిగారిని) వర్డ్స్ విత్‌డ్రా చేసుకోమ్మన్నారు. He has not withdrawn that word. We have got every right to raise. It is public money. పబ్లిక్ మనీకి సంబంధించిన విషయం మేము రెయిజ్ చేసాం, ఆయన మాట్లాడిన మాటలు విత్‌డ్రా చేసుకొమ్మని చెప్పండి.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- నేను విత్‌డ్రా చేసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- He has withdrawn. ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, ఇంతకుముందు జనార్ధన్‌రెడ్డిగారు, కన్నా లక్ష్మీనారాయణగారు మాట్లాడుతూ నా మీద కూడా ఈ విషయంలో ఆరోపణలు చేశారు. ఇంత బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్నామే అని ఒక్కొక్కసారి నాకు బాధవేస్తుంది. కాని మనం హుందాతనంతో ప్రవర్తించాలని కాబట్టి కంట్రోల్ చేసుకోవలసివస్తోంది. నేను మనవిచేస్తున్నాను, రేపూ, ఎల్లుండీ మనకు హాలీడేస్ కాబట్టి 5 మంది ఫ్లోర్ లీడర్స్ అక్కడికి వెళ్ళి చూసిన తరువాత తప్పు జరిగిందంటే జుడిషియల్ ఎంక్వయిరీనే కాదు, మీరు ఏ ఎంక్వయిరీ వేయమన్నా వేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– హౌస్ కమిటీ వేయమనండి.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– హౌస్ కమిటీ ఎందుకు? ఎల్లుండి కూడా కాదు, రేపే అక్కడికి వెళ్ళమంటున్నాను .....

(అంతరాయం)

సర్, నేను కాంగ్రెస్ వారితో మనవిచేసేది ఏవో ఆరోపణలు చేసి, ఏదో ఒక ఎంక్వయిరీ వేయించి, ఏదో ఉందని ప్రజలలో అనుమానాలు కలిగించాలని ప్రయత్నించడం మాత్రం మంచిది కాదు. అది మీకు సాధ్యం కూడా కాదు, ఏమీ చేయలేరు. ఇదే హౌస్‌లో 5 సంవత్సరాలలో ముగ్గురు ముఖ్యమంత్రులు మారిపోయారు, కేవలం అవినీతి ఆరోపణల వల్లే అలా జరిగింది. కాబట్టి మీరు అవినీతి గురించి మాట్లాడితే ప్రజలు అసహ్యంచుకొనే పరిస్థితి వస్తుంది, అది వద్దు .....

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఫ్లోర్ లీడర్స్‌ము వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నాం ......

Mr. Speaker:- I will send all the Floor Leaders.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను ఏమంటున్నానంటే మేము వచ్చి సంవత్సరం అయింది, ఈ సంవత్సరం నుంచి అపోజిషన్ పార్టీలవారు చెప్పినప్పుడు తప్పులు ఏమైనా ఉంటే కరెక్టు చేసుకొంటున్నాం. ఏదైనా విషయాలు పీరియాడికల్‌గా మీ అందరినీ పిలిపించి మాట్లాడి నిర్ణయాలు తీసుకొంటున్నాం కాని మీ మాదిరిగా దొంగతనంగా, దొంగచాటుగా ఎప్పుడూ నిర్ణయాలు తీసుకోను. నేను మిమ్మల్ని కోరేది మా క్రెడిబిలిటీ పోగొట్టుకోవద్దు. ఆరోపణలు చేయండి, కాని వాస్తవాలేమిటో గ్రహించండి. నిజంగా ఏమైనా తప్పులు వుంటే రెక్టిఫై చేసుకొని ప్రజాస్వామ్యయుతంగా ప్రవర్తిస్తాం. అందరు ఫ్లోర్ లీడర్స్ వెళ్ళివచ్చి రిపోర్టు ఇవ్వండి, తప్పకుండా చర్య తీసుకొంటానని మనవిచేస్తున్నాను .....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ...

మిస్టర్ స్పీకర్:- మీ మీద ఎలిగేషన్స్ ఏమీ లేవు. O.K., I will send all the Floor Leaders. Already 35 minutes are over.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మొట్టమొదట మా పార్టీ తరఫున ఈ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. నాగార్జునసాగర్ రైట్ కెనాల్ మోడర్నైజేషన్ క్రింద చేపట్టిన పనులను నామినేషన్ మీద ఇవ్వడం జరిగింది. అందులో అవకతవకలు జరిగాయి, ఎంక్వయిరీ కమిటీని వేయమన్నాం. అక్కడి అక్రమాల గురించి పేపర్లో వచ్చినదాని గురించి మీ దృష్టికి తెచ్చాం, మంత్రిగారికి సంబంధం ఉంది. నేను చెప్పాను, ముఖ్యమంత్రిగారు సైలెంట్‌గా ఉన్నారంటే ముఖ్యమంత్రిగారికి సంబంధం ఉంది, అందుకే గమ్మున కూర్చున్నారని చెప్పడం జరిగింది. వారు ఏమన్నారంటే కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడు ఇద్దరు, ముగ్గురు ముఖ్యమంత్రులు మారిపోయారని అన్నారు. మేము ప్రజాస్వామ్య పద్ధతిలో ఆవిధంగా చేయడం జరిగింది తప్ప మీలాగా తల్లిపాలు త్రాగి ఆ రొమ్ములనే తన్నినట్లు చేయలేదు. మేము వెన్నుపోటు పొడిచి, ప్రజలనూ, ఎం.ఎల్.ఎ.లను మభ్య పెట్టి మంత్రులం కాలేదు. ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు, ప్రజలే చెపుతారంటున్నారు. కోట్ల రూపాయల డిపాజిట్ తీసుకొని ఇంజనీరింగ్ కాలేజీలకు ఏ విధంగా పర్మిషన్ ఇచ్చారో.....

Mr. Speaker:- Please don't deviate from the subject ... I am not allowing... You speak on the subject... It has been made very clear by the Government that Floor Leaders can go, enquire into the matter and report to the Government. Government will take necessary action. Let us close the subject, please.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ప్రశ్న లెఫ్ట్ కెనాల్‌కు సంబంధించింది కాని దురదృష్టవశాత్తూ రైట్ కెనాల్ వరకు వెళ్ళిపోయారు, రైట్. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు మా మీద గౌరవభావంతో మమ్మల్ని అక్కడికి వెళ్ళి చూసి రిపోర్టు ఇవ్వమన్నారు, అక్కడికి వెళ్ళి చూసి రిపోర్టు ఇస్తే దాన్ని ఆధారపడి చర్య తీసుకొంటామన్నారు, సంతోషం. అయితే మాకు కొద్దిగా టైం కావాలి, రేపు, ఎల్లుండి మమ్మల్ని అక్కడికి వెళ్ళమంటే మాకు ప్రీఆక్యుపేషన్స్ కూడా ఉంటాయి కదా? కాని ముఖ్యమంత్రిగారు ఆయ కట్టు రైతుల కమిటీలకు పనులు ఇచ్చి వేయిస్తామని ఈ సభలో పదే పదే చెప్పారు.
9.10 దీనిలో తప్పులేదు. కానీ ఇందులో స్పెసిఫిక్‌గా కన్నా లక్ష్మీనారాయణగారు ఫలానా
ఉ. చోట అవినీతి జరిగిందంటున్నారు. ఎక్కడ జరిగిందో స్పెసిఫిక్ ఇష్యూస్ గురించి చెప్పమనండి. ఈ రోజో, రేపో తెలుసుకుని వెడతాము. వారం రోజులలో ఇవ్వమంటే రిపోర్టు ఇస్తాము. మా మీద పెట్టిన బాధ్యత నిర్వహించడానికి మాకు అభ్యంతరం లేదు. అయితే ఈ పద్ధతి ద్వారా పరస్పర ఆరోపణల ద్వారా పనులు చెయ్యడం సాధ్యం కాదని చెబుతున్నాను. మీరు ఆదేశిస్తే మేము వెడతాము. ఇది మంచి పద్ధతి కాదని నా అభిప్రాయం. స్పెసిఫిక్ ఎలిగేషన్ ఉంటే ఎంక్వయిరీకి పోవచ్చు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- అధ్యక్షా, ఒక సబ్మిషన్. సీరియస్ ఎలిగేషన్ ఉన్నప్పటికీ తమరి అధ్యక్షతలో సముచిత నిర్ణయాల్ని తీసుకోవాలి కానీ అటువంటివి కాని నిర్ణయాలు, నిర్ణయాలు కావు. నాకు తెలిసిన సమాచారం, మా పార్టీ ద్వారా, మా గౌరవ సభ్యులు ప్రసాద్‌గారి ద్వారా తెలిసినది ఏమంటే కాంట్రాక్టర్లకు ఇచ్చే బదులు రైతుల కమిటీని ఏర్పాటు చేసి ఇచ్చారు. రైతుల భాగస్వామ్యం కావాలని చేశారు. ఆ విధంగా చేసి, ఎక్స్‌పరిమెంటర్‌గా జరిపిన దానిలో కొన్ని అవకతవకలు ఉంటే ఉండవచ్చు. వాటిని చర్చించవచ్చు. కానీ పని మాత్రం చక్కగా జరిగింది. రైతులు సంతోషంగా ఉన్నారు. ఇది నిర్వివాదాంశము. ఈ పరిస్థితిలలో ఈ చర్చను రాజకీయ చర్చగా, ఏ పరిష్కారం చేస్తారో చెయ్యండి. వాస్తవాలను, వాస్తవాలుగా పరిశీలించడానికి సమయం సందర్భం ఉంది. రాజకీయ చర్చలకు దిగి నిర్ణయాలు చెయ్యడం మంచిది కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, జనార్థన్‌రెడ్డిగారు మళ్ళీ మాట్లాడుతూ నా మీద ఆరోపణలు చేశారు. నేను అంటున్నాను. మీరంతా కూడా ఆలోచించాలి. కొండవీటివాగు పని చేశాము. అది మా డిపార్ట్‌మెంట్ వారిని అంచనాలు వెయ్యమంటే వారు రూ. 6 కోట్లకు ఎస్టిమేషన్ తయారుచేస్తే రూ. 60 లక్షలతో శ్రమ దానం ద్వారా పూర్తి చేశాము. ఆరు నెలల వ్యవధిలో కూడా ఏ మాత్రం మొన్న వరదలలో ముంపుకి గురి కాకుండా పర్‌ఫెక్ట్‌గా పని అయింది. మళ్ళీ ఇదే మాట్లాడుతున్నారు. నా బాధ ఏమంటే కాంగ్రెస్ నాయకుల పనులు చూస్తే సిగ్గుతో తలవంచుకునే విధంగా ఉంది.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరాలు)

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:- అధ్యక్షా, ...

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఏం? నేను మాట్లాడకూడదా? ఇటువంటి ఆరోపణలు చెయ్యడం మంచిది కాదు. ఆరోపణలు చేసే ముందు చెప్పేది వినాలి. న్యాయం చూడాలి. నేను ఏ ఎంక్వయిరీకయినా సిద్ధంగా ఉన్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:- అధ్యక్షా, మా మీద ఛార్జెస్ పెడితే మాట్లాడకూడదా?

Mr. Speaker:- Let him complete ... If you go on like this you will lose the rest of the business. You have to understand the time factor.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు .....

Mr. Speaker:- Already the subject is closed by the Government. The Floor Leaders can go there, enquire into the matter and report to the Government. What is there? Why do you waste the time of the House?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- ముఖ్యమంత్రిగారు రోజుకు 18 గంటలు పని చేస్తున్నారు. చిత్తశుద్ధితో పనిచేస్తానని చెబుతున్నారు. ఈ ప్రభుత్వానికి ట్రాన్స్‌ఫరెన్సీ ఉందని అంటున్నారు. రాయలసీమలో ముఠాలు కట్టి, టెండర్స్ వేసే పద్ధతికి స్వస్తి చెప్పాలని అన్నారు. ముఖ్యమంత్రిగారు చేస్తున్నారు. వారి మంత్రులు పనిచెయ్యడం లేదు. ముఖ్యమంత్రిగారికి నేను ఇచ్చాను. నాన్‌ప్రయారిటీ జోన్‌లో కడపలో వర్క్స్ నామినేషన్ మీద ఇచ్చారు. అవసరం లేదు. క్యాన్సిల్ చెయ్యమంటే చెయ్యలేదు. వారి మంత్రులు వారిని పని చెయ్యనివ్వడంలేదు. వారికి తెలియకుండా తప్పుడు పనులు చేస్తున్నారు. అవినీతి పరులు చేస్తున్నారు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి అభ్యంతరాలు)

Mr. Speaker:- Please don't deviate from the subject.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- వాస్తవాలు చెప్పాను. జవాబు రాకపోతే ఎట్లా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, వారిని స్పెసిఫిక్‌గా చెప్పమనండి. జనరలైజ్ చేస్తే మంచిది కాదు.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- ఏ మంత్రి అనేది నేను వారికి లెటర్‌లో ఇచ్చాను. ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- జనరలైజ్ చేసి మాట్లాడడం మంచిది కాదు. స్పెసిఫిక్‌గా ఉంటే తప్పకుండా యాక్షన్ తీసుకుంటాను.

9.20 ఉ. శ్రీ కె. బాపిరాజు (అత్తిలి):- అధ్యక్షా, ఇందాక కూడా వారు జనరలైజ్ చేసి కాంగ్రెస్ వారు అన్నారు. అది తప్పు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను చెప్పింది కొందరు కాంగ్రెస్ నాయకులనే తప్ప అందరూ అని కాదు. జనార్ధన్‌రెడ్డిగారు కూడా అందులో ఒకరు. సందేహం లేదు. ఇప్పటికి కూడా చెబుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నాకు మైక్ ఇవ్వండి. ఇవ్వకపోతే ఎట్లా?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– రవీంద్రారెడ్డిగారు ఇప్పుడు కూడా చెప్పారు. అవసరమయితే ఇదే అసెంబ్లీలో అవినీతి మీద ఒక రోజు మొత్తం చర్చిద్దాము. దేశ రాజకీయాలు కలుషితం అయిపోయాయి. రాజకీయనాయకులంటే అసహ్యం కలిగేలా పరిస్థితి ఉంది. రాజకీయ వ్యవస్థపై కూలంకషంగా చర్చించాలి. దానికి నేను ముందు ఉన్నాను. ఒక రోజున అవినీతి మీద డిస్కస్ చేసుకుందాము. అవన్నీ మాట్లాడుకుందాము. అన్నీ చర్చించుకుందాము.

(ఇంటిరప్షన్స్)

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):– ఎస్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఐ యాం ప్రిపేర్డ్. ఇదే కంటిన్యూ అయితే నేను కూడా ఎంత నిజాయితీగా పని చేసినా, ఎంత శ్రమపడినా ఫలితం ఉండదు. కొందరు రాజకీయ నాయకులు చేసిన పనులకు సిగ్గుపడాలి.

శ్రీ కె. బాపిరాజు:– ఎస్. చర్చిద్దాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అందరూ మాట్లాడాలి. అందరూ డిస్కస్ చెయ్యాలి. ఛాలెంజ్ చెయ్యాలి. రవీంద్రారెడ్డిగారికి ముందే చెప్పాము. దాని మీద యాక్షన్ తీసుకోమని చెప్పాను. మూడు బిల్డింగ్స్ విషయంలో మెడికల్ అండ్ హెల్త్‌కి సంబంధించి వచ్చింది. పులివెందుల, కుప్పం, కడప విషయంలో మళ్ళీ క్యాన్సిల్ చేసి రీటెండర్స్ పిలవమని చెప్పాను. ఎక్కడ జరిగినా ఈ ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుంది. తీసుకుని తీరుతాము. కాంప్రమైజ్ కావడం అనేది లేదు. ఎవరు అవినీతికి పాల్పడినా చర్య తీసుకుంటాము. ఆరోపణను నా దృష్టికి తీసుకురండి. నేను చర్య తీసుకోకపోతే అప్పుడు చెప్పండి. ఎస్.ఆర్.ఎస్.పి విషయంలో ఇదే విధంగా ఆరోపణలు వస్తే మీ అందరితోను చర్చించి, విత్ఇన్ ది సెకెండ్స్, ఆన్ ది స్పాట్ డెసిషన్ తీసుకున్నాను. తెలుగుగంగ విషయంలో వస్తే నేను చర్య తీసుకోకుండా, మంత్రిగారిని కూడా తీసుకోనివ్వకుండా, ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడి, అంతా కరెక్ట్‌గా చేశాను. ట్రాన్స్‌పరెన్సీ ముఖ్యం. అనుమానాలు రాకూడదు అని నేను కూడా మీ అందరితో చెప్పిన తరువాతే తెలుగుగంగ – వెలుగోడు విషయంలో వర్క్ చేశాము. దయచేసి అందరూ సహకరించండి. అమానుల్లా ఖాన్‌గారు చెప్పారు. చెప్పగానే నేను సాయంత్రంలోపే ల్యాండ్ హ్యాండోవర్ చేయించాము. సంబంధితులను అరెస్టు చెయ్యమని ఆదేశించాము. ఎవరయినా బయట చేసే పనులు చేసి, ఇక్కడకు వచ్చి బ్రహ్మాండంగా చేస్తాము, నీతిగా ఉన్నాము అంటే ఈ ప్రభుత్వం వినే పరిస్థితిలో లేదు.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా.

Mr. Speaker:– If you want me to continue it further we can continue, no problem. Still I have got ten minutes.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మీతో ఏకీభవిస్తున్నాను. సమస్యపై సమస్య వరకే పరిమితం అయితే ఆ వాదనలు ఉండవచ్చు. చర్చ సరిగ్గా జరుగుతుంది. బాగుంటుంది. ప్రశ్న ఎడమ కాలవది. కుడి కాలువకి కూడా పోయింది. ప్రశ్నకే పరిమితం అయితే ప్రాపర్‌గా ఉంటుంది. కుడి కాలువ వద్దనము. రైతులకే ఇవ్వాలని ప్రభుత్వం పదే పదే చెబుతున్నది. మీరు సూచించండి. ఎక్స్‌పరిమెంటల్‌గా పెద్దఎత్తున ఈ కార్యక్రమం జరిగింది. రైతుల సంఘాల పాల్గొన్నాయి. కానీ ఆరోపణలు చేసే పరిస్థితిలో పరిమితులు ఉంటాయి. నిర్దిష్టంగా ఫలానా చోట అంటే చూడవచ్చు. కాలువ పొడుగునా తిరగాలా? ఎక్కడ జరిగిందనేది చెబితే స్పెసిఫిక్‌గా ఉంటుంది. ప్రత్యామ్నాయ ఆరోపణలు ఈ రకంగా వద్దు. వారం రోజులలో వెళ్ళడానికి అవకాశం ఇప్పించండి. సమస్యను సమస్య వరకే పరిమితం చేసి మాట్లాడాలి. ఆరోపణలు చెయ్యడం సరైనది కాదు.

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్ ఫర్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, నేను ఎప్పటినుంచో అడుగుతున్నాను.

**Mr. Speaker:-** Anyway, the Floor Leaders are going .....

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, ఒక ఛాలెంజ్ వచ్చింది. రాజకీయపార్టీలు, రాజకీయ నాయకుల మీద .....

**Mr. Speaker:-** We will complete it with this question. Only eight minutes are left. I do not take up any question further.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సర్, ఒక్క నిమిషం వినండి. ఈ ప్రశ్న, దీని వరుస ఎట్లా వచ్చిందంటే ...

(అధికార పక్షం నుండి తీవ్ర అభ్యంతరాలు)

నేను ఎవరి మీదా నింద వెయ్యడం లేదు. మాట్లాడవద్దు అంటే నేను మాట్లాడను. నాకేం అవసరం లేదు. శాసనసభ్యులు, రాజకీయ నాయకులు, రాజకీయ పార్టీలకు సంబంధించిన సమస్య ఉత్పన్నం అయింది. మనం మాట్లాడుకోవాలి. అది మంచి మాట.

**Mr. Speaker:-** So many Hon'ble Members have given questions. They are bothered about their questions. If you go on like this they may not get answers ... Please conclude .. We have got only six minutes. Let us not prolong it.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మాట్లాడవద్దా? ముఖ్యమంత్రిగారు మంచి మాటే చెప్పారు. మాట్లాడదాము. మేము మాట్లాడుతుంటే ఎందుకు అడ్డుపడతారు? వారే కనుక ఈ విధంగా అడ్డుపడితే మంచిది కాదు. శాసనసభలో ఒక సందర్భంవస్తే ముఖ్యమంత్రిగారు స్వయంగా ప్రకటన చేసిన తరువాత దాని గురించి మా అభిప్రాయం చెప్పనివ్వకుండా ఆపడానికి ప్రయత్నం చెయ్యడం మంచి పద్ధతి కాదు.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- సమస్య ఎక్కడ వస్తుందంటే, ముఖ్యమంత్రిగారు ప్రకటన చేసినప్పుడు - క్వాంటిఫై చేస్తూ, క్వాలిఫై చేస్తూ అభిప్రాయం చెప్పడానికి గౌరవ సభ్యులు లేచారు. ముఖ్యమంత్రిగారు చేసే ప్రతి ప్రకటనకూ ప్రతి సభ్యుడూ తమ అభిప్రాయం చెప్పాలంటే మన బిజినెస్ నడుస్తుందా?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- వద్దులెండి. కూర్చుంటాము.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- తమ ద్వారా మనవిచేసేది, ఈ సెషన్‌లో ఇంతవరకు క్వశ్చన్ అవర్ సక్రమంగా జరగలేదు. గౌరవసభ్యులు ఆందోళన చేస్తున్నారు. క్వశ్చన్ అవర్‌కి పోదాము. ఒక పద్ధతి ఉంటుంది. హౌస్ నడవడం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, చర్చ అసంపూర్తిగా ముగిసింది. ఆరోపణలు, ప్రత్యారోపణలతో ముగియబోతోంది. అక్కడ జరిగిన అవినీతి విషయంలో గౌరవ సభ్యులు ప్రత్యక్షంగా పోవచ్చని అన్నారు. వారి సలహా కానీ, ఛాలెంజ్ కానీ మేము స్వీకరించవలసిన అవసరం ఉంది. దీనిలో కాంగ్రెస్ పార్టీ వారు ముందుకు వస్తున్నారో లేదో అనేది తెలియదు. అధ్యక్షా, తమరు ఇంటర్‌ఫియర్ కండి. సి.ఎం.గారు సలహా ఇచ్చారు. కనుక అందరం వెడదాము. మీరూ రండి. తరువాత చర్చను చేసుకోవచ్చు. ఆయకట్టుదారులకు పని ఇవ్వడంలో కొన్ని సందర్భాలలో సక్రమంగా కావచ్చు, కొన్ని సందర్భాలలో పొరపాట్లు కావచ్చు. కనుక ఈ విధంగా ఇవ్వడం పైన జి.వో. ఇచ్చి, [illegible] ఆలోచించండి. కొన్ని సందర్భాలలో మిస్‌ఎప్రాప్రియేషన్ క్రింద [illegible] జరిగివచ్చు. చాలా చర్చించి, తీసుకోవలసిన నిర్ణయం. కనుక రూల్సు ఫ్రేం చెయ్యాలంటే ఏ మేరకు తీసుకోవచ్చునో చూడండి. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేట్లు చూడాలి. ఏదో ఒక చోట ఒక విధంగా, ఇంకో దగ్గర మరొక విధంగా చేస్తే బాగుంటుంది. ఆల్ పార్టీ డెలిగేషన్‌తో, స్పీకర్‌గారు చొరవ తీసుకుని ఏ విధంగా వెళ్ళాలో, ఎప్పుడు వెళ్ళాలో, ఎప్పుడు రావాలో, ఏ మేరకు చెయ్యాలో నిర్ణయించి తమరు ఆదేశిస్తే, మేము చేస్తాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, కన్నా లక్ష్మీనారాయణగారు అక్కడ జరిగిన అవకతవకల గురించి చెప్పారు. మీరేమో మాటమాటకూ ముఖ్యమంత్రిగారికి ఛాన్స్ ఇస్తారు. వారు కాంగ్రెస్ పార్టీ మీద, మా మీదా ఆరోపణలు చేసిన తరువాత, క్రిటిసైజ్ చేసిన తరువాత, వాటికి జవాబు ఇవ్వడానికి మాకు అవకాశం ఇవ్వండి. మాకు బాధ కలుగుతోంది. దాని మీద నేను ప్రొటెస్టు చేస్తాను. మేము వాళ్ళతో వెళ్తాము. ప్రూఫ్ చేస్తామని చెప్పాము. ఫ్లోర్ లీడర్స్ వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నారు. వెళ్ళిన తరువాత నిజం

కాకపోవచ్చు. ముఖ్యమంత్రిగారు చెప్పింది కరెక్టు కావచ్చు. వెళ్ళిన తరువాత ప్రూవ్ చేస్తే ముఖ్యమంత్రిగారు కూడా దానికి బాధ్యులని అనాల్సి వస్తుందని మళ్ళీ మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– విద్యాసాగరరావుగారు చెప్పారు. ఈ సెషన్‌లో ఒక బిల్లు తెస్తున్నాము. రైతులను భాగస్వాములను చేసే విధంగా వారికి నామినేషన్ ఇచ్చేందుకు బిల్లు తెస్తున్నాము. వారు చెప్పినట్లు ఒక జి.వో ఇచ్చాము. రూ. 2 లక్షలకు మించకుండా ఉండే పనులను రైతులకే ఇస్తామని జి.వో. ఇచ్చాము. ఆ విధంగా కొన్ని ఇచ్చాము. ఇంజనీర్లకు క్లియర్‌గా చెప్పాము. ఎక్కడయినా పని జరగకపోతే వారు బాధ్యులవుతారని చెప్పాము. కఠినమైన చర్య తీసుకుంటామని చెప్పాము. నాకు సమాచారం లేదు. వాటర్ రిలీజ్ చెయ్యడానికి 5 రోజుల ముందు ఎక్కడయినా పనులు కాకపోతే డిపార్టుమెంట్‌కు కంప్లయింట్స్ ఇవ్వమని పత్రికల ద్వారా చెప్పిన తరువాతనే నీరు ఇవ్వడం ఫైనల్‌గా జరిగింది. జనార్ధన్‌రెడ్డిగారు మళ్ళీమళ్ళీ ఆరోపణలు చేస్తున్నారు. వెళ్ళి రమ్మనండి. మా వర్క్సు ఎట్లా చేస్తున్నారో తెలుస్తుంది. రైతులు ఏ విధంగా స్పందిస్తున్నారో కనుక్కుని వస్తే చర్య తీసుకుంటాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, స్పెసిఫిక్‌గా ఉండాలి. ఫలానా చోట అని ఉంటే పోవచ్చు. ఎక్కడికని వెడతాము? ఫలానా చోట అవినీతి జరిగిందంటే వెళ్ళి చూడవచ్చు. విచారించవచ్చు. మొత్తం కాలువల రిపెయిర్స్ చూడాలంటే ఎన్నని తిరుగుతారు?

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:– అందుకే జనార్ధన్‌రెడ్డిగారిని తీసుకుపోతున్నాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. బాపిరాజు:– ముఖ్యమంత్రిగారు అన్నారు. రూ. 2 లక్షల వరకూ రైతులకు ఇస్తామని. జి.వో. అన్నారు. ఆ విధంగా ఇచ్చేటప్పుడు స్ట్రక్చర్ చూడాలి. టెక్నికల్‌గా లేకుండా చూడాలి. అది లక్ష రూపాయలది కావచ్చు. రూ. 50 వేలది కావచ్చు. టెక్నికల్‌గా ఉంటే ఇవ్వకూడదు. డిమాండ్ చెయ్యండి.

Mr. Speaker:– That is not the subject. This is Question Hour. You are deviating from it.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– రూ. 2 లక్షల వరకు వారు చేసుకోగలిగే వాటికి నాన్ టెక్నికల్ వర్క్సు ఇస్తున్నాము. హైలీ టెక్నికల్ ఉంటే కాంట్రాక్టర్లకు ఇస్తాము. డిక్లేర్ ఇచ్చి చేసుకోగలమంటే ఆలోచించవచ్చు. ఒకప్పుడు మన గ్రామాలలో ఇంజనీర్లు లేరు. మనమే మన ఇల్లు కట్టుకున్నాము. మన పెద్ద వాళ్ళు వారే కట్టారు. ఎక్కడా లీకేజెస్ లేవు. ఇప్పుడు మొత్తం ప్రికాషన్స్ తీసుకుని చేసినా క్వాలిటీ లేదు. టూ టెక్నికల్‌గా ఉంటే కాంట్రాక్టర్లకు ఇస్తాము. మిగతా వర్క్సు రైతులకు ఇవ్వాలని ఉంది. కాంగ్రెస్ పార్టీని కూడా కోరేది వారు కూడా చెప్పి వాళ్ళ పనులు చేసుకోవాలని. ఆ విధంగా చేసి,

తక్కువ డబ్బుతో పనులు చేసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధికి తీసుకువద్దామని కోరు తున్నాను.

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫాబాద్):- అధ్యక్షా, .....

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Please... I don't give .... Why are you deviating?.... Please take your seat .....

శ్రీ డి. నాగేందర్:- మంచి మాట చెప్పారు అనేది కూడా చెప్పకూడదా? ముఖ్య మంత్రిగారు మంచి మాట చెప్పారు. ఆ మాట కూడా చెప్పవద్దా?

Mr. Speaker:- You have to understand the problem.... Please take your seat .....

## నివాసగృహాలపై జీవితకాలపు పన్ను

62-

*2707-సర్వశ్రీ పి. జనార్ధన్‌రెడ్డి, ఎస్. సాంబయ్య (చిలకలూరిపేట), డి.ఎల్. రవీంద్రారెడ్డి, ఎం. కోదండరెడ్డి, జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి), వై.ఎస్. వివేకానందరెడ్డి (పులివెందుల), ఎం. నారాయణరెడ్డి (రాయచోటి), సి.కె.జయ చంద్రారెడ్డి (చిత్తూరు), డి. నాగేందర్, ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు), కె.ఆర్.సురేష్ రెడ్డి (బాల్కొండ):- పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో నివాస గృహాలపై జీవితకాలపు పన్నును ప్రవేశపెట్టాలను ప్రతిపాదన ఏదైనా కలదా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరములేవి?

మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖమంత్రి (శ్రీ టి. సీతారాం):- (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

9.40 ఉ. శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, ఇది ప్రాపర్టీ ట్యాక్స్‌కు సంబంధించిన ప్రశ్న. గౌరవనీయ మంత్రిగారు సమాధానం చెబుతూ అలాంటి ఆలోచన లేదని ఒక మాట చెప్పారు. ఈ మధ్యకాలంలో హైదరాబాద్, విశాఖపట్టణం, విజయవాడ లాంటి అర్బన్

ఏరియాలలో ట్యాక్సెస్ ఏమయినా రివైజ్ చేశారా? చేస్తే ఎంత మేరకు రివైజ్ చేశారు? ఈ రకంగా అయితే సాలీనా ఎంత ఆదాయం వస్తుంది? 1995–96వ సంవత్సరం వరకు హైదాబాద్, విశాఖపట్టణం, విజయవాడ పట్టణాలలో ఎంత ట్యాక్సెస్ బకాయిలు వున్నాయి?

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా,, గౌరవసభ్యులకు కూడా తెలుసు. జనరల్‌గా 5 సంవత్సరాలకు ఒకసారి మనం ట్యాక్సెస్‌ను రివిజన్ చేయడానికి చట్టం చేయబడ్డది. దాని ప్రకారంగా అందుకు సంబంధించిన కార్పొరేషన్లు కానీ, మున్సిపాలిటీలు కానీ, పట్టణాలలో వున్న చట్టం ప్రకారం రివిజన్ జరుగుతూ వుంటుంది. ఇక్కడ ప్రాపర్టీ ట్యాక్సెస్ 1995–96వ సంవత్సరం వరకు ఎంత బకాయి అని అడిగారు. ఇండివిడ్యువల్‌గా విశాఖపట్టణం, విజయవాడ, హైదాబాద్ వివరాలు ప్రస్తుతానికి నా దగ్గర లేవు. కానీ ఓవరాల్ స్టేట్‌లో ప్రాపర్టీ ట్యాక్సెస్ మీద రూ. 59 కోట్లు ఆదాయం వున్నదని గౌరవ సభ్యులకు మనవిచేసుకుంటున్నాను. విజయవాడ, విశాఖపట్టణం, హైదాబాద్ గురించి ఏదయితే చెప్పారో అక్కడ జనరల్‌గా ఎలెక్టెడ్ బాడీస్ వున్నాయి. వాళ్ళు 5 సంవత్సరాలకు ఒకసారి చట్ట ప్రకారం రివైజ్ చేసుకుంటున్నారు. దీనికి సంబంధించినంతవరకు హైదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు జరగలేదు. హైకోర్టులో కేసు వున్నందున జరగలేదు. స్లాబ్ పద్ధతి ప్రకారం. లిస్టు నా దగ్గర వున్నది.

## గిరిజన ప్రాంతాలలో చెక్ డ్యాములు

63–

*1184–శ్రీ పి. పురుషోత్తమరావు (సిర్‌పూర్):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలో నీటి పారుదల కోసం నిర్మించిన 'చెక్ డ్యాము'లలో 70 శాతం ఉపయోగకరంగా లేవను విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకుగల కారణములేమి; అందుకు బాధ్యులైన వ్యక్తులెవరు;

(ఇ) ఆ 'చెక్ డ్యాముల' నిర్మాణానికి వెచ్చించిన మొత్తమెంత; వాటి ద్వారా ప్రస్తుతం ఎంత విస్తీర్ణం గల భూమికి నీరు సరఫరా అవుతున్నది;

(ఈ) అట్టి చెక్ డ్యాములను ఉపయోగకరంగా చేయుటకు తీసుకొనదలచిన చర్యలేమి?

ముఖ్యమంత్రి తరఫున మద్యనిషేదం అమలు శాఖామంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు):– (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) చెక్‌డ్యాముల నిర్మాణం కోసం మొత్తం రూ. 1565.878 లక్షలు ఖర్చు చేయడమయింది. చెక్‌డ్యాముల ద్వారా 43,231 ఎకరాల విస్తీర్ణం గల భూమికి నీటిని సరఫరా చేయడమవుతున్నది.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. పురుషోత్తం రావు:– అధ్యక్షా, మొదటి ప్రశ్నకు లేదండి అని సమాధానం ఇచ్చారు. ఈ ప్రశ్న వేసే ముందు మా జిల్లాలోని దాదాపు 40 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి కట్టిన చెక్ డ్యాములను అన్నిటిని నేను తిరిగి చూడడం జరిగింది. రాష్ట్రం అంతట పరిస్థితి ఏ విధంగా వున్నదనేది అంచనావేయడం కూడా జరిగింది. మా నియోజకవర్గంలో 10 వేల ఎకరాలకు సంబంధించి ఈ చెక్ డ్యాములు కడితే 1000 ఎకరాలు లేకపోతే కనీసం 500 ఎకరాల ఆయకట్టు కూడా సాగుకావడం లేదు. ఇంతకుముందు ట్రైబల్ మినిస్టర్‌గా వున్న భీమరావుగారు చెక్ డ్యాముల మీద విచారణ చేయిస్తామని ఎస్యూరెన్స్ కూడా యివ్వడం జరిగింది. వీటి మీద మాకు తప్పుడు ఆలోచన లేదు. నేను స్వయంగా నా నియోజకవర్గంలోనే గాకుండా జిల్లా అంతటా తిరిగి చూశాను. ఈ చెక్ డ్యాములన్నీటిని ఎం.ఐ. వాళ్ళు కట్టారు. ఐ.టి.డి.ఎ. ఫండ్స్ అన్నీ దుర్వినియగం అయ్యాయి. ఎం.డి.ఓ.లు, ఎం.ఆర్.ఒ.లు స్పెషల్ ఆఫీసర్లు కూడా టెక్నికల్‌గా ఒక ఆలోచన అనేది లేకుండా చెక్ డ్యాములు కట్టడం జరిగింది. అందుచేత ఒక సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసరుతోటి విచారణ జరిపించండి. డ్యాములు నిరుపయోగంగా వున్నాయి. ఆయకట్టు సాగు కావడం లేదు. రాష్ట్రప్రభుత్వం దీనికి స్పందించి సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌తోటి విచారణ చేయించండి. మేము ప్రూవ్ చేయడానికి సిద్ధంగా వున్నాము.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, చెక్ డ్యాములకు సంబంధించి వివిధ డిపార్ట్‌మెంటులు నిర్మాణం జరుపుతూ వున్నాయి. నేను మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి చెప్పాను. ఐ.టి.డి.ఎ. ఫండ్స్ చెక్ డ్యాముల విషయంలో దుర్వినియోగం జరిగాయని చెప్పారు. సీనియర్ ఆఫీసర్‌తోటి విచారణ చేయించడానికి ఎలాంటి ఇబ్బంది లేదు. స్టేట్ మొత్తం చేయించడానికి అభ్యంతరం లేదు.

## చిన్న, మధ్యరకం రైతులకు ప్రయోజనాలు

64–

*1632–శ్రీ కోనేరు నాగేశ్వరరావు (కొత్తగూడెం):– వ్యవసాయశాఖమంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎగుమతిచేసే వ్యవసాయోత్పత్తుల విషయంలో చిన్న, మధ్యరకం రైతులకు ఉద్దేశించిన ప్రయోజనాలలో అధిక భాగాన్ని పెద్ద రైతులు ఉపయోగించుకుంటున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో దానిని నివారించుటకు తీసుకొనదలచిన చర్యఏమి?

వ్యవసాయ శాఖమంత్రి (శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి):- (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**శ్రీ ఉమాశంకర్ చేనేత సహకార సంఘంలో దుర్వినియోగం**

65-

*550-(బి)-శ్రీ టి. భద్రయ్య (పాలకొండ):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం మండలంలోని కొరసవాడ గ్రామానికి చెందిన శ్రీ ఉమాశంకర్ చేనేత సహకారసంఘంలో 55 లక్షల రూపాయల దుర్వినియోగం జరిగిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, బాధ్యులైన వారిపై తీసుకున్న చర్యఏమి?

ముఖ్యమంత్రి తరఫున పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ కె. విద్యాధరరావు):- (అ) కొరసవాడలోని శ్రీ ఉమా శంకర చేనేత పనివారల సహకార సంఘం లిమిటెడులో నిధుల దుర్వినియోగమైనట్లు ఆరోపిస్తూ ఒక విజ్ఞాపన అందింది.

(ఆ) ఈ సంఘంలో దాదాపు రూ. 55 లక్షలు దుర్వినియోగమయినట్లు ఆరోపించడ మయింది. ఏదైనా దుర్వినియోగం జరిగినట్లయితే, దుర్వినియోగమైన మొత్తాన్ని కనుగొనటానికి అందుకు బాధ్యులైన వారిని నిర్ధయించడానికి ఈ సంఘం పని తీరు గురించి ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 51వ విభాగం క్రింద విచారణకు ఆదేశించడమయింది.

శ్రీ టి. భద్రయ్య:- అధ్యక్షా, ఈ చేనేత పనివారల సహకార సంఘంలో రూ.55 లక్షలు దుర్వినియోగం జరిగిందనే విషయం మేము మంత్రిగారి దృష్టికి, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చి సుమారు సంవత్సరం పైన అయింది. ఇంతవరకు ఏ విధమైన విచారణ కాని, యాక్షన్ కానీ తీసుకోలేదు. ఈ రోజేమో మంత్రిగారు విచారణకు ఆదేశాలు ఇచ్చామని అన్నారు. ఎప్పుడు విచారణకు వేశారు? ఎప్పటిలోగా పూర్తి అవుతుంది? ఇంతవరకు బాధ్యులైన వారి మీద క్రిమినల్ కేసులు ఇంప్లిమెంట్ చేశారా? ఎవరినయినా అరెస్టు చేశారా?

శ్రీ కె. విద్యాధరరావు:- ఇది ఫిబ్రవరి 1995వ సంవత్సరంలో పూర్తి అయింది. మొదట రికార్డ్సు ఇవ్వమని వెడితే అక్కడి మేనేజర్ రికార్డ్సుతో బాటు అబ్స్కాండ్ అయ్యారు. ఆయన రికార్డ్సు అందించకుండా తప్పించుకుని తిరుగుతూ వుంటే పోలీసు కేసు కూడా పెట్టడం జరిగింది. పోలీసు కేసు పెడితే కాగ్నిజబుల్ కేసు కాదని చెప్పి పోలీసు వారిని కేసు రిజిష్టర్ చేయనియ్యకుండా వుంటే సెర్చి వారెంట్, సెక్షన్ 117 క్రింద-కో ఆపరేటివ్

రిజిష్టర్ చేయనియ్యకుండా వుంటే సెర్చ్ వారెంట్, సెక్షన్ 117 క్రింద–కో ఆపరేటివ్ యాక్టు క్రింద పెట్టి తాళాలు పగులగొట్టి కొన్ని రికార్డులు, రూ· 4 లక్షలు కూడా స్వాధీనం చేసుకోవడం అయింది· 18–9–95న కలెక్టర్‌కు, ఎస్·పి·కి కూడా లెటర్స్ వ్రాసి అతని మీద క్రిమినల్ కేసు నమోదు చేయాలని చెప్పడం జరిగింది· రాత్రి కూడా నేను ఎస్·పి·తో మాట్లాడడం జరిగింది· 28–9–95న కేసు రిజిష్టర్ చేయడం జరిగింది· కేసు రిజిస్టర్ చేయడంలో కొంత డిలే జరిగింది· త్వరలోనే చర్య తీసుకుంటామని హౌస్‌కు ఎస్యూరెన్స్ ఇస్తున్నాను· తప్పకుండా త్వరలో చర్య తీసుకుంటాము· ఆ రికార్డ్సు స్వాధీనం చేసుకుని విచారణ చేసి, ఎంత మొత్తం దుర్వినియోగం అయిందనేది నిర్ణయించి తగు విధంగా చర్య తీసుకోవడం జరుగుతుంది·

## శ్రీకాకుళం జిల్లాలోని వెన్నెలవలస వద్ద ఆయిల్‌పామ్ నర్సరీలు

66–

*2883–సర్వశ్రీ పి· రాజశేఖరం (వనుకూరు), పి· జనార్ధన్‌రెడ్డి, డి·ఎల్·రవీంద్రారెడ్డి, ఎం· కోదండరెడ్డి, ఎస్· సాంబయ్య, కె·ఆర్· సురేష్‌రెడ్డి, డి· నాగేందర్, ఇ· ప్రతాపరెడ్డి, ఎన్· వెంకటాప్రమరాజు, కె· లక్ష్మీనారాయణ, సి·కె· జయచంద్రారెడ్డి, ఇ· ప్రతాపరెడ్డి, ఎన్· వెంకటాప్రమరాజు (క్నైకలూరు), కె· లక్ష్మీనారాయణ, సి·కె·జయచంద్రారెడ్డి, వై·ఎస్· వివేకానందరెడ్డి, జి· వెంకటరెడ్డి (దుగ్గిరాల), ఎం· నారాయణ రెడ్డి, ఎన్· వరదరాజులురెడ్డి (ప్రొద్దుటూరు):– వ్యవసాయశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) శ్రీకాకుళం జిల్లా, నరుగుగుడ్డి మండలంలోని వెన్నెలవలస గ్రామం వద్ద గల ఆయిల్‌పామ్ నర్సరీల అధికారులు అవినీతి చర్యలకు పాల్పడుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, వాటిని నివారించుటకు తీసుకున్న చర్యఏమి?

శ్రీ ఎస్·వి· సుబ్బారెడ్డి:– (అ) ఔను·

(ఆ) ఉద్యానవన శాఖాధికారి ద్వారా తొలి విచారణ జరిపించి శ్రీకాకుళం జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్, హార్టికల్చర్ వారిని అక్కడి నుంచి బదిలీ చేయడం జరిగింది· మరియు వారి సంజాయిషీని కూడా కోరడం అయింది· నర్సరీకి సంబంధించిన హార్టికల్చర్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేయడం జరిగింది· అంతేగాకుండా సి·బి·సి·ఐ·డి· వారి చేత కేసు రిజిస్టర్ చేసి విచారణ జరిపించబడుతున్నది·

(అనుబంధ ప్రశ్నలు లేవు)

పరవాడవద్ద ఎరువులు, రసాయనాల కర్మాగారం

67–

*2782–సర్వశ్రీ బి. సత్యనారాయణమూర్తి (పరవాడ), జి. వీరశివారెడ్డి (కమలాపురం), జి. అప్పల సూర్యనారాణ (శ్రీకాకుళం):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విశాఖపట్టణం జిల్లాలోని పరవాడవద్ద గోయంకా పారిశ్రామిక సంస్థ ఎరువులు, రసాయనాల కర్మాగారాన్ని నెలకొల్పనున్నదా;

(ఆ) అయినచో, దానికి కేటాయించిన భూమి విస్తీర్ణమెంత;

(ఇ) ఆ కర్మాగారం ఎప్పటిలోగా ఉత్పత్తిని ప్రారంభించే అవకాశం కలదు?

రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్):– (అ) అవునండి.

(ఆ) విశాఖపట్నం జిల్లా, పరవాడ మండలం, తాడి గ్రామం, లిమర్తిలోని ఐ.డి.ఎ. వద్ద 500 ఎకరాల మేరకు గల భూమిని ఎ.పి.ఐ.ఐ.సి. ద్వారా కేటాయించడమవుతున్నది.

(ఇ) ఈ యూనిట్ 1998 ఆఖరు నాటికి ఉత్పత్తిని ప్రారంభించగలదు.

శ్రీ బి. సత్యనారాణమూర్తి:– ఇప్పుడు ఈ ఎరువుల కర్మాగారాల పురోభివృద్ధి ఏ దశలో వున్నది? స్థానికంగా భూములు కోల్పోయిన రైతాంగానికి ఆ ప్రయివేట్ కర్మాగారంలో ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం వారి నుంచి ఏమయినా హామీ తీసుకుంటుందా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, ఇది రూ. 1200 కోట్లతో యూరియా ఉత్పత్తికి 60 వేల టన్నుల కెపాసిటీ రోజుకు అని కడుతున్నారు. వారికి భూములు కేటాయించడం కూడా జరిగింది. వారు ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌తో నెగోషియేట్ చేసుకుంటున్నామని చెప్పారు. 1998వ సంవత్సరం నాటికి ప్రొడక్షన్‌కు వస్తుంది. దీనిలో 800 మందికి ఉపాధి అవకాశాలు దొరికే అవకాశం వున్నది. ఎంప్లాయిమెంట్ రూల్స్ ప్రకారంగా స్థానికంగా వున్న వారికి ఇందులో ఉపాధి కల్పించమని మేము చెప్పడం జరుగుతుంది.

కరీంనగర్ జిల్లాలోని వ్యవసాయాధికారులచే సబ్సిడీ దుర్వినియోగం

68–

*2769–సర్వశ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి), ఎం.బి. చౌహాన్ (దేవరకొండ) కె. బిక్షం (బూర్గంపహాడ్), వి. అబ్బయ (ఎల్లెందు):– వ్యవసాయశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కరీంనగర్ జిల్లాలోని వ్యవసాయాధికారులు స్ప్రింకర్ల సరఫరా విషయంలో బూటకపు పేర్లు చూపి, వాటిని అదిలాబాద్ జిల్లాలో అమ్మి, సబ్సిడీని దుర్వినియోగం చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సదరు అక్రమాలు, దుర్వినియోగములతో ప్రమేయమున్న అధికారుల పేర్లుఏమి; వారిపై తీసుకున్న చర్యఏమి?

శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి:– (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

9.40 ఉ. శ్రీ డి. చినమల్లయ్య:– లేదండి, ఉత్పన్నం కాదు అంటున్నారు అధ్యక్షా, మంత్రిగారు సరి అయిన సమాధానం తెప్పించలేదు అని అంటున్నాను. స్ప్రింక్లర్లు సరఫరా చేసింది వాస్తవమా? గత సంవత్సరం జిల్లా సమీక్షా సమావేశంలో దీనిని చర్చించిన మాట వాస్తవమా? ఈనాడు పేపర్లో ప్రముఖంగా ప్రకటించిన తరువాత ఆఫీసర్ల చేత ఎంక్వయిరీ జరిగిందా? యివన్నీ వాస్తవాలు కాకుంటే, వాస్తవాన్ని లేదని చెప్పడానికి ఆస్కారం ఏమి వుంటుంది. తమ ద్వారా అడుగుతున్నాను. ఇప్పటికైనా, గత సంవత్సరం యీ సమీక్ష గురించి యీ పేపర్సులో వచ్చిన దాని గురించి, నేను చెప్పిన విషయంపై మరొొక్కసారి పునరాలోచనకై ఉత్తర్వులు ఇస్తారా? అప్పుడు నేను వుండి రుజువు చేయించ గలుగుతాను.

శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి:– 1995–96లో 950 యూనిట్లు శాంక్షన్ చేయడం జరిగింది. కాని, 980 యూనిట్లను అక్కడ పంపకం చేయడం జరిగింది. దీనిపై జిల్లా పరిషత్తు మీటింగులో అభియోగం వచ్చినప్పుడు విచారణ చేయడం జరిగింది. ఆ ఆరోపణలు వాస్తవం కాదని రుజువు కావడం జరిగింది. దానిపై అసిస్టెంటు సెక్రటరీ, జాయింటు డైరెక్టరుగారిని ఎంక్వైరీకి వేయడం జరిగింది. వారి ఎంక్వయిరీ రిపోర్టులో ఎలాంటి దుర్వినియోగం జరగలేదని వుంది. మాకు వచ్చిన సమాచారాన్ని బట్టి చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ప్రశ్న నెం. 69 (2890).

శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి):– నిన్న పోస్టు పోన్ చేస్తారని మినిస్టర్‌గారు చెప్పారని నేను వివరాలతో రాలేదు. పోస్టుపోన్ చేయించండి.

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ నెం. 2890 పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్ 70 (3013)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– దయచేసి యీ ప్రశ్నను వాయిదా వేయండి? కావలసినన్ని బస్సులు నడుస్తున్నాయి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– మీరు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెపుతామండి...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఆర్.టి.సి. నష్టపోతున్నది. చాలా అన్యాయం జరుగుతున్నది. దీనికి అరగంట చర్చకు పర్మిషన్ ఇవ్వండి? రేపటికి పోస్టుపోన్ చేయండి?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– సమాధానం రాకుంటే చూస్తాము – తరువాత.

శ్రీ పి. కేశవ్:– ఈ ప్రశ్న మీద సోదర సభ్యులు కూడా తమ ఆతృతను, ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. అంటే, డీటేల్డు చర్చ జరగవలసిన అవసరం వుంది. కాకపోతే, యీ రోజు మంత్రిగారు యిచ్చిన సమాధానం – వారు ప్రిపేర్ చేసిన సమాధానంలో లేదు అంటూనే అవును అంటున్నారు. ఎందుకంటే, బస్సులు తిరుగుతున్నాయి. కాంట్రాక్టు క్యారేజెస్, స్టేట్ క్యారేజెస్‌గా దుర్వినియోగం అయినప్పుడు బుక్ చేయడం జరుగు తుందంటున్నారు. మీకూ, మాకు తెలిసిన విషయం ఏమిటంటే, అనంతపూర్, శ్రీకాకుళం, అదిలాబాదు ప్రాంతాలు ఏ మూలకు తీసుకున్నా ప్రతి రోజూ ఒక్కొక్క రూటులో 100 – 150 బస్సులు నడుపుతున్నారు. 150 బస్సులు తిరుగుతున్నా కూడా నో అంటున్నారు. అంటే అది ఏ పద్ధతిలో నడుస్తున్నాయో తెలుసుకోవలసిన అవసరం ఉన్నది. ఆ వివరాలు మంత్రిగారు తెలియచేస్తే మంచిది. లగ్జరి కోచ్‌లు, హైటెక్ కోచ్‌లు రూ. 14–15 లక్షలు పెట్టి, అనంతపూర్ టు విజయవాడ రన్ చేస్తున్నారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– నేను కాంట్రాక్టు క్యారేజివారు స్టేట్ క్యారేజిలుగా దుర్వినియోగం చేస్తున్నారని ఒప్పుకున్నాను. పర్మిషన్లు తీసుకుని కాంట్రాక్టు క్యారేజిలుగా కాకుండా స్టేట్ వైడ్‌గా నడుపుతున్నారు.

(ఇంటరప్షన్స్)

(పోస్టుపోన్ చేయమని గౌరవ ప్రతిపక్ష సభ్యులు డిమాండు చేసారు)

మిస్టర్ స్పీకర్:– వి విల్ గెట్ యిట్ పోస్టుపోన్డ్ .....

## దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాలు

37–

*2477–సర్వశ్రీ డి. వాసుదేవరావు (రామాయంపేట), జి. విజయరామారావు (గజ్వేల్):– పంచాయతీరాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో దారిద్ర్యరేఖ క్రింద నివసించుచున్న కుటుంబాలెన్ని;

(ఆ) ఇంతవరకు దారిద్ర్యరేఖపైకి ఎన్ని కుటుంబాలను తీసుకొచ్చారు; మిగతా కుటుంబాలను కూడా దారిద్ర్యరేఖపైకి తీసుకురావటానికి తీసుకొన్న చర్యలేమి; అది ఎప్పటిలోగా నెరవేరు అవకాశముగలదు?

పంచాయతీరాజ్ శాఖమంత్రి (శ్రీ కె. విద్యాధరరావు):- (అ) 1991లో ఆంధ్ర ప్రదేశ్‌లో నిర్వహించిన కుటుంబ సర్వే ప్రకారంగా, దారిద్ర్యరేఖకు దిగువన నివశిస్తున్న కుటుంబాలు 43.48 లక్షలు ఉన్నాయి.

(ఆ) సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుంచి (1978-79) దాని క్రింద 36.30 లక్షల కుటుంబాలకు సహాయం అందించడం జరిగింది. వీరిలో నుండి 12.44 లక్షల కుటుంబాలు దారిద్ర్యరేఖను అధిగమించాయి. దారిద్ర్యరేఖకు దిగువన వున్న కుటుంబాలకు సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం, ట్రైసెమ్, డ్వాక్రా వంటి ఇతర మద్దతు కార్యక్రమాల క్రింద సహాయం చేయడం జరుగుతున్నది. సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుండి అంటే 1978-79 నుండి 1995-96 వరకు, ఐ.ఆర్.డి.పి. క్రింద రూ. 732.71 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. 1996-97 సంవత్సరంలో, రూ. 83.36 కోట్లను కేటాయించడం జరిగింది. సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం క్రింద సహాయాన్ని అందించడం ద్వారా కుటుంబాలను దారిద్ర్యరేఖ ఎగువకు తీసుకురావడానికి నిరంతరం కృషిచేయడం జరుగుతున్నది. దారిద్ర్య రేఖకు దిగువన వున్న అన్ని కుటుంబాలను ఎప్పటిలోగా దారిద్ర్యరేఖ ఎగువకు తీసుకు రావడం జరుగుతుందనే విషయాన్ని ఖచ్చితంగా చెప్పడం సాధ్యం కాదు.

Dr. G. Vijaya Rama Rao:- Speaker Sir, as per the 1991 survey, the total number of house holds are 43.48 lakhs. But among them only 12.44 lakh families have crossed the poverty line and still 31.04 lakh families are below the poverty line in the state. I feel that this information is not covincing the entire house. Since 1986 we are covering one crore families under Rs. 2 per kg rice scheme. Where as only 43.00 lakh families were detected under below poverty line as per the 1991 survey. As per the latest figures, the government is covering 112.60 lakh families under Rs. 2 per kg rice scheme. So there is a lot of disparity, lot of variation among the families which are livig below the poverty line. I feel that the information given by the Hon'ble Minister is not dependable. The government under various anti-poverty programmes invested an amount of Rs. 732.71 crores and inspite of such huge investment by the government still there are 12.44 lakh families living below the poverty line. This shows that there is no accountability, there is no proper monitoring, there is no sincerity with the Government in bringing these families above the poverty line.

Mr. Speaker:- Please put the question.

Dr. G. Vijaya Rama Rao:- Whether the Hon'ble Minister will comeout with a categorical answer as to by what decade the total number of families will be brought above the poverty line.

9.50 ఉ. శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ విజయరామారావు చెప్పినట్లు గతంలో ఈ కార్యక్రమం మీద మానిటరింగ్ లేని మాట వాస్తవం. మానిటరింగ్ మాత్రమే కాదు, ఎవాల్యుయేషన్ కూడా లేదు. ప్రభుత్వ సహాయం ఎంతవరకు వినియోగింపబడింది అనే ఎవాల్యుయేషన్ లేదు. రాయకీయ ఒత్తిడులైతేనేమి, స్థానికపరిస్థితులైతేనేమి, సంఖ్య గురించే చేశారు తప్ప, ఇచ్చిన ఆర్థిక సహాయం వినియోగపడుతుంది, దారిద్ర్యరేఖను అతిక్రమించడానికి ఎంతవరకు సహాయపడుతుందనేది ఆలోచించకుండా కేవలం సంఖ్య గురించే ఆలోచించారు. ఎకనమిక్‌గా ఉపయోగపడే విధంగా ఆలోచించలేదు. అందువల్ల గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు అధికారంలోకి వచ్చిన తరువాత, వారి ఆదేశాల మేరకు, ఎవాల్యుయేషన్ చేయాలని నిర్ణయించడం జరిగింది. గత రెండు సంవత్సరాలుగా ప్రైవేటు ఏజన్సీల ద్వారా, ఏ విధంగా ఈ కార్యక్రమాలు వినియోగ పడ్డాయి, ఏ విధంగా ఈ ఎసెస్‌మెంట్ ఉపయోగపడుతుంది అనే దాని మీద సమగ్ర నివేదిక తెప్పించడం జరుగుతుంది. ఎంక్వయిరీ జరుగుతోంది. అవకతవకలు సరిదిద్దుకుందామనే ఆలోచన ఉంది. సర్వే ప్రకారం నేషనల్ ఏవరేజ్ 36 శాతం కాగా, మన రాష్ట్రంలో 34 శాతం మాత్రమే యుటిలిటీ వున్నమాట వాస్తవం. కొన్ని విధానాలు మార్పు చేసి సక్రమంగా కార్యక్రమాలు వినియోగపడాలని, ఫ్యామిలీకి ఆర్థిక సహాయం ఎంత యిచ్చామనేది సంఖ్య కోసం కాకుండా రూ. 15 వేలు యూనిట్‌కు యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ రకంగా యిస్తే వారు దారిద్ర్య రేఖ నుండి బయటకు రావడానికి వినియోగపడుతుంది. బ్యాంకర్లు కూడా గ్రౌండ్ చేయని మాట వాస్తవం. సబ్సిడీ ఎమవుంట్ ఇచ్చి, లోన్ యివ్వకుండా పాకెట్ల్లు గ్రౌండ్ చేయని మాట వాస్తవం. ఇకముందు ఇటువంటివి జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. ఒకటి - భవిష్యత్తులో సిస్టం ప్రకారం ముందు మొత్తం గ్రౌండ్ చేశాక, లోన్ కాంపొనెంట్ తీర్చాక ఆఖరి వాయిదాలోనే రాయితీని ఎడ్జస్ట్ చేయడం జరుగుతుంది. లోన్ రిపేమెంట్ జరగకపోతే లబ్ధిదారులకు రాయితీని అందించడం జరగదు. రెండు - బ్యాంకర్లు కూడా సక్రమంగా జిల్లాలో యిచ్చారో లేదో తెలుసుకోవడానికి, సకాలంలో కార్యక్రమం అమలు జరుగుతుందా, లేదా అనేది చూడడానికి కలెక్టర్లకు ఆదేశాలు యిచ్చాము. ప్రతి సంవత్సరం మొదటి క్వార్టర్‌లో లబ్ధిదారుల ఎంపిక, రెండవ క్వార్టర్‌లో గ్రౌండ్ చేయడం జరుగుతుంది. జిల్లాలలో బ్యాంకర్లు సహకరించకపోతే హైదరాబాదుకు, ప్రభుత్వానికి సమాచారం ఇవ్వండని కలెక్టర్లకు ఆదేశాలిచ్చాము. స్టేట్ లెవెల్‌లో బ్యాంకర్స్ అందరినీ పర్సుయేడ్ చేసి లీడ్ బ్యాంక్ మేనేజర్స్ ద్వారా కన్సర్డ్ ప్రోగ్రామ్ ప్రకారం ప్లాను ప్రకారం అమలుచేయడానికి కృషి చేయడం జరుగుతుంది. ఎప్పటిలోగా ఈ కుటుంబాలను రిన్నొవేట్ చేస్తామనేది నిర్దుష్టంగా చెప్పడం సాధ్యమైన పని కాదు.

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):- అధ్యక్షా, రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన నివశిస్తున్న కుటుంబాల సంఖ్య ఎంత అన్న ప్రశ్నకు మంత్రిగారు చెప్పిన సమాధానం

సంతృప్తికరంగా లేదు. పట్టణాల్లో, నగరాల్లో లక్షలాది కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్నారు. అటువంటి వారిని దారిద్ర్యరేఖకు ఎగువకు తీసుకురావడానికి ఈ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? ఈ కుటుంబాలకు ఉపయోగపడడానికి గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు ఏవయితే వున్నాయో, వాటిని సక్రమంగా అమలుపరచకుండా మిస్‌యూజ్ చేసిన వారికి విధించే శిక్ష ఏమిటి? ఈ మధ్యకాలంలో అనంతపురం జిల్లాలో తీసుకున్న చర్యలు ఏమిటి?

శ్రీ కె విద్యాధరరావు:– అధ్యక్షా, పట్టణాలలో నివశిస్తున్న పేదవారికి డిఆర్‌డిఎ ప్రోగ్రామ్ క్రింద, రూరల్ డెవలప్‌మెంట్ ఏజన్సీస్ ద్వారా ఆర్థిక సహాయం చేయడానికి వీలులేదు. గౌరవసభ్యులకు ఈ విషయం తెలుసు. ఇటీవల కాలంలో కూడా కేంద్రమంత్రిగారు, డాక్టర్, డిఆర్‌డిఎ ద్వారా ఆర్థిక సహాం వీరికి కూడా అందించే ఆలోచన చేస్తున్నామని, అమలుచేయబోతున్నామని ప్రకటన యివ్వడం జరిగింది. అనంతపురం జిల్లాలోని అవకతవకలను గురించి వారు చెప్పారు. వారు కూడా సమీక్షలో పాల్గొన్నారు. ఏ విధంగా చర్య తీసుకుందీ చూశారు. ఇప్పటికే నలుగురు ఆఫీసర్లను సస్పెండ్ చేయడానికి ఆదేశాలు అందించడం జరిగింది. డిఆర్‌డిఎ స్కీములో జరుగుతున్న అవకతవకల విషయంలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారి ద్వారా ఎంక్వయిరీ జరుగుతోంది. సమగ్ర నివేదిక వచ్చిన తరువాత తప్పక చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూరు):– అధ్యక్షా, 1991 సంవత్సరంలో దారిద్ర్య రేఖకు దిగువన వున్న కుటుంబాలను సర్వే చేశారు. కుటుంబాల సంఖ్య 43.48 లక్షలని అన్నారు. వారి లెక్కల ప్రకారం 1978–79 నుండి 36.30 లక్షల కుటుంబాలకు సహాయం చేయడం జరిగింది. అందులో 12.44 లక్షల కుటుంబాలు దారిద్ర్య రేఖను అధిగమించినట్లు చెప్పారు. మిగతా డబ్బు ఎవరు కాజేశారు? రూ. 700 కోట్ల పై చిలుకు ఖర్చుపెట్టినట్లు చెప్పారు. మధ్యదళారీలు కాజేశారా, లేక ఎవరు కాజేశారు? వారి పరిస్థితి ఏమిటి? అవినీతిని అరికట్టడానికి ఏ విధమైన బృహత్తర చర్యలను తీసుకోబోతున్నారు?

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, తమ ద్వారా గౌరవసభ్యులకు యిప్పుడే మనవి చేశాను. గతంలో ఆర్థిక సహాయం అందించాలే గాని ఎకనమిక్‌గా ఎంతవరకు వయబుల్ అనేది, ఆలోచన లేకుండా లబ్ధిదారుల సంఖ్య కోసం, ఎక్కువ మందికి యిచ్చామని చూపించడం కోసం యిచ్చారు. రూ. 2,500 తో కొందరికి సైకిల్ పరికరాలు ఇప్పించారు అటువంటి సహాయం దారిద్ర్యరేఖ నుండి పైకి రావడానికి ఉపయోగపడలేదు. ఆ విధంగా కొంతవరకు ఫలవంతం కాలేదు. బ్యాంకర్స్ రాయితీలు యిచ్చారే గాని లోన్స్ ఇవ్వలేదు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అసలు బ్యాంకులో డబ్బులు వున్నాయా?

శ్రీ కె. విద్యాధరరావు:– బ్యాంకులో డబ్బు వుందా, లేదా అనేది కాదు. లోన్ కాంపొనెంట్ యివ్వకుండా సబ్సిడీ ఎమౌంట్ మాత్రం రిలీజ్ చేసి, అవకతవకలకు పాల్పడడం జరిగింది. కొన్ని చోట్ల ఆర్థిక సహాయం మిల్చ్ క్యాటిల్ కొరకు ఇచ్చారు.

కొన్ని చోట్ల గొర్రెలకు యిచ్చారు. కొన్ని చోట్ల పరికరాలు యిచ్చారు. వారు వాటిని సద్వినియోగం చేసుకోకుండా అమ్ముకోవడం జరిగింది. అటువంటి అవకతవకలు జరిగాయి. గత రెండు సంవత్సరాల విషయం ఎవాల్యుయేట్ చేయడానికి ప్రైవేటు వారిని నియమించడం జరిగింది. జి.కె. కన్సలెంట్స్, ప్రొఫెసర్ జి. రాఘవరెడ్డి, తిరుపతి, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనమిక్స్, శ్రీ యన్. సూర్యనారాయణ, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ యస్వికెసి సెంటర్, వీరిని, యస్పిటి సెంటర్, నర్సాపురం, వీరిని, భీమడోలు డెవలప్మెంట్ సొసైటీ, భీమడోలు మొదలైన వారితోటి, కొందరు యన్జివోల తోటి ఎవాల్యుయేషన్ చేయించడం జరుగుతోంది. ఏ విధంగా మన ఆర్థిక సహాయం ఉపయోగపడిందనేది నివేదిక తెప్పించుకొని ఎసెస్ చేయడం జరుగుతుంది. భవిష్యత్తులో వ్యక్తిగతంగా కాకుండా గ్రూప్ అసిస్టెన్స్ చేయాలని అనుకుంటున్నాము. నలుగురైదుగురు నిరుద్యోగ్య యువకులు, ఆర్టిజాన్స్ ఈ స్కీము క్రింద రూ. 2 లక్షల 25 వేల వరకు ఆర్థిక సహాయం పొందవచ్చు. 50 శాతం సబ్సిడితో ఈ కార్యక్రమం జరుగుతుంది. We are taking necessary steps to see that every individual gets at least Rs. 15,000/- from DRDA so that it will be helpful to him.

10.00 ఉ. శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు):- సార్, గవర్నమెంట్లో ఎవాల్యుయేట్ చేయిస్తామంటున్నారు. దానికి అభ్యంతరం లేదు. చేయించండి. సార్, ఇది కొన్ని వందల, కోట్ల రూపాయలకు సంబంధించిన సమస్య. ప్రతి సంవత్సరం పెద్ద మొత్తంలో డి.ఆర్.డి.ఏ.లకు ఇస్తున్నాం. కాని ఆచరణలో ఏమి జరుగుతున్నది? రెండు వైపులా డబ్బు దుర్వినియోగం జరుగుతున్నది. అటు అధికారుల వైపు, ఇటు బ్యాంకర్ల వైపు. బ్యాంకర్సు మొదట సబ్సిడీ ఇవ్వకుండా, మొత్తం లోన్ అమౌంట్ మాత్రమే ఇస్తున్నారని మంత్రిగారు చెప్పారు. కాని వాస్తవానికి పుస్తకాల్లో మాత్రమే అప్పులు ఇస్తున్నట్లుగా ఉంది తప్ప ఆచరణలో ఇవ్వడం లేదు. డి.ఆర్.డి.ఏ. ఇచ్చిందే మేము ఇస్తాం తప్ప మిగతా డబ్బులు ఇవ్వమని బ్యాంకర్సు అంటున్నారు. కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. బ్యాంకులపై మనకు అదుపు లేదు. అందువల్ల ఆచరణలో పావర్టీ ఎలివేషన్ ప్రోగ్రామ్ సక్రమంగా చేపట్టలేకపోతున్నాం. బ్యాంకుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసి వస్తున్నది. సంపన్న వర్గాలకు మాత్రమే సబ్సిడీ ఇస్తున్నారు. దీనిని కంట్రోల్ చేయడానికి మీరు ఏమి చర్యలు తీసుకొంటున్నారు? డి.ఆర్.డి.ఏ. డబ్బులను తీసుకొని వెళ్ళి, మనం కమర్షియల్ బ్యాంకుల్లో పెడుతున్నాం. అక్కడే ఎందుకు పెట్టాలి, మనకు కోఆపరేటివ్ బ్యాంక్సు వున్నాయి. ఆ బ్యాంకులకు సోషల్ ఆబ్లిగేషన్ ఉంటుంది. అక్కడ పెట్టి, వారి ద్వారా ఇప్పించేదానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తున్నదా?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఇందాకే నేను స్పష్టంగా తమరి ద్వారా మనవి చేశాను. గతంలో బ్యాంకర్సు గ్రౌండ్ చేయని మాట వాస్తవమే. బ్యాంక్ రాయితీలు ఇచ్చి, లోన్స్ ఇవ్వని మాట వాస్తవమే. అందుకోసము చర్యలు తీసుకోవడానికి గాను ప్రికాషన్ మెజర్స్ తీసుకోవడం జరిగింది. మొత్తం గ్రౌండ్ చేశాక, లోన్ కాంపోనెంట్ చెల్లించక, ఆఖరి వాయిదాలలోనే సబ్సిడీ అడ్జస్ట్ చేయడం జరుగుతున్నది. తద్వారా అవకతవకలకు పాల్పడటం జరుగుతున్నది. రెండవది, పేదవాళ్ళకు బ్యాంకులు లోన్స్ మంజూరు

చేయకపోవడం, సబ్సిడీ ఇవ్వకపోవడం లేదనే విషయాన్ని నేను కూడ ఒప్పుకొంటున్నాను. అటువంటివి జరగకుండా ఉండటానికి ప్రతి మండలంలో లీస్టు కవర్డ్ విలేజ్స్ యొక్క పర్సెంటెజ్ తీసుకొని .....

శ్రీ కె. బాపిరాజు:– పార్టీరహితంగా ఇస్తారా? ఆ విధంగా ఇచ్చే ఆలోచన ఉందా?

శ్రీ కె. విద్యాధరరావు:– నన్ను చెప్పనీయండి. బాపిరాజుగారూ, మీరు కూర్చొంటే నేను చెపుతాను ..... బ్యాంకులు ఈ లీస్టు కవర్డ్ విలేజ్సను గురించి, అందులోని బెనిఫిషరీస్‌ను ఐడెంటిఫై చేసినందుకుగాను ప్రతి మండలంలోనూ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్ ప్రకారం గ్రామ సభలు జరుపుతున్నాం. కేవలం పంచాయతీ సర్పంచ్‌లనే కాకుండా, ఈ విషయంలో ఎం.పి.టి.సి. సభ్యులను కూడ ఇన్‌క్లూడ్ చేస్తున్నాం. అక్కడ రాజకీయలతో ఎటువంటి సంబంధం లేదు. మా మిత్రులు బాపిరాజుగారి హయాంలో ఆ విధంగా జరిగి ఉండవచ్చు. అందుకే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అటువంటిది ఏదీ జరగదు. గ్రామసభలు ఎవరినయితే గుర్తిస్తారో, వారికే ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మంత్రిగారే స్వయంగా ఒప్పుకొన్నారు అవకతవకలు జరుగుతున్నాయని. అప్పులు ఇవ్వకపోయినా, ఇచ్చినట్లు బ్యాంకులు వ్రాసుకొంటున్నాయి. నిజమైన పేదవాళ్లకు ఇవ్వడం లేదు. మంత్రిగారు చెప్పినట్లు ఇప్పుడున్న గవర్నింగ్ బాడీకే ఎవాల్యూయేషన్ చేసే అధికారం కూడ ఇవ్వండి. ఆ విధంగా చేస్తే, అక్కడక్కడకే ఏదైనా జరుగుతుంది.

శ్రీ కె. విద్యాధరరావు:– సార్, ఎవాల్యూయేషన్ అన్నది మొదట్లో మేమే ప్రారంభించడం జరిగింది. అయితే గత రెండు సంవత్సరాల నుండి ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా ఎవాల్యూయేషన్ చేయించి, నివేదికలు తెప్పించుకొని, రెవ్యూ చేయడం జరుగుతున్నది సక్రమంగా వినియోగం జరుగుతున్నదీ లేనిదీ తెలుసుకోవడానికి ఏ జిల్లాకు ఆ జిల్లా డి.ఆర్.డి.ఏ.లకు అధికారం ఇవ్వడం జరిగింది. ఏ జిల్లాలో అయితే బ్యాంకర్స్ కలెక్టర్లు చెప్పినా లోన్స్ ఇవ్వడం లేదో, ఆ వివరాల్ని ఈ డిసెంబర్ నెలాఖరుకల్లా గవర్నమెంట్‌కు రిపోర్టు చేయమని చెప్పాం. స్టేట్ లెవెల్‌లో ముఖ్యమంత్రి కూడ ఛీఫ్ సెక్రటరీ ద్వారా ఎవాల్యూయేట్ చేయించి, గ్రామసభలు గుర్తించిన లబ్ధిదారులకు ఖచ్చితంగా లోన్స్ మంజూరు అయేటట్లు చేయిస్తామని ఈ సభకు హామీ ఇస్తున్నాను. నా శాయశక్తులా నూటికి నూరు శాతం అఛీవ్‌మెంట్ సాధించేదానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు .....

మిస్టర్ స్పీకర్:– మంత్రిగారు పెద్ద ఆన్సరే చెప్పారండి. సత్యనారాయణమూర్తి మాట్లాడండి.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, గ్రామాల్లో ఒక లబ్ధిదారునికి మ్యాగ్జిమమ్ సబ్సిడీ రీచ్ అయితే, మళ్లీ ఆ లబ్ధిదారునికి లోన్ ఇచ్చే అవకాశం లేదు. కాని వాస్తవానికి జరుగుతున్నది ఏమిటంటే, ఒక్కొక్క లబ్ధిదారుడు ఫుల్ సబ్సిడీ బెనిఫిట్ పొందింది, ఒక అగ్రికల్చర్ మోటార్ కొనుక్కొంటే, అతనికి తిరిగి ఇవ్వనక్కరలేదు, కాని తిరిగి తరువాతి సంవత్సరం మళ్లీ మోటార్ కొనుక్కోవడానికి ఎలిజిబిలిటీ ఇస్తున్నారు. ఈ రకంగా డబుల్ ఎంట్రీస్ రావడం వల్ల పావర్టీ లైన్ పైన ఎంత మంది, ఉన్నది, ఎంత మంది క్రింద ఉన్నదీ సరిగా తెలియడం లేదు. కాబట్టి ఒకసారి లబ్ధి పొందిన వారిని పావర్టీ లైన్ పైన ఉన్నట్లు లెక్కించే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు డెఫినెట్‌గా ఆ విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రిపిటీషన్ లేకుండా చూస్తాం. కొన్ని గ్రామాల్లో పలుకుబడి, రాజకీయ ఒత్తిడిలున్న చోట ఇచ్చి, మిగతా గ్రామాలను నిర్లక్ష్యం చేయకుండా ఉండటం కోసం అక్కడ ఉన్న జనాభా శాతాన్ని ఆధారంగా చేసుకొని, ఎంత మందికి ఆర్థిక సహాయం చేశామో పర్సెంటేజ్ క్యాలిక్యులేట్ చేసి, మండలంలో ఏ గ్రామంలో అయితే తక్కువ కవరేజ్ అయిందో, ఆ గ్రామాల్ని గుర్తించి, ఆ గ్రామ సభల ద్వారా ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు ఖచ్చితంగా లోన్స్ వచ్చేటట్లు చర్యలు తీసుకొంటున్నాం. కాబట్టి ఇందులో ఎటువంటి అవకతవకలు జరగడానికి ఆస్కారం లేదు. ఎక్కడయినా అటువంటిది జరిగితే, రెండవసారి వెరిఫై చేయమని చెప్పి కూడ ఆదేశాలు జారీ చేయడం జరుగుతుంది.

## జీరో అవర్

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ మున్సిపల్ శాఖామాత్యులు తమ్మినేని సీతారాంగారు 24-7-1993వ తేదీన భద్రాచలంలో నిర్మలాదేవి అనే ఆమెను పెళ్లి చేసుకోవడం జరిగింది.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- సార్ ఆయన నోటీసు ఇచ్చాడా?

Mr. Speaker:- Yes. Notice is given by him.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- .... ఆమెను వివాహం చేసుకొన్న తరువాత, 1993 నుండి ...

శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా ... ప్లీజ్, ఈ సమస్య మీద గతంలో ఇదే శాసనసభలో చర్చించడం జరిగింది....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్ మీరు ఎవరికిచ్చారు? నేను చెప్పిన తరువాత చెప్పమనండి. I have given notice to you. నేను చెప్పేది ఏమిటో వినకుండా, ఆయన చెప్పితే ఎట్లా అధ్యక్షా?

Mr. Speaker:- I will permit you. Minister wants to speak.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మీరు కూర్చోమంటే మేము కూర్చొంటాం అధ్యక్షా.

శ్రీ టి. సీతారాం:- ఆయన మీకు నోటీసు ఇచ్చారు. చర్చించడానికి గౌరవసభ్యులకు ప్రివిలేజ్ ఉంది. ఈ సభలో ఇదే అంశం మీద మెన్షన్ చేయడం జరిగింది. నా రిక్వెస్టు ఏమిటంటే, గతంలో ఇదే అంశం మీద శాసనసభలో చర్చ జరిగింది. అప్పుడు గౌరవ అధ్యక్షస్థానంలో ఉన్నటువంటి సభాపతిగారు అప్పటి హోమ్ మినిస్టర్‌తో విచారణ జరిపించమని ఆదేశించారు. విచారణ జరిపారు. అందులో కేసు లేదని చెప్పి, ప్రభుత్వ పరంగా అయిదవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టుకు చేరవేయడం జరిగింది. తరువాత ఏమిటంటే, మరల ఆ వ్యక్తి పర్సనల్‌గా ఒక ప్రయివేట్ కేసు పెట్టింది. అది ఇప్పుడు కోర్టులో పెండింగ్‌లో ఉంది. చట్టానికి ఎవరూ అతీతులు కాదు. కోర్టు ఏ తీర్పు చెప్పినా, దానికి నేను కట్టుబడి ఉంటాను. అందుకు నేను సిద్ధంగా ఉన్నాను. కాబట్టి వ్యక్తిగతమైన విషయాలు ప్రస్తావనకు తీసుకొని వచ్చే ప్రయత్నం చేయకండి. నా రాజకీయ జీవితాన్ని దెబ్బ తీయాలనే ప్రయత్నాన్ని కొన్ని రాజకీయ శక్తులు పరోక్షంగా చేస్తున్నాయి. కాబట్టి, దయచేసి, విషయం కోర్టులో ఉంది. దయచేసి మీరు మా రెస్క్యూకి రావాలని తమరికి విజ్ఞప్తి చేస్తూ, గౌరవసభ్యులను కూడ రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇప్పుడు అధికారంలో వారు ఉన్నారు. నిర్మలాదేవితో 1993లో వివాహం జరిగింది....

(శ్రీ కె. విద్యాధరరావు మరియు ఇతర తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అభ్యంతరం)

10.10 ఉ. Mr. Speaker:- Please take your seat. Let us go by procedure.

Sri K. Vidyadhara Rao:- Sir, the Hon'ble Member has rightly made a point. He just clarified the matter to the House. I have indicated that it is in the court of law and it is sub-judice. జనార్ధన్‌రెడ్డిగారు గత శాసనసభలో కూడ మంత్రిగా వున్నారు. ఈ విషయం మీద గత ప్రభుత్వం విచారణ జరిపించి తగు చర్య తీసుకుంది. The previous

Government also stated that there is on case at all. ఇటువంటి యిష్యూని లేవనెత్తడానికి అవకాశం వుందా? మీరు మా రెస్క్యూకి రావాలి సార్.

Mr. Speaker:- Yes, I have permitted him, if there is any fact, let him express. Merits cannot be gone into.

Sri K. Vidyadhara Rao:- The very issue is in the court. వారు అధికారంలో వున్నపుడే చర్య తీసుకోవలసినదానికి అప్పుడు ప్రయత్నం చేసి, బురద చల్లడానికి ప్రయత్నం చేసి, యిప్పుడు మళ్ళీ లెవనెత్తుతున్నారు. మీరు మా రెస్క్యూకి రావాలి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఆమె ప్రాణభయంతో వుంది సార్. ప్రాణ రక్షణ కావాలని పోలీసు స్టేషనుకు వెడితే, వారు రక్షణ కల్పించకపోతే, వేరే ప్రొటెక్షను తీసుకోవడం జరిగింది. ముఖ్యమంత్రిగారు నీతి, నిజాయితీల గురించి చెబుతారు. ఒక మహిళ నిర్మలాదేవికి పదిరూపాయల స్టాంపు పేపరు మీద మంత్రిగారు రాసి యివ్వడం జరిగింది. వారు లా మినిస్టరుగా ఉండగా జరిగింది. రక్షణ కల్పిస్తామని అన్నారు. నాకు పెళ్ళి కాలేదని ఆమెను నమ్మించి, యిదే ఫస్టు మ్యారేజి అని చెప్పి నమ్మకం కల్పించి, విశ్వాసం కల్పించి, పెళ్ళి చేసుకుని, దూరం పెట్టి, ఆమెను చిత్రబాధలు పెడుతున్నారు.

Mr. Speaker:- Please, let him say.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నీతి నిజాయితీ గల ప్రభుత్వం అన్నారు. కోర్టు కేసులు అంటున్నారు. వారు వాలంటరీగా మంత్రి పదవికి రాజీనామా చేయాలి. కోర్టు జడ్జిమెంటు వచ్చే వరకైనా లేకపోతే ఆయనను బర్తరఫ్ చేయాలి. ఇప్పుడు ఒక గంట ఉపన్యాసం యిచ్చారు ముఖ్యమంత్రిగారు.

Mr. Speaker:- If he is going beyond facts, I can restrict him.

శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా, గౌరవసభ్యులకు చాలా విషయాలు తెలియవు. తెలియాల్సిన అవసరం వున్నది. పెండ్లి జరగలేదు, మొదటి వివాహం అని నేనన్నానని అన్నారు. నిజాలలోకి వెళ్లాల్సిన అవసరం వుంది. అయితే ఇది కోర్టులో వుంది. ఇంతకన్న ఎక్కువ చెబితే సబ్‌జుడీస్ అవుతుంది. చట్టం పైన, న్యాయస్థానం పైన, ఈ గౌరవశాసన సభ పైన గౌరవం వుంది. ఈ సభలో ఒకసారి దీన్ని గురించి చర్చ జరిగింది. అప్పుడు ఉన్న సభాపతి ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చారు. విచారణ జరిగింది. కేసు 5వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌కు వినిపించడం జరిగింది. ఇది 1993లో జరిగితే 1996లో మాట్లాడుతున్నారు. ఇంతవరకూ ఆ కేసు గురించి ప్రెస్ చేయలేదు. పొలిటికల్‌గా దీనికి

బ్యాక్‌గ్రౌండు జరుగుతోంది. మీకు మనవిచేసేది, హైకోర్టులో ఆమె మెయిన్‌టెనెన్సుకు వేస్తే హైకోర్టు దానిని క్వాష్ చేసింది. ప్రొటెక్షను కొరకు హైకోర్టులో పెడితే క్వాష్ చేసింది. ఈవేళ మహిళా కోర్టులో వేశారు. ప్రొటెక్షను ఇచ్చారు. కోర్టు ఎవరికైనా యివ్వవచ్చు. కోర్టు తీర్పుకు కట్టుబడి వుంటాను. గౌరవసభ్యులు వ్యక్తిగత విషయాలు చట్టసభలోకి తెచ్చారు. దానిని సాగదీయదలుచుకోలేదు. అది వారి తాలూకు మేధస్సుకు విడిచిపెడుతున్నాను. ఈ సభ గౌరవానికి విడిచిపెడుతున్నాను. ఒక విషయం. ఈ విషయంలో వ్యక్తిగతంగా నేను గాని, నా కుటుంబ సభ్యులు గాని, శాసనసభలో నా స్నేహితులు గానీ, ముఖ్యంగా నేను, మా కుటుంబసభ్యులం దారుణమైన మానసిక క్షోభను అనుభవిస్తున్నాం. It is in the court of law. Let the court decide the matter. I will strictly abide by it. చట్టానికి ఎవ్వరూ అతీతులు కారు. దయచేసి తమకు మనవిచేస్తున్నాను, గతంలో చర్చ జరిగినది. ఆనాడు సభలో తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. అందరు సభ్యులు పాలుపంచుకున్నారు. ఈ విధంగా జరిగే చర్చల ప్రయోజనం మీకు తెలియనిది కాదు. నేను, నా కుటుంబ సభ్యులూ పడుతున్న మానసిక క్షోభ మీ ద్వారా సభకు మనవిచేసుకుంటున్నాను. ఈ సభా గౌరవానికిది విడిచి పెడుతున్నాను.

(అంతరాయం)

Mr. Speaker:- It is Zero Hour. Please.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఆమెను నమ్మించి, పెళ్ళి చేసుకుని ఈ విధంగా చేశారు. మహిళలకు ఈ విధంగా జరుగుతోంది. మీరు ఆమెకు రక్షణ కల్పించాలి. నీతి నిజాయితీలు వారి ప్రభుత్వానికి వదలిపెడుతున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా .....

Mr. Speaker:- I am not allowing anyone.

శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా, ఆమెను నమ్మించి మోసం చేశామంటున్నారు. అది కరెక్టు కాదు. దయచేసి నేను మనవిచేసేది, అనేకమైన వాస్తవాలున్నాయి. ఇది కోర్టులో వుంది. ఏమైనా మాట్లాడితే సబ్‌జుడీస్ అవుతుంది. అధ్యక్షా, ఈ రకమైన బ్లాక్ మెయిలింగుకి మీరు ఒక డైరెక్షను యివ్వకపోతే, రేపు శాసనసభలో ప్రతి వ్యక్తి మీద మాట్లాడతారు.

Mr. Speaker:- I am not allowing anyone.

శ్రీ ఎం. అంజనేయులు (పెందుర్తి):- అధ్యక్షా, ఇది వెనుకబడిన ప్రాంతానికి సంబంధించినటువంటిది. ఈ రాష్ట్రంలో అనేక యిబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులకు సంబంధించిన సమస్య యిది. ఈ రోజు ప్రొద్దుటూరు మిల్క్ ఫుడ్స్ కార్మికులు యిక్కడకు వచ్చి తమ గోడు చెప్పుకుందామనుకున్నారు.

(అంతరాయం)

(కాంగ్రెసు, ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు చెందిన సభ్యులు పలువురు లేచి గట్టిగా మాట్లాడటానికి ప్రయత్నించారు.)

Mr. Speaker:- Please take your seat. I am stating that the matter is subjudice, I have permitted you because you are etitled to express the facts through the Zero Hour, you have expressed and the Minister is giving his explanation. It is over. Let us go to the next point.

10.20 ఉ. If you are serious about the issue, you can discuss it. Please take your seat.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌తో అడిగాము. మీరు అవకాశం ఇస్తానని అన్నారు.

Mr. Speaker:- I am not allowing you.

శ్రీ కె. రామకృష్ణ:- వాళ్ళకు జీరో అవర్ వస్తే ఎలవ్ చేస్తారు. మాకు ఎందుకు చేయరు?

మిస్టర్ స్పీకర్:- నేను ఏమి చెబుతున్నానో వినకుండా మీరు గొడవ చేస్తే ఎట్లా? దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

I am requesting all the members to take their seats. I will permit according to the list. You please take your seat.

(Interruptions)

I am not allowing anyone. You please hear me. Do you want to waste the time of the House? If you go to raising something without hearing to the Chair, it is very bad.

శ్రీ కె. రామకృష్ణ:- మేము చేయలేదు సార్. అల్లరి చేసేవాళ్ళను కంట్రోల్ చేయాలి. ఇక్కడ పర్సనల్ విషయాలలో అల్లరి ఐపోయింది.

Mr. Speaker:- You have given adjournment motion and that has been disallowed and another 74 notice which you have given, is posted to Monday. Again you are trying to mention it. I have takenup the Zero House. Mr. M. Anjaneyulu is raising some issue, let him complete the same. If you want to say somethig, you can raise it afterwards.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఒక్క నిముషం అవకాశం ఇవ్వండి సార్. ఒక చిన్న రిక్వెస్టు మాత్రమే సార్.

శ్రీ ఎం. ఆంజనేయులు:- అధ్యక్షా, రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతం నుండి కార్మికులు తమ గోడు, ఇబ్బంది చెప్పుకోడానికి వస్తే, ఈ రోజు ప్రభుత్వం వారిని అరెస్టు చేసింది. వారి సమస్యలు, మంచిచెడ్డలు చెప్పుకోడానికి వచ్చారు. ప్రొద్దుటూరు మిల్క్ ఫుడ్స్ వారు వందలమంది కార్మికులు వచ్చారు. వారికి 15 మాసాలుగా జీతాలు లేక అల్లాడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే ఆదేశాల మేరకు కంపెనీ యాక్టు క్రింద ఎ.పి డ్వెరీ డెవలప్‌మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్‌లోకి తీసుకురాబడింది. ప్రభుత్వం ఇప్పటివరకు దీని మీద అనేక ఆదేశాలు ఇచ్చింది. జీతాలు సక్రమంగా ఇచ్చేవిధంగా గ్యారంటీ చేస్తూ, అనేక ఉత్తరువులు ఇచ్చింది. అయినా కూడా 15 మాసాల నుండి జీతాలు లేక వందల మంది కార్మికులు చెప్పుకోడానికి వస్తే అవకాశం ఇవ్వకుండా అరెస్టు చేశారు. వారికి ముఖ్య మంత్రిగారు మూడుసార్లు మూడు హామీలు ఇచ్చారు. కార్మికులు సగం జీతానికి పని చేసే విధంగా డబ్బు రివ్వెండ్ చేయడానికి ఒప్పందం కుదిరింది. రూ. 50 లక్షలు అప్పు ఇస్తామని చెప్పారు. కార్మికులు సగం జీతానికి 9 మాసాలు పనిచేయడం కోసం ఉత్తరువులు ఇచ్చినా, ప్రభుత్వం ఏదయితే అడిగిందో అది రివ్వెండ్ చేయలేదు. 15 మాసాలుగా వారికి జీతం ఇవ్వడంలేదు. ఈ విషయంపై ఎవరు స్పందిస్తారని నేను అడగడం లేదు. ముఖ్యమంత్రిగారు మూడు హామీలు ఇచ్చారు. ముందు రూ. 50 లక్షలు అన్నారు, తరవాత రూ. 15 లక్షలు అన్నారు, చివరకు రూ. 10 లక్షలు అన్నారు, అయినా దానికి కూడా సమాధానం చెప్పలేదు. ఎవరు స్పందించినా, వారికి న్యాయం చేయమని కోరుతున్నాను.

(అంతరాయం)

Mr. Speaker:- I have already permitted Mr. Anjaneyulu. Let him complete. Let us go by the procedure.

(Interruptions)

A Member who has given a notice in the Zero Hour can raise and say something. In between, you are raising your hand. How can I allow you? It is coming on Monday.

Sri P. Ashoka Gajapathi Raju:- Speaker Sir, the version is that if any Member or group of Members say that they are entitled for patent rights on any particular issue that creates a problem.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి:- అధ్యక్షా, ప్రొద్దుటూరు మిల్క్ ఫుడ్స్ మీద ఎడ్జర్నమెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- అది సోమవారం కాలింగ్ ఎటెన్షన్ క్రింద వస్తుంది. గవర్నమెంట్ దీనిమీద ఇప్పుడేమన్నా చెబుతారా?

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:- ముఖ్యమంత్రిగారు లేకునా ఎవరయినా సమాధానం చెప్పాలి సార్. గతంలో గంటసేపు ఈ హౌస్‌ను ఈ ఇస్యూమీద స్టాల్ చేశాము. హామీ ఇచ్చారు కానీ నెరవేర్చలేదు. మేము ఏమిచేస్తే వారికి జీతాలు ఇప్పించగలమో సెలవివ్వాలి. 15 నెలల నుండి జీతాలు లేవు. రైతులకు రావలసిన బకాయిలు రెండు సంవత్సరాల నుండి సుమారు 85 లక్షలు పెండింగ్‌లో వున్నాయి. ముఖ్యమంత్రిగారు కొత్తగా ముఖ్యమంత్రి అయిన తరువాత కడప జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు 50 వేలు రిలీజ్ చేస్తామని పబ్లిక్ మీటింగ్‌లో ప్రకటించారు. తరువాత జీ.వో. రిలీజ్ చేయలేదు. దాని గురించి రిలే నిరాహార దీక్షలు, సమ్మె, బందులు చేస్తే, జీ.వో. ఇస్యూ చేసినా కూడా ఎక్స్‌పైర్ అయ్యేంతవరకూ, ఈ రోజు వరకూ ఏమీ ఇవ్వలేదు. ఆ 300 మంది ఉద్యోగస్థులు పొట్ట చేతబట్టుకొని, ఇంకా ఎలాంటి పని చేసుకొనే పరిస్థితి లేకుండా ...

(Interruptions)

Mr. Speaker:- I am permitting him, because he has given an adjornment motion. It is already posted to Monday. It is over. You please take your seat.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి:- రైతులకు రావలసిన బకాయిలు, ఉద్యోగస్థులకు జీతాలు ఇస్తారా? రెండుసార్లు అసెంబ్లీలో మాట్లాడాము. దీనిమీద చర్చకు అనుమతించండి.

Sri P. Ashoka Gajapathi Raju:- Speaker Sir, you have posted the mater to Monday and we will answer it on Monday. We have noted it.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:- అసెంబ్లీలో చెప్పుకొనే దానికి వస్తే వారిని రైల్వే స్టేషన్‌లోనే అరెస్టు చేశారు. చూడండి ఈ ప్రభుత్వం దారుణం .... అరెస్టు చేశారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- కార్మికులు రిప్రజెంటేషన్ ఇచ్చేదాని కొరకు వస్తే, సికింద్రాబాద్, నాంపల్లి రైల్వేస్టేషన్లలో వారిని అరెస్టు చేశారు. వాళ్ళను రిలీజ్ చేయండి.

Mr. Speaker:- Anything from Government side?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- వారు డెలిగేట్స్‌గా వస్తే సంబంధిత మంత్రిని కానీ, ముఖ్యమంత్రిగారిని కానీ కలుసుకోవచ్చు. స్టేషన్‌కు రాగానే అరెస్టు చేశారనేది అవాస్తవం.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మీ మిత్రపక్షాలే చెబుతున్నారు. మేము చెబుతున్నాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- వారు నా దృష్టికి తెచ్చారు. కాబట్టి ఉన్నతాధికారులతో మాట్లాడుతాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- కడప నుండి పొట్ట చేతబట్టుకొని వాళ్ళు వస్తే, సానుభూతితో వినకుండా వాళ్ళను బయటే అరెస్టు చేయడం ఏమిటి? ఇదేమి ప్రభుత్వం సార్?

10.30 ఉ.

(అంతరాయం)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఇప్పుడు మీరు నా దృష్టికి తీసుకువచ్చారు. దానిమీద తప్పకుండా చర్యలు తీసుకుంటాను, విడుదల చేయిస్తాను. అందులో అనుమానం లేదు.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అరెస్టు అయిన వారిని విడుదల చేయించమని మీరు చెప్పండి సర్.

Mr. Speaker:- I cannot direct him. The Government will look into this.

(తిరిగి అంతరాయం)

(శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి, శ్రీ ఎం. కోదండరెడ్డి స్పీకర్ పోడియం వద్దకు వచ్చిరి)

మీరు మర్నే మాట్లాడండి. It is very bad.

(శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి, శ్రీ ఎం. కోదండరెడ్డి, తిరిగి తమ తమ స్థానాలకు వెళ్ళారు)

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, వారిని రిలీజ్ చేయమనండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అరెస్టు చేసినట్లయితే, వారిని విడుదల చేయడం జరుగుతుంది. మీకు అంతకన్నా ఇంకేం కావాలి?

(అంతరాయం)

(కమ్యూనిస్టు పార్టీకి చెందిన సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలుచున్నారు)

Mr. Speaker:- This is zero hour. It is very bad on your part. He has replied. That is not my job. According to our agreement you have asked that he should be permitted to speak. He has explained. On Monday it is coming.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నేను ఇక్కడే ఉన్నాను, మీరూ ఇక్కడే ఉన్నారు. మీరు ఏమీ చేస్తారంటే, నిముషాల మీద ఏమి చెబుతాను? నేను దానిమీద చర్య తీసుకుంటానని చెప్పాను. ఎందుకు అరెస్టు చేశారో, ఎక్కడ అరెస్టు చేశారో నాకేమి తెలుసు? నేను కూడా కనుక్కోవాలి.

Mr. Speaker:- You should understand the position. This is zero hour. Members are forgetting the Rules and procedure. You cannot demand or compel the Government to answer. You have raised the issue. It has gone to the notice of the Government. On Monday it is again coming. You can discuss it on Monday. Why are you wasting the time of the House?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- విషయం యొక్క ప్రాముఖ్యతను బట్టి మేము అడిగాము. అక్కడ వారికి జీతాలు లేవు. రిప్రజెంటేషను ఇవ్వడానికి వస్తే అరెస్టు చేశారు.

Mr. Speaker:- The Minister has replied. Whatever you want, you want to get it on the spot.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, వారిని అరెస్టు చేశారు. మా కోరిక, వారిని విడుదల చేయమని చెప్పండి. గౌరవనీయ స్పీకరుగారు చెప్పినట్లు మన్డే నాడు చర్చిద్దాము.

Mr. Speaker:- He will look into the matter.

శ్రీ జె· రంగారెడ్డి (మిర్యాలగూడ):– అధ్యక్షా, ఇది వికలాంగులకు సంబంధించిన సమస్య· వికలాంగుల సహకార సంస్థలో సుమారు 700 మంది పనిచేస్తున్నారు· ఈ 700 మందికి గత 5 సంవత్సరాలు నుండి జీతాలు ఇవ్వడంలేదు· ఆ కారణం చేత ఆ వికలాంగులు అంతా పస్తులు ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది· వారు ఈ విషయాన్ని మన ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి 400, 500 మంది ప్రదర్శనగా వచ్చి ఒక మెమోరాండం ఇచ్చారు· వికలాంగుల విషయంలో కూడా ప్రభుత్వానికి సానుభూతి లేకపోతే, వారి పరిస్థితి ఏమి కావాలో అర్థం కావడం లేదు· ఆ 700 మంది వికలాంగులకు ఎన్ని రోజులలో జీతాలు ఇప్పిస్తారో చెప్పాలని తమ ద్వారా కోరుతున్నాను·

శ్రీ జి· నగేష్:– వికలాంగుల కార్పొరేషన్‌లో పనిచేసే ఉద్యోగస్తులకు దాదాపుగా 4 నెలల నుంచి జీతభత్యాలు రానటువంటి విషయం వాస్తవమే· ప్రభుత్వానికి వికలాంగులపై ఎటువంటి తేలిక భావమూ లేదు· కాని వికలాంగుల సహకార సంస్థలో కొందరు మాత్రమే వికలాంగ ఉద్యోగస్తులున్నారు· మిగతా వారు నార్మల్ వ్యక్తులే· వీరికి సంబంధించిన జీత భత్యాలను తొందరలో ఇప్పించే ఏర్పాటు చేస్తాను·

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– జీరో అవర్‌లో అడిగే హక్కు ఉంది కాని; డిమాండు చేసే హక్కు లేదు· మీకు అదర్ ఫోరమ్స్ ఉన్నాయి· మీరు నోటీసులు ఇవ్వవచ్చు·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– అధ్యక్షా, ఇది రెవిన్యూ మినిస్టర్‌గారికి సంబంధించినది· రంగారెడ్డిజిల్లా, రాజేందర్ నగర్ మండలంలో, చింతల్‌మెట్టలో, సర్వే నెం· 36లో 44 ఎకరాల 2 కుంటల భూమి ఉంది· ఒక ప్రైవేటు వ్యక్తి కొన్ని రోజుల క్రితం 6 ఎకరాల భూమిని కబ్జా చేసుకోగా, కోర్టు కేసు నడుస్తోంది· మిగిలిన 38 ఎకరాల 2 కుంటల భూమి రికార్డులలో ఉన్నప్పటికీ, కొంతమంది దొంగ డాక్యుమెంట్లను సృష్టించుకుని అక్కడ అప్పటికే పేదలకు 300 ఇళ్ళు నిర్మించి ఇవ్వగా, మా దగ్గర డాక్యుమెంట్లున్నాయని చెప్పి, వారిని వెళ్ళగొట్టి, యుద్ధప్రాతిపదికన రాళ్ళను, మట్టిని తొలగిస్తూ, వర్క్ చేయిస్తున్నారు· ఈ భూమి విషయంలో ఇంకా తగాదాలు వచ్చాయి· ఎన్నో హత్యలు జరిగాయి· ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు· 36 సర్వే నెం· ప్రక్కనే ఉన్న 37వ సర్వే నెం·లో ఒక ప్రైవేటు వ్యక్తి 4 ఎకరాల భూమిని తీసుకుని, 6 ఎకరాలు 36వ సర్వే నెం·లో కబ్జా చేయడం జరిగింది· ఈ విషయం రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా, స్థానికంగా ఉండే పోలీసులు, రెవిన్యూ వారు, భూ ఆక్రమణదారులతో కుమ్మక్కయిపోయి బీభత్సం సృష్టిస్తున్నారు· ఘర్షణలు జరిగాయి· ఒకరిద్దరు చనిపోవడం జరిగింది· అది కొన్ని కోట్ల రూపాయల భూమి· ఈ 36వ సర్వే నెంబరులో, చింతల్‌మెట్ట వద్ద గల భూమిని ప్రభుత్వం వెంటనే స్వాధీన పరచుకోవాలి· పేదలకు రక్షణ కల్పించాలి· భూఆక్రమణదారులను శిక్షించాలి· నిన్న కూడా ముఖ్య మంత్రిగారు మాట్లాడుతూ, ఇటువంటివి ఏమైనా ఉంటే వారి దృష్టికి తీసుకురమ్మన్నారు· మీ దృష్టికి తీసుకువస్తున్నాను· ఈనాడు పత్రికలో పెద్ద పెద్ద అక్షరాలతో వచ్చింది·

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- గౌరవ శాసనసభ్యులు శ్రీ బాల్‌రెడ్డిగారు సభ దృష్టికి తీసుకు వచ్చిన చింతల్‌మెట్టు వద్ద సర్వే నెం. 36లో గల భూమి విషయమై వెంటనే యాక్షన్ తీసుకుంటాను. వారి దగ్గర ఫర్దర్ ఇన్‌ఫర్మేషన్ ఉంటే నాకు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను, తప్పకుండా చర్య తీసుకుంటాను.

شری محمد امان اللہ خان : ۔ چندرائن گٹہ کے اندر بندل گوڑہ ایک علاقہ ہے جہاں پر غریب لوگ زمینات خرید کر مکانات بنالیئے ہیں۔ وہاں پر لینڈ گرابر ان غریب لوگوں کو یہ زمینات فروخت کئے ہیں ان غریب لوگوں کو نہیں معلوم تھا کہ یہ زمین سیلنگ کے اندر ہے ۔ یہ لینڈ گرابران معصوم غریب لوگوں کو دھوکہ دیکر زمینات کو فروخت کرکے ہزارہا روپیئے کمالیئے ہیں ۔ اب لینڈ سیلنگ آفس سے ان لوگوں کو نوٹس آرہے ہیں۔ یہاں کے لوگ بہت ہی پریشان ہیں۔ ان لوگوں سے کہا جارہا ہے کہ یہ زمینات آپ لوگ ۶۰۰ روپیہ فی گز کے حساب سے خریدنا پڑیگا۔ یہ لوگ بہت ہی غریب ہیں۔ پہلے ہی یہ لوگ روپیہ دیکر خریدے ہیں پھر کہاں سے یہ روپیہ دے سکتے ہیں ۔ اس تعلق سے میں نے پہلے بھی حکومت کے علم میں لایا تھا۔ لیکن اس پر کوئی عمل نہیں ہوا ۔ میں پھر حکومت سے مطالبہ کرتا ہوں کہ یہاں کے ان غریب لوگوں کو وہی زمینات جو ان لوگوں کے قبضہ میں ہے ان ہی لوگوں کو وہی زمینات کے پٹے دے دیں یہ شہر حیدرآباد میں ایک ریاکٹ چل رہا ہے یہ لینڈ گرابر غریب عوام کو دھوکہ دیکر پیسے کما رہے ہیں ۔ ان لوگوں کے خلاف فوری لینڈ گرابنگ کیس بک کرنا چاہیئے۔

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు బండ్లగుడాలో భూ ఆక్రమణ గురించి చెప్పారు. ఆ భూమి కూడా పేద ప్రజల ఆక్రమణలో ఉందని ఉన్నారు. రూల్స్ ప్రకారం తగిన చర్యలు తీసుకొంటామని తెలియజేస్తున్నాను.

10.40 ఉ. Sri Asaduddin Owaisi (Charminar):- Speaker Sir, this issue pertains to the Hon'ble Minister for Home. This is regarding promotions of S.Is of two batches, 1983 and 1985. When Sri Bhaskara Rao, was the Commissioner of Police, he had prepared a list of 55 S.Is which are also cleared by the D.P.C. There are 25 S.Is for promotion of 83 batch. The 1985 batch S.Is said that they have seniority ever 1983 batch. The 1985 batch people have gone and filed a case in A.P. Admiistrative Tribunal whicha has given an interim order. When it come for implementation only the first part of the interim order was implemented and the second order was that a provisional list of seniority should be prepared based

on 3:7 ratio. On 11th of June 1966 the Andhra Pradesh Tribual has given an order. This order has got to be implemeted. The 1985 batch went to Supreme Court and it has been rejected. In the 1983 batch of :S.Is there are lot of people from the minorities. Why the Government is not implementing this? The 'C' list should be prepared ad approved immediately.

Sri A. Madhava Reddy:- Please give me information Definitely I will look into it.

శ్రీ ఆర్· దామోదర్‌రెడ్డి (తుంగతుర్తి):- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో అతి ప్రాచీన మైన, ఎంతో చరిత్రకల ఉస్మానియా యూనివర్సిటీ అంతర్జాతీయ స్థాయిలో ఎంత మంచి పేరు ప్రఖ్యాతులు గాంచింది· కానీ నేడు కొంత మంది బంగారపు బిస్కెట్లు తీసుకొని డాక్టరేట్లు ఇస్తున్నట్లు, మరియు యు·జి·సి· గ్రాంట్లను దుర్వినియోగపరుస్తూ అనేక కుంభకోణాలకు పాల్పడుతున్నట్లు పత్రికలలో వచ్చింది· ఈ విషయమై సి·పి·ఐ· శాసన సభ్యులు శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, తదితరులు ముఖ్యమంత్రిగార్కి వినతిపత్రం కూడా సమర్పించడం జరిగింది· ఈ యూనివర్సిటీలో జరుగుతున్న కుంభకోణాలపై సి·బి· సి·ఐ·డి చే ఎంక్వయిరీ చేయిస్తే నిజానిజాలు బయటకు వస్తాయి· హయ్యర్ ఎడ్యుకేషన్ శాఖ వారిచే ఎంక్వయిరీ చేయిస్తే సరిపోదు· ఈ యూనివర్శిటీలో యు·జి·సి· ద్వారా కౌన్సిల్ ఫర్ సైంటిఫిక్ ఇండస్ట్రియల్ రిసెర్చ్ వారి ద్వారా 5 సంవత్సరాల బయో కెమెస్ట్రి, మైక్రో బయోలజీ, కెమెస్ట్రి బాటనీ మొదలైన కోర్సులకు ప్రాజెక్టులు శాంక్షన్ చేయ బడ్డాయి· బాటనీకి గాను 1988లో ఒక కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగింది· దానిని మూడు ఫేజెస్‌లో ఇప్పటివరకు దాదాపు 80 లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగింది· వాటిని ఇప్పుడు ఉన్న శ్రీ సి· మనోహరాచారి అనే ఆయన మిసప్రాప్రియేట్ చేస్తున్నాడు· ఈ కుంభకోణం వెలికి రావాలంటే తప్పక సి·బి·సి·ఐ·డి వారిచే ఎంక్వయిరీ చేయించాలి· ఆయన చాలా ఇన్‌ఫ్లుయన్స్‌డ్ పర్సన్· డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ చేయిస్తే పూర్తిగా న్యాయం జరుగదు· ఆయన చాలా పదవులు నిర్వర్తిస్తున్నాడు· అవి

1. Principal, Science College, O.U.
2. Treasurer Secretary, A.P. Science Academy.
3. Coordinator A.P. Major project.
4. Convenor, P.G. Admission Committee.
5. Member of Standing Committee.
6. Member of Deans Committee.
7. Chairman Board of Studies.
8. Member of Department Committee.
9. Chairman of Tamarind and Mango trees of the university auction Committee.

10. Chairman green grass Aution Committee. O.U.

అతను ఇన్ఫ్లూయన్స్ కలిగిన వ్యక్తి, కాబట్టి సి.బి.సి.ఐ.డి.చే ఎంక్వయిరీ చేయించమని కోరుతున్నాను. పర్చేజెస్ కూడా ఒక చిన్న షాప్ ద్వారా చేసి, దాదాపు రూ. 50 లక్షల పైన ఎక్విప్‌మెంట్ కొంటున్నారు. ఫాతీమా అనే ఆవిడ దుబాయిలో ఉండి బంగారపు బిస్కెట్లు ఆయనకు ఇచ్చి పి.హెచ్.డి. సంపాదించింది. గ్లాస్ హౌస్ అయిదు లక్షల రూపాయలు పెట్టి కట్టారు. దానిని ఇంతవరకు ఉపయోగించిన పరిస్థితులు లేవు.

మిస్టర్ స్పీకర్:– కానీయండి.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:– సి.బి.సి. ఐ.డి.చే తప్పక ఎంక్వయిరీ చేయించాలని ముఖ్యమంత్రిగారిని అలాగే మంత్రిగారిని కోరుతున్నాను.

Sri Basheeruddin Babukhan:- I have not yet seen the representation. If it comes to me I will take whatever action is necessary. It appears that a preliminary enquiry is required. If further action is necessary we will make further enquiry.

(At this stage Sri R. Damodar Reddy passedon the representation to the Hon'ble Speaker)

శ్రీ సిహెచ్. రామచంద్రారెడ్డి (వాయుల్పాడు):– అధ్యక్షా, గత 15 సంవత్సరాలుగా గ్రామాలలో విలేజ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ పనిచేస్తున్నారు. వారికి జీతాలు ఎలక్ట్రిసిటీ బోర్డు ఇవ్వడం లేదు. సర్పంచుల ద్వారా, గ్రామ పంచాయితీల ద్వారా వారికి నెలకు కేవలం ఆరు వందల రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. ఈ విలేజ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ వీధి దీపాలు పాడైతే బాగుచేస్తున్నారు. కొన్నికొన్ని సందర్భాలలో లైన్స్ చెడిపోయినా వీరే బాగు చేస్తున్నారు. వీరి సర్వీసులను క్రమబద్ధం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎ.పి.ఎస్.ఇ.బి. లో హెల్పర్స్, లైన్ మెన్ తదితర కార్మికులకు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాం అందజేయడం జరుగుతోంది. వారి సర్వీసులను క్రమబద్ధం చేస్తున్నారు. అదేవిధంగా వీరి సర్వీసులు క్రమబద్ధం చేయాలి. ఈ విషయాన్ని గత రెండు శాసనసభలలో జీరో అవర్‌లో ప్రస్తావించినప్పటికి ప్రభుత్వం స్పందించలేదు. ఈసారైనా చేయాలని కోరుతున్నాను. మీరు వీరి సర్వీసులను క్రమబద్ధీకరించినట్లయితే కొన్ని వేల కుటుంబాలకు న్యాయం చేసినట్లు అవుతుంది. విలేజ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్‌కి అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నాను. కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

10·50 ఉ: Mr. Speaker:- Only one person from one Party.

శ్రీ ఎ· మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది మనందరికి తెలిసిన విషయమే· గ్రామ సేవికలన్నవారిని, గ్రామపంచాయితీల నుంచి కొంత, ఎలక్ట్రిసిటీ బోర్డు నుంచి కొంత డబ్బు యిచ్చి గ్రామాలలో ఏమైనా రిపేర్స్ అవీ వస్తే చేయించుకుంటారు· మరి అలాంటి వారిని క్రమబద్ధీకరించమంటే అది సాధ్యం కాదు· అయినప్పటికీ గౌరవ సభ్యులు ఆందోళనను, ఆవేదనను తప్పనిసరిగా ముఖ్యమంత్రి దృష్టికి నేను తీసుకు వెళ్తాను·

## అర్జీల సమర్పణ

Mr. Speaker:- Submission of petitions should not take a long time.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది ఒక దళిత మహిళపై జరుగుతున్న అత్యాచారం గురించి· టి·డి·పి· ప్రభుత్వంలో వున్న నెల్లూరు జిల్లా దగదర్తి మండల అధ్యక్షురాలు ఉసురుపాడు వసంతమ్మకు సంబంధించినది· ఎం·పి·టి·ఓ· గారు మండల అధ్యక్షురాలిని చిత్రహింసలు పెడుతున్నారు· కనీసం ఆమెకు కూర్చునేందుకు కుర్చీని కూడా యివ్వడం లేదు· ఆగష్టు 15వ తేదీన జెండా వందనానికి కూడా ఆహ్వానం పంపలేదు· కులం పేరుతో ఆమెను తిడుతున్నారు····

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- పిటీషను పంపించండి·

(పిటీషను స్పీకరుగారికి అందజేయబడింది·)

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- అధ్యక్షా, శ్రీశైలం ఎడమ కాలువ పథకం గూర్చి కేంద్రం వద్ద ఏమీ పెండింగులో లేదని మొన్న సోమవారం నాడు కేంద్ర జలవనరుల మంత్రి శ్రీ జ్ఞానేశ్వర మిశ్రాగారు లోకసభలో చెప్పినట్లుగా పత్రికలలో వచ్చింది· ఈ విషయంలో క్లియరెన్స్ తెస్తామని మన మంత్రిగారు అంటున్నారు· అసలే మా దగ్గర లేదని వారంటున్నారు· అసలు రాష్ట్ర ప్రభుత్వమే వారికి సమాచారం పంపలేదని వారంటున్నారు· ఇది తీవ్రమైన విషయం· మా జిల్లా ప్రజలందరూ ఆవేదన చెందుతున్నారు, ఆందోళనపడుతున్నారు· మంత్రిగారికి ఈ విషయం తెలియజేయవలసిందిగా కోరుతున్నాను· ఇది స్పెషల్ మెన్షన్ సార్· మంత్రిగారికి ఈ పిటీషనును మీద్వారా పంపు తున్నాను·

(పిటీషను స్పీకరుగారికి అందజేయబడింది)

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, నా జీవితంలో పంపుతున్న తొలి పిటిషనండి. ఇంత వరకూ రిప్రజెంటేషన్స్ తప్ప, పిటిషన్స్ పంపలేదు. రేపు ఏలూరు హైవేపై మన కోస్తా జిల్లాలో రాస్తారోకో చేయడానికి జనాలు నిర్ణయించుకున్నారు. ముఖ్యమంత్రిగారి స్టేట్ మెంట్ చూశాను. అందుకు ఆయన రియాక్టు అవుతామన్నారు. ఎప్పుడూ కూడా రైతులు 50 రూపాయలకు హార్స్ పవర్ యివ్వమని అడగడంలేదు. మనమే, మన రాజకీయ ప్రయోజనాలకోసం, స్వార్థం కోసం యిచ్చాము. వారడిగిందల్లా సరైన పవర్ యివ్వమని. లో ఓల్టేజ్ లేకుండా, రేటు ఎక్కువ చేసినా ఫరవాలేదు అన్నారు. మనం యిప్పటికి కళ్ళు తెరిచాం. రేట్స్ పెంచాం. దీనిని టెంపరరీగా అబేయన్స్‌లో పెట్టి ....

(అంతరాయం)

రైతులను ఆదుకోండి. ఎందుకంటే 1000 రూపాయలు చేపల చెరువుల మీద 250 రూపాయలు వ్యవసాయం మీద వేస్తే విషయం పునరాలోచన చేయండి. రైతుల ఆవేదనను అర్థం చేసుకోండి. వారిని బాధపెట్టకండి. ఈ విషయాలను అశోక్ గజపతిరాజుగారు ముఖ్య మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళవలసిందిగా తమ ద్వారా మనవి చేస్తూ, ఈ పిటిషను పంపుతున్నాను.

(పిటిషను స్పీకరుగారికి అందజేయబడింది)

## రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొని వచ్చిన విషయము:

## మెదక్ జిల్లా, రామచంద్రాపురం, పటాన్ చెరువు మండలాలలోని ప్రభుత్వ భూమిని దురాక్రమణ చేయుట గూర్చి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, మెదక్ జిల్లా రామచంద్రాపురం మండలంలోని కొల్లూరు గ్రామంలో సర్వే నెం. 191లో 100 ఎకరాల భూమి పేదలకు దళితవర్గాలకు చెందిన వారికి యివ్వడం జరిగింది. అయితే చట్ట వ్యతిరేకంగా యిప్పుడు ఆక్రమణ-దారులు దీనిని ఆక్రమించుకున్నారు. ఆక్రమించుకున్న వ్యక్తి శ్రీ వి. నారాయణరావు. అతను ఆ భూమిని ఆక్రమించి ఇండస్ట్రియల్ ఎంప్లాయీస్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ అని బోగస్ పేరు పెట్టడం జరిగింది. దాని విలువ సుమారుగా 20 కోట్ల రూపాయలు వుంటుంది. కనుక ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

పటాన్ చెరువు మండలం, సుల్తాన్‌పూర్ గ్రామంలో సర్వే నెం. 30లో 722 ఎకరాల భూమి, ఇనాము భూమి వుంది. దీనిని సుమారు 60, 70 సంవత్సరాల నుండి పేద బలహీన వర్గాల వారు సేద్యం చేసుకుంటున్నారు. కరీంనగరు నుంచి వచ్చిన నారాయణరావు ప్రభుత్వోద్యోగులను పట్టుకుని, రికార్డులను ఛేంజ్ చేసి తన ఆస్థి కబ్జా చేయబడినట్లుగా చూపించారు. అధికారులు అతనితో కుమ్మక్కయినారు. ఈ పేద, బలహీనవర్గాల వారి వద్ద రైతువారీ పట్టాలు యిచ్చినట్లుగా పట్టాలు వున్నాయి. ఈ భూమి మీద ఆ

ప్రభుత్వోద్యోగులను పట్టుకుని, రికార్డులను ఛేంజ్ చేసి తన ఆస్తి కబ్జా చేయబడినట్లుగా చూపించారు. అధికారులు అతనితో కుమ్మక్కయినారు. ఈ పేద, బలహీనవర్గాల వారి వద్ద రైతువారీ పట్టాలు యిచ్చినట్లుగా పట్టాలు వున్నాయి. ఈ భూమి మీద ఆ నారాయణరావు కేంద్ర ప్రభుత్వం నుండి 160 కోట్ల రూపాయల పరపతి కూడా పొందాడు. మరి యితనేమి చేశాడో? వారు ఎలా యిచ్చారో తెలియడం లేదు. ఐ.ఎం.ఎల్ సీడ్స్ అనే పేరుతో కూడా 160 కోట్ల రూపాయల లోను అతను తీసుకున్నాడు. మరి ఇలాంటి అవకతవకలకు ఎవరు బాధ్యులు? ఎవరతనికి ఎక్కడి నుంచి ఈ లోను యిచ్చారు? ఇనాందారీ రద్దు చట్టం క్రింద సేకరించబడిన భూములకు పట్టాలు యివ్వాల్సి వుండగా యిలా తారుమారు చేశారు.

అదేవిధంగా అమీన్‌పూర్‌లో సర్వే నెం. 990 నుండి 999 వరకు 100 ఎకరాల భూమి వుంది. ఇది పటాన్‌చెరువు మండలంలో వుంది. దీనిని పేద, బలహీనవర్గాల ప్రజలకు యివ్వడం జరిగింది. దీనిని కూడా అతను దొంగపేరు, బోగసు పేరుపెట్టి, ఇండస్ట్రియల్ ఎంప్లాయీస్ హౌస్ బిల్డింగ్స్ పేరిట కాజేశాడు. ఈ భూమి విలువ సుమారు 30 కోట్ల రూపాయలు వుంది. ఇది ప్రభుత్వ భూమిలో వుంది.

అలాగే బలాపూర్ అన్న గ్రామం చారిత్రక ప్రాధాన్యత కలిగిన గ్రామం. ఇది నిజాంకు చెందిన "సర్ఫెకాస్" భూమి. ఇందులో సర్వే నెం. 19 తదితరాలు మొత్తం ప్రభుత్వ భూమి 822 ఎకరాల భూమి. సర్వే నెం. 1, 2, 220లలో 1263 ఎకరాల 21 కుంటల భూమి వుంది. ఇది నిజాం సర్ఫెకాస్‌కు చెందిన భూమి. ఇది పరిశీలించవలసిన అవసరం వున్నది. ఇందులో పేద, బలహీన, హరిజన గిరిజనులు అనాదిగా సేద్యం చేసుకుంటున్నారు. దీనిని కూడా ఆక్రమించారు. మరి అతనిని అడిగే వారు లేరు. ఈ విషయమై గతంలో మాజీ ముఖ్యమంత్రి జనార్ధన్‌రెడ్డిగారికి నేను లెటర్ రాశాను. వెంటనే ఆయన విచారణ కోసం ఆదేశాలు యిచ్చారు. విచారణ జరుగుతున్నది. ఇంకా యిన్నేళ్ళు గడచినా సమస్య పరిష్కారం కావడం లేదు.

అలాగే సర్వే నెం, 155, 156, 157, 160 లకు చెందిన భూమి 44 ఎకరాల 11 కుంటలు వుంది. ఇది చాలా ముఖ్యమయిన భూమి. దీనిని మాజీ ముఖ్యమంత్రిగారి కొడుకు వెళ్ళి ఆక్రమించుకున్నారు. అది నాకు చాలా ఆశ్చర్యంగా వుంది. ప్రసాదరావుగారు ఆక్రమించుకున్నారు. ఆక్రమించుకున్న భూమి చుట్టూ ఫెన్సింగు కూడా వేశారు. కానీ ఈ మధ్య మన జాయింట్ కలెక్టరుగారు, కలెక్టరుగారు, మన ఆర్.డి.ఓ.గారు వెళ్ళి బలవంతాన ప్రజల సహాయంతో ఆ ఫెన్సింగును తీసి వేశారు. వాళ్ళమ్మీద హైకోర్టులో

11.00 ఉ. | డ్యామేజ్ సూట్ వేశారు. ఏమి హక్కుదారులో నాకు అర్థం కావడంలేదు. తెలంగాణా ఈనాం ఎబాలిషన్ యాక్టు క్రింద వాళ్ళకి రైతువారీ పట్టాలు ఇవ్వాలి.

కాబట్టి వెంటనే పట్టాలు ఇవ్వాలి. ఆ భూములను రక్షించవలసిన బాధ్యత ఉన్నది. రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ గ్రామంలోని సర్వే నెం. 323 నుండి 340 వరకు (సర్వే నెంబర్లు 333, 334, 335 మినహా) సుమారు 175 ఎకరాలు భూమి ఉన్నది. అది పేద వాళ్ళు అయిన హరిజనులకు, బలహీనవర్గాలకు ఇచ్చిన భూమి. దానిని శ్రీ వి. నారాయణరావు ఆక్రమించారు. ఆయనపైన ఎన్నో కేసులు ఉన్నాయి, ఆయన చరిత్ర ఇది. పారిశ్రామిక ఉద్యోగుల సహకార గృహ నిర్మాణ సంఘం క్రింద 175 ఎకరాలు ఆక్రమించారు. మరి ప్రభుత్వోద్యోగులు ఏమి చేస్తున్నారు? దానిని ప్లాట్లు వేయడం జరిగింది. ఆ భూమి బిహెచ్ఇఎల్ ప్రక్కగా ఉన్నది. దాని విలువ 50 కోట్ల రూపాయలు ఉంటుంది. వారి మీద ఏమి చర్య తీసుకొంటారో చెప్పవలసిన అవసరం కూడా ఉంది. సుమారు 3 వేల ఎకరాల భూమి, పేద వాళ్ళకు ప్రభుత్వానికి రావలసిన భూమి. ఈ భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొంటే సుమారు 100, 150 కోట్ల రూపాయలు వచ్చే అవకాశం ఉంది. దీని విషయంలో మంత్రిగారు హౌస్ కమిటీకి ఒప్పుకోవాలని మనవి చేస్తున్నాను. ఎవరైతే భూఆక్రమణదారులు ఉన్నారో, వాళ్ళను అరికట్టడానికి ల్యాండు గ్రాబింగ్ కోర్టులో కేసులు వేయవలసిన బాధ్యత ఉన్నది అని నేను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. నిజాయితీగల అధికారులు ఎవరయితే ఉంటారో వాళ్ళు ఇటువంటి గ్రాబింగ్ మొదలు పెట్టిన వెంటనే హైకోర్టుకు పరిగెత్తి వాళ్ళపైన కేసులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. వెంటనే హౌస్ కమిటీకి ఒప్పుకోవాలని కోరుతున్నాను. ల్యాండ్ గ్రాబింగ్ కోర్టులో కేసులు పెట్టాలని, ప్రభుత్వం ఈ కేసుని అడ్వకేట్ జనరల్‌కు అప్పచెప్పాలని కోరుతూ ఈ మూడు కేసులు వేస్తేనే ఈ భూములను రక్షించుకోగల్గుతాము లేకుంటే రక్షించుకోలేమని ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. బోల్లారం భూ ఆక్రమణదారుడిపైన హౌస్ కమిటీ వేశారు. ప్రభుత్వానికి 7 కోట్ల రూపాయలు రావలసియున్నది. మంత్రిగారు ముఖ్యమంత్రిగారితో కలిసి మాట్లాడి జి.ఓ.జారీ చేసి 7 కోట్ల రూపాయలు రాబట్టుకొనేందుకు ప్రయత్నం చేయాలి. అందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (నల్గొండ) :– అధ్యక్షా, మెదక్ జిల్లాలోని రామచంద్రాపురం, పటాన్‌చెరువు మండలాల పరిధిలోని ప్రభుత్వ భూములు సర్ఫేకాస్, గ్యారాను భూములు మొత్తం 5 గ్రామాలకు సంబంధించి 2428 ఎకరాల భూమిని చట్ట వ్యతిరేకంగా శ్రీ వి. నారాయణరావు అనే అతను పారిశ్రామిక ఉద్యోగుల సహకార గృహనిర్మాణ సంఘంలను ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేశారు. దీంట్లో 1777 ఎకరాల భూమిలో కొల్లూర్ గ్రామంలో 100 ఎకరాల భూమి పేద వర్గాలకు పంచినట్లు చెప్పారు. దాన్ని శ్రీ నారాయణరావు కొంటే, ప్రభుత్వ దృష్టికి వచ్చిన తరువాత దానిని రద్దు పరచి తిరిగి పేదలకు పంచుతామని చెప్పారు ఆ స్థలం ఇళ్ళ స్థలాలకు ఉపయోగపడే విధంగా ఉన్నదా? ఇళ్ళ స్థలాలకు కాకుంటే వ్యవసాయానికి పంచుతారా లేదా అనేది ఒక

విషయం. సుల్తాన్‌పూర్ గ్రామంలోని 720 ఎకరాల భూమి ప్రభుత్వం భూమి అన్నారు. దాంట్లో 240 ఎకరాలు వ్యవసాయయోగ్యమైన భూమి అని చెప్పారు. పేదలకు పట్టాలు ఇస్తే దానిని కొన్నట్టు ఈ రిపోర్టులో ఇవ్వడం జరిగింది. మిగిలిన 520 ఎకరాల భూమి అంతా గుట్టలు, రాళ్ళతోను ఉన్నదని చెప్పారు. అది కూడా కొంత ఉపయోగపడే విధంగా ఉన్నది. దానిని ఏమి చేస్తున్నారో దీంట్లో పేర్కొనలేదు. అమీన్‌పూర్ గ్రామంలో 170 ఎకరాల ప్రభుత్వ గ్వైరాన్ భూమి వారు పట్టాలు ఇచ్చారు. దానిని శ్రీ నారాయణరావు అక్రమంగా కొనుగోలు చేసి హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేస్తూ ఉన్నారు. దానిని రద్దు పరచమని ప్రజలు కోరితే దాని మీద శ్రీ పి. నారాయణరావు హైకోర్టుకు వెళ్ళారు. ఐలాపూర్ గ్రామంలో 1263 ఎకరాల భూమి ఉంటే దాంట్లో 1092 ఎకరాలు శ్రీ పి. నారాయణ రావు అనే అతను కొనుగోలు చేశారు. మిగిలిన భూమి ఏమైనది ఏమిటి అనేది ఈ రిపోర్టులో పేర్కొనలేదు. సర్‌ఫెకాస్ భూమిలో 200 ఎకరాల పిల్లర ఉన్నది. అది ఖాళీగా ఉన్నదా? దానిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటుందా, ఏమి చేస్తుంది అనేది పేర్కొనలేదు. అదేవిధంగా తెల్లాపూర్ గ్రామంలో 175 ఎకరాలు గ్వైరాను భూమి ఉన్నది. శ్రీ పి. నారాయణరావు అక్రమ పద్ధతులలో ఆక్రమణ చేశారు. వీటి అన్నిటిలో ప్రతి దానికి
11.10 హైకోర్టుకి వెళ్ళడం అతను స్టే పొందడంతో ప్రభుత్వ చర్యలను నిరోధించడం
ఉ. కోసం ప్రయత్నం చేస్తున్నాడు. ఈ ఐలాపురం గ్రామములో అక్కడ పేద వర్గాల స్వాధీనము చేసుకొన్నటువంటి, వారి కబ్జాలో ఉన్నటువంటి దానిని, వారిని కాదని చెప్పి పట్టాదారు పేరు మీద అప్పటి ఆర్.డి.వో. రిపోర్టు చేశారు. ఆ ఆర్.డి.వో. మీద ఇంతవరకు ఏ చర్యా తీసుకోలేదు. ఇట్లా ప్రభుత్వ భూమి, వందల కోట్ల విలువైన భూమి అన్యాక్రాంతము చేస్తూ ఉంటే ఇది ఏ రకంగాను మనము సహించవలసిన అవసరం లేదు. ఏదైతే పేద ప్రజలకు పంచాలని అనుకుంటున్నామో ఆ పేదల పేరిట ధనవంతులు, భూబకాసురులు ఇలాంటి ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్నారు. దీని విలువ సుమారు రూ. 300 కోట్లు ఉంటుంది. ఇలాంటి భూముల విషయములో తగు చర్యలు తీసుకొని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని సరయిన విధంగా ప్రజలకు అందరికి ఉపయోగపడే విధంగా చూడవలసిన అవసరం ఉంది. మరి కోర్టు అనగానే ప్రభుత్వం వైపు నుంచి సరయిన విధంగా అడ్వకేట్ జనరల్ వెళ్లి కోర్టులో సమస్యలు, వ్యాజ్యాలు పరిష్కారం చేసి ప్రభుత్వం ఈ భూములను స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మరి దాని ప్రక్కన కూకట్‌పల్లి ఉంది. అక్కడ పాల నరసింహారెడ్డి, పాల ప్రతాపరెడ్డి అనే వారు 400 ఎకరాల భూమిని అర్బన్ సీలింగ్ ఏక్ట్ క్రింద డిక్లరేషన్ ఇవ్వకుండా ఆక్రమించుకుంటున్నారు. దాని విషయములో కూడా మేము దరఖాస్తు పెట్టాము. అయినా ఇప్పటివరకు ఏమీ చర్య తీసుకోలేదు. అక్కడ కూకట్ పల్లిలలో భాగ్యనగర్ సొసైటీ ఒకటి ఉంది. దానిలో రికార్డ్సు టాంపర్ చేశారు. దాని మీద చర్య తీసుకోండని మేము దరఖాస్తు పెడితే చర్య లేదు. విలువైన వందల కోట్ల రూపాయల భూములు ఇలా ఆక్రమణలలో ఉండడం సరయినది కాదు. ప్రభుత్వం దీని యెడల

స్పష్టమైన వైఖరిని తీసుకొని ఇలాంటివి స్వాధీనం చూసుకోవడం ద్వారా పేద ప్రజలకు ఉప యోగపడేటట్లు చూడాలి. మన దగ్గర ఆర్థిక పరిస్థితి బాగా లేదంటున్నాము. ఇలాంటి ప్రభుత్వ భూములను ఆదాయం కోసం గాని లేక పట్టాలను ఇచ్చే విధానం కొనసాగించ డానికి తగు విధంగా చర్యలు తసేఉకోవాలిన ఈ ససందర్భముగా మనవిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– నేను బి.ఎ.సి.ఇ వెళ్ళబోతున్నాను. నేను ఇందులో వివరాలలోకి పోను. మొత్తం ఈ భూమి నాలుగు మండలాలో 5, 6 గ్రామాలలో చుట్టూ తిరిగింది. మీరు ఇచ్చిన వివరాలు చాలా సస్పష్టముగా ఉన్నాయి. మీరు ఇచ్చిన వివరాల ప్రకారం 3067 ఎకరాల భూమి 4 మండలాలలో, 5, 6 గ్రామాల చుట్టూ ఒకే కుటుంబము తిరిగింది. భూబకాసురులు ఏ రకంగా ప్రభుత్వ భూములను, ఇంకా పేదలకు చెందిన భూములను క్నైంకర్యము చేస్తున్నారో గమనములోకి తీసుకొని తగు చర్యలు తీసుకోవాలి. మేము అనాడే చెప్పాము. మొత్తం ఈ ఒక్క హైదరాబాదులోనే వెయ్యి కోట్ల రూపాయల భూమి దొరుకుతుంది. మీరు దయచేసి హౌవుస్ కమిటీ చేత విచారణ జరిపించాలని మనవి చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

డాక్టర్ ఎ. చంద్రశేఖర్ (వికారాబాద్):– ఈ రోజు మెదక్ జిల్లాలో పటాన్‌చెరు, రామచంద్రాపురం మండలాలలో ఉన్న ఈ ప్రభుత్వ భూములను అన్యాక్రాంతముగా ఈ భూబకాసురులు ఎవరైతే కబ్జా చేసుకుంటున్నారో ఆ విషయం స్పష్టముగా పెద్దలు విఠల్ రెడ్డిగారు చెప్పడం జరిగింది. వారు పాయింట్ అవుట్ చేయనిది ఒకటి కొల్లూరు గ్రామం, రామచంద్రాపురం మండలములో 44 ఎకరాల భూమిని హరిజనుల కొరకు ఎస్సైన్ చేసిన భూమి, 1995లో ఎస్సైన్‌మెంటు లాండ్‌ను భూబకాసురులు క్లైనుక్కొని ఈ ఎస్సైన్‌మెంటు లాండ్‌ను ఇండస్ట్రీస్ ఎంప్లాయీస్ కోపరేటివ్ సొస్ైటీ అని చెప్పేసి ఒక బోగస్ సొస్ైటీ ఫారమ్ చేసి వారు ప్లాట్స్ చేసి అమ్ముకుంటున్నారు. హరిజనులకు ఎవరికి అయితే ఎస్సైన్‌మెంటు చేశారో ఈ 44 ఎకరాల భూమిని మా ప్రభుత్వం పోయినసారి తీసుకోవడం జరిగింది. అయితే ప్రభుత్వం తీసుకున్నా కాని ఇప్పటివరకు అస్సైన్‌మెంట్ సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదు. ఈ ఇస్యూలో ఆ హరిజనులకు ఆ భూములను మరల ఎస్సైన్ చేయ వలసిందిగా రెవెన్యూ మంత్రిగారిని కోరుతున్నాను. రంగారెడ్డి జిల్లాలో దుండిగల్ దగ్గర నారెగూడెం గ్రామములో 300 ఎకరాల భూమిని ఒక పోలీసు ఆఫీసరు తీసుకొని వారి బంధువుల పేరుతో, బినామీ పేరులతో ఆయన కబ్జా చేసుకున్న పరిస్థితులలో హౌవుస్ కమిటీని కూడా పోయినసారి వేయడం జరిగింది. హౌవుస్ కమిటీ పోయినా అక్కడ రికార్డు పూర్తిగా గల్లంతు చేశారు. దయచేసి రెవెన్యూ మంత్రిగారు ఈ రికార్డులు స్పష్టముగా తెప్పించి ఆ ఆఫీసరు ఎంత పెద్ద వారు అయినా సరే దానిని ప్రభుత్వం తీసుకొని పేదలకు పంచాలని రెవెన్యూ మంత్రిగారిని నేను కోరుతున్నాను. అదేవిధంగా నరసింహారెడ్డిగారు చెప్పినట్లు కూకట్‌పల్లిలో 400 ఎకరాల సీలింగ్ భూమిని, గవర్నమెంటు సీలింగ్ భూమి అని

డిక్లేర్ చేసినా సరే పాల నరసింహారెడ్డి, పాల ప్రతాపరెడ్డి అనే వారి కబ్జాలో 100 ఎకరాల భూమి కుల్లాగ ఉంది. కాబట్టి దయచేసి వెంటనే ఆ భూమిని ప్రభుత్వం తీసుకొని దానిని కూడా పేద ప్రజలకు పంచిపెట్టాలి కోరుతున్నాను. ఇది ఇంచుమించు రూ. 100 కోట్ల వర్త్ చేసే భూమి. ఈ భూమిని ప్రభుత్వం కొరకు లేకపోతే పేదలకు ఇళ్ళపట్టాలుగా పంచాలని మంత్రిగారిని కోరుకుంటున్నాను. మా రంగారెడ్డి జిల్లాలో బోర్డర్స్ మీద చాలావరకు ఈ రోజు భూములను అన్నిటిని ఈ భూబకాసురులు కబ్జాలు చేసుకున్న పరిస్థితులలో రెవెన్యూ మంత్రిగారు విచారణ తరువాత రెండు మూడు స్పాట్స్‌లో ప్రభుత్వం వాపసు తీసుకుంది. దానిని వెంటనే పేద ప్రజలకు పంచి పెట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. సదాశివరెడ్డి (సంగారెడ్డి):– గౌరవసభాధ్యక్షులు, సంగారెడ్డి నియోజకవర్గంలో ఏదయితే ఇంతవరకు పటన్‌చెరు, రామచంద్రపురంలలో ఉన్నటువంటి భూముల విషయములో, భూఆక్రమణ విషయములో చెప్పినటువంటి విషయం, ఐలాపూర్ గ్రామములో సుమారు 1263 ఎకరాల విషయం వాస్తవం. ఇది సుమారు 15, 20 సంవత్సరాల నుంచి జరుగుతున్నటువంటి తగాదా. అప్పట్లో జాగీర్‌దారులు మేమే పట్టాదారులమనే ఉద్దేశముతో మరి అక్కడ చాలా కాలం నుంచి పేద రైతుల కబ్జాలో ఉండే వారిని వెకేట్ చేసే ప్రయత్నాలు చేశారు 15 సంవత్సరాలకు పూర్వం. అప్పట్లో నేను సర్‌పంచ్‌గా ఉండి వారికి బాగా తోడ్పడి ఆ కబ్జాలు అట్లాగే ఉంచడం జరిగింది. ఆ తరువాత వారు మళ్ళీ దానిని తీసుకోవాలని ప్రయత్నం చేశారు. ఆ తరువాత వేరే వేరే వాళ్ళు కొంతమంది అక్కడ కొనడం జరిగింది. దానిలో ఎన్నో చేతులు మారాయి. హైదరాబాదులో ఉన్నటువంటి ఇంకా కొంతమంది బలరామరాజు, చాలా మంది దానిలో ప్రవేశించారు, దానిలో మర్డర్స్ కూడా జరిగాయి. కాని మొత్తానికి భూమి మీద ఉన్నటువంటి వారినే అక్కడ ఉంచడం జరిగింది. మరి గత ప్రభుత్వం ఈ భూమి విషయములో సరయినటువంటి చర్య తీసుకోలేదు. కాని మన తెలుగుదేశం ప్రభుత్వములో గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు ఈ మధ్యనే జిల్లా కలక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్.డి.వో. గార్లు చాలా సమర్థవంతముగా ఎక్కడెక్కడ ఆక్రమణలు చేశారో అక్కడికి ప్రత్యక్షంగా వెళ్ళి గ్రామస్థుల సహకారముతో, మా సహకారములో అక్కడ ఉన్న రాళ్ళను తొలగించి, ఫెన్సింగ్‌లను తీసేసి వారి స్వాధీనములోకి తీసుకోవడం జరిగింది. అదేవిధంగా అమీన్‌పూర్, తెల్లాపూర్, సుల్తాన్‌పూర్ భూములు అన్నిటిలో కూడా జిల్లా కలక్టర్, జాయింట్ కలక్టర్, ఆర్.డి.వో. గార్లు ఎంతో సమర్థవంతముగా మన గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు మొత్తం భూములు అన్నీ జిల్లా కలక్టర్‌గారి ఆధీనంలోకి తీసుకోబడ్డాయి. అవి తప్పకుండా పేదలకు పంచాలని ఇప్పుడు ఒక నిర్దిష్టమైన చర్య అక్కడ జరుగుతూ ఉన్నది. అయినా అక్కడ గతములో ఉన్నటువంటి ఆక్రమణదారులు మరి హైకోర్టుకి వెళ్ళడం కొంత హైకోర్టులో పెండింగులో ఉన్నాయి. మొత్తం భూములలో మాత్రం ఎవరిని ఎంక్రోచ్ కాకుండా దానిలో

కబ్జాలు కాకుండా జిల్లా కలక్టర్, జాయింట్ కలెక్టర్ బాగా పకడ్బందీగా వేయడం అనేది జరుగుతూ ఉంది. బహుశా తొందరలో తేలిపోవచ్చు. అందులో గౌరవ రెవెన్యూ శాఖామాత్యులు పకడ్బందీగా జిల్లా కలెక్టర్‌గారికి, జాయింట్ కలెక్టర్‌గారికి ఆదేశాలు ఇచ్చి ఈ మధ్యనే సర్వేలు కూడా చేయించడం జరిగింది, మొత్తం ప్రభుత్వ అధీనములో ఉంది. నేను అక్కడి శాసనసభ్యుడిగా నాకు కూడా పేద వారికే ఇప్పించాలనే తపన కూడా ఉంది. తప్పకుండా ఆ చర్య సమర్థవంతముగా జరుగుతుంది.

11.20 ఉ. Sri K.R. Suresh Reddy:- Mr. Deputy Speaker, Sir, regarding this illegal occupation of Government land to an extent of three thousand and odd acres in four mandals it clearly indicates that during the period of time very systematically certain land grabbers have been exploiting the lacunse of the existing law and grabbing the land. What the Government has to see in this regard is primarly, the land assigned particularly to the weaker sections viz., S.Cs and S.Ts is not being developed. I would like to make it clear that after assigning the land developmental activities have not been taken up which eventually leads to the escalation of the prices. The big men coming from somewhere else are purchasing the lands. Hence, the Government should take up a periodical review of the lands that are assigned to the S.Cs and S.Ts and the developmental activities also.

Of late, due to rapid industrialisation which is being taking place in and around the Twin Cities we have these industrial houses venturing into rural areas. They are buying big plots ranging from 400 to 500 acres of land and are developing the industrial houses. Probably, the industrialists are not aware of the details of the lands but because of the land grabbers they are purchasing the lands.

As the Hon'ble Members have rightly expressed, from our Party also, we request the Government to constitute

an enquiry into the matter and place whatever material they gather on the table of the House.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది మూడు మండలాలలోని భూములకు సంబంధించిన సమస్య, రామచంద్రాపురం, పటాన్‌చెరువు, అలాగే మెదక్ జిల్లాలోని మరో మండలంలో మొత్తం 3298 ఎకరాల 21 సెంట్ల ప్రభుత్వ భూములు ఉంటే నారాయణ రావుగారు ఎంప్లాయీస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వెరిటి ఈ పోరంబోకు భూముల్ని, గైరాన్ భూముల్ని 1980 నుంచి కబ్జాచేస్తూ పేద కార్మికులకు, ఉద్యోగులకు మోసం చేస్తూ అమ్ముతున్నా కూడా ఇప్పటివరకూ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. అతను ఏ ప్రభుత్వంవస్తే ఆ నాయకుల ప్రాపకాన్ని సంపాదించుకొని రెవెన్యూ అధికారులతో కుమ్మక్కయి ప్రభుత్వ భూముల్ని, ఇనాం భూముల్ని, సర్ఫెకాస్ భూముల్ని మొత్తం 3298 ఎకరాల భూముల్ని స్వాహాచేశారంటే ఇదివరకే ప్రభుత్వం భూ ఆక్రమణ చట్టం క్రింద చర్య తీసుకోవలసి వుండేది. కాని ఇప్పటివరకూ ప్రభుత్వం ల్యాండ్ గ్రాబింగ్ చట్టం క్రింద కేసులు పెట్టి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ల్యాండ్ గ్రాబింగ్ క్రింద వారిని బుక్ చేయవలసివుండింది. 3 వేల పై చిలుకు ఎకరాలలో దాదాపు సగం భూమిని ప్రభుత్వం స్వాధీనంచేసుకొంటుందని ఈ రిపోర్టులో స్పష్టంగా చెపుతున్నారు. అలాంటి భూములలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు, వ్యవసాయ భూముల పట్టాలు ఇస్తామని చెపుతున్నా, అలాగే ఫ్రీడం ఫైటర్స్‌కు ఇస్తామని చెపుతున్నా ఇంతవరకూ కేవలం చెప్పడం మాత్రమే జరుగుతోంది తప్పిస్తే ఇప్పటివరకూ పేదలకు పట్టాలు ఇవ్వడం జరగ లేదు. ఈ భూ ఆక్రమణదారులు కేసులు పెట్టి తమను రక్షించుకొంటున్నారు, కాని ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్‌గానీ, లీగల్ అడ్వయిజర్స్ గానీ కోర్టులకు వెళ్లకుండా జాప్యం చేయడం వల్ల 1980 నుంచి ఇప్పటివరకూ కేవలం కాలయాపన మాత్రమే జరుగుతోందని మనవిచేస్తున్నాను. ఇంత జాప్యం జరుగుతున్నా స్టాండింగ్ కౌన్సిల్ ఎందుకు పనిచేయడం లేదని అడుగుతున్నాను. అసలు అక్కడ వున్న అవినీతిపరులైన అధికారులను ట్రాన్స్‌ఫర్ చేస్తే అక్కడ నిజానిజాలు ఏమిటన్నది నిర్ధారణ చేయడానికి మనకు అవకాశం దొరుకుతుంది. అవినీతిపరులైన అధికారులు, రాజకీయ నాయకుల ప్రాపకం వల్ల ఈ రకంగా జరుగుతుంటే, 15, 16 సంవత్సరాలనుంచి కూడా ప్రభుత్వం తరఫున ఏ రకమైన చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. గతంలో దీనిపై విచారణ జరపడానికి పెద్దలు విఠల్‌రెడ్డిగారు సభా సంఘాన్ని వేయమని డిమాండ్ చేసినా సభా సంఘాన్ని వేయలేదు. కాబట్టి ఇప్పటికైనా సభా సంఘాన్ని నియమించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ భూముల్ని ప్రభుత్వం స్వాధీనపరచుకొని భూమిలేని పేదవారికి, ఫ్రీడం ఫైటర్స్‌కు ఇచ్చినట్లయితే వారికి నిజమైన సేవచేసినవారు ఔతారని మనవిచేస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, మన సభలో భూఆక్రమణ బకాసురుల గురించి దఫదఫాలుగా ప్రస్తావన వస్తున్నది. ఇదివరలో భూమికి సంబంధించిన సమస్యల

 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొని వచ్చిన విషయము : మెదక్ జిల్లా, రామచంద్రాపురం, పటాన్ చెరువు మండలాల లోని ప్రభుత్వ భూమిని దురాక్రమణ చేయుట గూర్చి.

పరిష్కారానికి రెండు సభా సంఘాలను నియమించడం జరిగింది. ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకోవాలంటే వారు కోర్టులకు వెడుతున్నారు. మనిషికి నూరేళ్ళ వయస్సైతే వ్యాజ్యానికి వెయ్యేళ్ళ వయసు, కాబట్టి ఈ సమస్యలు కోర్టుల ద్వారా పరిష్కారం కాదు, అది కాని పని. నారాయణరావు ఎవరు? ఈ మహానుభావుడు అక్కడ ప్రవేశించి సొసైటీ పేరిట వరుసపెట్టి భూములను కబ్జా చేస్తున్నారు. అందువల్ల ఇలాంటివారిపై క్రిమినల్ చర్యలు తీసుకొనే అవకాశం ఉందో లేదో ఆలోచించాలి. ఇలాంటి వాళ్ళను జైలులో పెట్టడానికి క్రిమినల్ కేసులు పెట్టాలి. ఇక రెండవది ఏమిటంటే హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాలలో చాలా విలువైన భూములు ఉన్నాయి. ప్రభుత్వం వైట్ పేపర్ పెట్టినప్పుడు మేం ఇచ్చిన సలహా ఏమిటంటే అయ్యా, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలలో కోట్లాది రూపాయలు నిలువచేసే ప్రభుత్వ భూములు ఉన్నాయి, వాటిని భూకామందులు కబ్జా చేశారు. వారిని తొలగించే మార్గం ఆలోచించి ప్రభుత్వం ఆ భూములను అప్పగింం చేయాలి, లేదా పేదవాళ్ళకు, వ్యవసాయ భూమిలేని పేదలకు ఇవ్వాలని అన్నాం. మీరు పేదవాళ్ళకు ఇచ్చినప్పటికీ తిరిగి భూస్వాములు ఆ భూములను స్వాధీనం చేసుకొంటుంటే సమస్య పరిష్కారం కాదు, కాబట్టి అలా జరగకుండా చూడడానికి, ప్రత్యేకంగా ఈ పనులు చేయడానికి ప్రభుత్వంలోనే ఒక శాఖ ఉండాలి, అలాగే ఒక లీగల్ సెల్‌ను ఏర్పాటుచేసి ఇలాంటి కేసులు హైకోర్టుకు పోకుండా చేయాలని అన్నాం. ఎందుకంటే ప్రతి విషయం లోనూ కోర్టుకు పోవడంతో కాలయాపన జరుగుతోంది తప్ప పనులు కావడం లేదు. కాబట్టి ఇలాంటి కేసులలో కోర్టులకు వెళ్ళే అవకాశం లేకుండా ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక డిపార్టుమెంట్‌ను ఏర్పాటుచేసినట్లయితే ఈ సమస్య పరిష్కారమవుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. రామస్వామి (మహరాజ్‌గంజ్):- అధ్యక్షా, నేనొక సలహా ఇస్తాను. ఇలాంటి పనులు జరుగుతుంటే గ్రామ సర్పంచు మొదలుకొని కలక్టర్ ఆఫీసుదాకా వున్న యంత్రాంగంలోని అందరికీ తెలుస్తుంది. వారి సహకారంతోనే ఇలాంటి పనులు జరుగు తున్నాయి. అందువల్ల క్రింది లెవల్‌నుంచి కలక్టరు ఆఫీసుదాకా ఇందులో ఎవరెవరి ప్రమేయం ఉందో వారిపై ఏం చర్య తీసుకొన్నారని అడుగుతున్నాను. ఇప్పటివరకు చర్య తీసుకోకపోతే ఈ విషయాన్ని ఇక్కడ ప్రస్తావించాం కాబట్టి ఇప్పటికైనా వెంటనే చర్య తీసుకొంటారా అని అడుగుతున్నాను.

11.30 ఉ. శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ....

1. 1980వ సంవత్సరంలో, మెదక్ జిల్లాలోని రామచంద్రాపురం, పటాన్‌చెరు మండలాల్లోగల కొల్లూర్, అమీన్‌పూర్, సుల్తాన్‌పూర్, తెల్లాపూర్ అనే నాలుగు

గ్రామాలలోవున్నసుమారు 440 ఎకరాల ప్రభుత్వ భూమిని, 500 ఎకరాల ఇనాం భూమిని పారిశ్రామిక ఉద్యోగుల సహకార గృహనిర్మాణ సంఘం అధ్యక్షుడు, శ్రీ వి· నారాయణ రావు అక్రమంగా కొనుగోలు చేశారు·

2· గ్రామంవారీగా ఈ కేసుల చరిత్ర, ప్రస్తుత దశ ఈ క్రింది విధంగా వున్నాయి:–

(1) కొల్లూర్ గ్రామం:

రామచంద్రాపురం మండలం, కొల్లూర్ గ్రామంలోని సర్వే నెం· 191 లో గల 100 ఎకరాల ప్రభుత్వ భూమిని, భూములులేని వ్యవసాయ పేదల పేరిట కేటాయించడం జరిగింది· పటాన్‌చెరులోని బండ్లగూడలో పారిశ్రామిక ఉద్యోగుల సహకార గృహనిర్మాణ సంఘం అధ్యక్షుడు శ్రీ వి· నారాయణరావు ఈ భూమిని అసలు కేటాయింపుదారుల నుండి కొనుగోలు చేశారు· 1977, ఆంధ్రప్రదేశ్ కేటాయింపు భూముల (బదిలీల నిషేధం) చట్టంలోని నిబంధన క్రింద ప్రభుత్వం 1996, మార్చిలో ఈ భూములను తిరిగి స్వాధీనం చేసుకొనింది· భూములులేని పేదలకు పట్టాలను జారీ చేయడానికి, స్వాతంత్ర్య సమర యోధులకు కేటాయించడానికి చర్యలను తీసుకోవడమవుతున్నది·

(2) సుల్తాన్‌పూర్ గ్రామం:

పటాన్‌చెరు మండలం, సుల్తాన్‌పూర్ గ్రామంలో ప్రవాహాలు, గుట్టలు, రాళ్ళతో సహా సుమారుగా 720 ఎకరాల ఇనాం భూమి వుంది· ఇందులో 240 ఎకరాల మేరకు 1955, ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) ఇనాంల రద్దు చట్టం క్రింద పట్టా ధ్రువ పత్రాలను జారీ చేయడమయింది·

1986 సంవత్సరంలో, సంగారెడ్డి రెవిన్యూ డివిజను అధికారి, భూమి స్వాధీనతను కలిగియుండునట్లు అసలు ఇనాందారుని పేరిట, పొరపాటుగా పట్టాను జారీచేశారు· ఈ ఉత్తరువులపై పటాన్‌చెరు మండల రెవిన్యూ అధికారి దాఖలు చేసిన అప్పీలును పురస్కరించుకొని, జాయింట్ కలెక్టరు, ఈ విషయం గురించి విచారణ జరిపి, సంగారెడ్డి రెవిన్యూ డివిజను అధికారి ఉత్తరువులను రద్దు పరచారు· కాగా, భూమి స్వాధీనతను కలిగియుండిన రైతుల దరఖాస్తు యోగ్యతలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా ఈ విషయాన్ని గురించి తిరిగి విచారణ జరపవలసిందిగా రెవెన్యూ డివిజను అధికారిని ఆదేశించడమయింది· ఈ లోగా, అసలు ఇనాందారు, సుమారు 400 ఎకరాల భూమిని పారిశ్రామిక ఉద్యోగుల సహకార గృహనిర్మాణ సంఘం లిమిటెడ్ అధ్యక్షుడు శ్రీ వి· నారాయణరావుకు

రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకొని వచ్చిన విషయము : మెదక్ జిల్లా, రామచంద్రాపురం, పటాన్ చెరువు మండలాల లోని ప్రభుత్వ భూమిని దురాక్రమణ చేయుట గూర్చి.

విక్రయించారు. శ్రీ వి. నారాయణరావు నెం. 8065/95 రిట్‌పిటిషనును దాఖలుచేసి, రెవెన్యూ డివిజనలు అధికారి విచారణపైన తదుపరి ప్రొసీడింగులపైన 15.6.1995 తేదీ గల స్టే ఉత్తరువును పొందారు. ఈ కేసు హైకోర్టులో పెండింగులో వుంది.

(3) అమీన్‌పూర్ గ్రామం:

పటాన్‌చెరు మండలం, అమీన్‌పూర్ గ్రామంలోని సర్వే నెంబర్లు 969, 990, 1991 మున్నగువాటిలోగల 170 ఎకరాల ప్రభుత్వ గ్రైరాన్ భూమిని, భూములులేని వ్యవసాయ పేదల పేరిట కేటాయించడమయింది. ఈ భూములను 5 – 6 సంవత్సరాల కాలంలో కేటాయింపుదారుల నుండి పారిశ్రామిక ఉద్యోగుల సహకార గృహనిర్మాణ సంఘం అధ్యక్షుడు శ్రీ వి. నారాయణరావు అక్రమంగా కొనుగోలు చేశారు. పటాన్‌చెరు మండల రెవెన్యూ అధికారి 1977, ఆంధ్రప్రదేశ్ కేటాయింపు భూముల (బదిలీల నిషేధం) చట్టం క్రింద తిరిగి స్వాధీనం చేసుకొనేందుకు ప్రొసీడింగులను ప్రారంభించారు. 1996, మార్చిలో ఆ భూములు ప్రభుత్వానికి తిరిగి వచ్చాయి. ఆ భూములు ప్రభుత్వ స్వాధీనంలోనే వున్నాయి.

శ్రీ వి. నారాయణరావు:– నెం. 4334/96 రిట్‌పిటిషనును దాఖలు చేశారు. అది హైకోర్టులో పెండింగులో వుంది.

4. ఐలాపూర్ గ్రామం:

ఐలాపూర్ గ్రామం హైదరాబాదు నిజాంకు చెందిన 'సర్ఫెకాస్' గ్రామం. 1902 సంవత్సరంలో ఈ గ్రామాన్ని అప్పటి నిజాం, 56 సంవత్సరాలపాటు శ్రీ ఇమామం అలికి కౌలుకు ఇచ్చారు. ఆయన ఈ కౌలు కాలంలో శ్రీ వాకేం ముస్తాఫా హుసేన్‌కు మొత్తం గ్రామాన్ని అమ్మివేశారు. తమ తండ్రి కౌలుదారు మాత్రమే అయినందున, ఆ భూమిని అమ్మటానికి వీలులేదనే కారణం పై అసలు కౌలుదాత న్యాయపరమైన వారసుడు అమ్మకాన్ని సవాలు చేశాడు. ఆ తర్వాత, సివిలు కోర్టులో వారు రాజీపడ్డారు. 19–5–1982 న అప్పటి మెదక్ జాయింటు కలెక్టరు జారీ చేసిన ఆదేశాల ప్రకారం, ఓ.ఎస్.నెం. 3/70 లోని కొల్యూటివ్ డిక్రిలో పేర్కొన్న విధంగా గ్రామంలోని 1263.21 ఎకరాల మొత్తం విస్తీర్ణానికి డిక్రీదారు పేరిట అనుబంధ సెత్వార్‌ను జారీ చేయడం జరిగింది. డిక్రీదారు పేరిట 1092.10 ఎకరాల విస్తీర్ణం గల భూమికి పట్టా చేయడం జరిగింది. డిక్రీదారులకు వ్యతిరేకంగా గ్రామస్థులు ఆందోళన ప్రారంభించారు. ఈ విషయాన్ని సరిదిద్దటానికి ప్రభుత్వం, విచారణకు ఆదేశించింది. అప్పటి జాయింటు కలెక్టరు విచారణ జరిపిన

తరువాత, ఓ.ఎస్.నెం. 3/70 లోని కొల్యూజివ్ డిక్రీని అమలు చేయడానికి ముందు వున్న ప్రకారం, రికార్డును తిరిగి వ్రాయవలసిందిగా 7.10.94న ఉత్తరువులు జారీ చేశారు. జాయింటు కలెక్టరు జారీ చేసిన ఉత్తరువులను సస్పెండు చేయవలసిందిగా కోరుతూ డిక్రీదారు హైకోర్టుకు వెళ్లారు. ప్రభుత్వం, హైకోర్టులో పిటీషనును దాఖలు చేసింది. యధాస్థితిని కొనసాగించాలని, భూమిని ఏ విధంగాను మార్పు చేయకూడదని, ఆ భూమిలో ఏ విధమయిన నిర్మాణాలను అనుమతించకూడదని 13–2–96 తేదీన డబ్ల్యు.పి.ఎం.పి. నెం. 1827/95 లో హైకోర్టు ఉత్తరువులు జారీ చేసింది. ఈ కేసు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పెండింగులో ఉంది.

5. తెల్లాపూర్ గ్రామం:

రామచంద్రాపురం మండలం, తెల్లాపూర్ గ్రామంలోని సర్వే నెం. 323 నుండి 340 (సర్వే నెంబర్లు 333, 334, 335 మినహా) లో 175 ఎకరాల భూమిని ప్రభుత్వ గ్మైరాను భూమిగా వర్గీకరించడమయింది. 1980 సంవత్సరానికి పూర్వం, ఆ భూమిని కేటాయింపు నియమావళి క్రింద, భూమిలేని పేదలకు, స్వాతంత్ర్య సమర యోధులకు కేటాయించడం జరిగింది.

బండ్లగూడలోని పారిశ్రామిక ఉద్యోగుల సహకార గృహ నిర్మాణ సంఘం అధ్యక్షుడు, ఆ కేటాయించిన భూములను కేటాయింపుదారుల నుండి చట్టవిరుద్ధంగా రిజిస్టర్డైన అమ్మకపు దస్తావేజు ద్వారా 1982వ సంవత్సరంలో కొనుగోలు చేసి, చట్ట విరుద్ధంగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారు. ఈ విషయం అప్పటి తాహసీల్దారు [illegible] వచ్చింది. ఆయన పంచనామా మొదలయిన వాటిని జరిపించి, 24–4–84న ఆ భూ[illegible]ను ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకువచ్చారు.

3. భూములను తిరిగి స్వాధీనపరచుకునే ఉత్తరువుల వల్ల నష్టపడిన ఆ సంఘం అధ్యక్షుడు, ఆయనతోపాటు కొందరు కేటాయింపుదార్లు హైకోర్టులో నెం. 8021/84 రిట్ పిటిషనును దాఖలు చేశారు. 21–4–84న తాహసీల్దారు చేసిన ఆ ఉత్తరువు చెల్లదని ప్రకటించి ఈ విషయాన్ని నియమావళి ప్రకారం, పరిశీలించవలసిందని మండల రెవిన్యూ అధికారిని ఆదేశించింది.

4. ఈ విచారణను ప్రారంభించడం జరిగింది. 104 మంది వ్యక్తులు, పారిశ్రామిక ఉద్యోగుల సహకార గృహ నిర్మాణ సంఘం సభ్యులమని చెప్పుకుంటూ, 18.4.96న హైకోర్టు నుండి నెం. 3608/96 రిట్‌పిటిషనులో ప్రొసీడింగుల ద్వారా స్టే పొందారు. ఆర్.ఓ.ఆర్. క్రింద, ఆంధ్రప్రదేశ్ కేటాయింపు భూముల (బదిలీ నిషేధ చట్టం) క్రింద, విచారణను పూర్తి చేయవలసిందిగా హైకోర్టు ఆదేశించింది.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొని వచ్చిన విషయము : మెదక్ జిల్లా, రామచంద్రాపురం, పటాన్ చెరువు మండలాల లోని ప్రభుత్వ భూమిని దురాక్రమణ చేయుట గూర్చి.

5. పైన పేర్కొన్న సంఘం అధ్యక్షుడు, హైకోర్టులో మరొక నెం. 10777/96 రిట్ పిటీషనును దాఖలు చేశారు. దానిని హైకోర్టు కొట్టి వేసింది. ఈ సంఘం చేసిన రిట్ అప్పీలులో, విచారణను పూర్తి చేయవలసిందిగా హైకోర్టు ఆదేశాలను జారీ చేసింది.

అధ్యక్షా, మెదక్ జిల్లాలో కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీల పేరుతో పేద. ప్రజలకు అస్సైన్ చేసిన ల్యాండ్స్, ఈనాం షొలాలను అన్నిటిని అక్రమంగా నారాయణరావు అన్న వ్యక్తి హౌసింగ్ సొసైటీలను ఏర్పాటు చేసి వేలాది ఎకరాలను తీసుకున్నది వాస్తవం. ఈ విషయం మా దృష్టికి రాగానే సంబంధిత అధికారులను వెంటనే సమగ్రమైన విచారణ జరిపించవలసిందిగా ఆదేశించడంతో ఈ రిపోర్టులో చాలా క్లియర్‌గా సభ్యులందరకూ నోటీసులో ప్రతి గ్రామం వారీగా సర్వే నెం. ప్రకారం ఇప్పుడు ఈ విధంగా స్పష్టంగా రిపోర్టులో ఇచ్చాము. అంతేకాకుండా ఆ యొక్క అధికారులకు రికార్డులను జాగ్రతపరచ మని ఆదేశించగా వారు జాగ్రత్త చేశారు. గౌరవ శాసనసభ్యులు చాలా మంది మాట్లాడుతూ దీనిపైన ఫర్దర్‌గా ఏమి చర్య తీసుకోవాలో సూచనలు ఇచ్చారు. ఇమీడియట్‌గా ల్యాండ్ గ్రాబింగ్ కోర్టులో కేసు మేము ఫైల్ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటాము. అన్ని చర్యలు తీసుకుంటున్నాము. అదే విధంగా ఈ కేసుల పైన హైకోర్టుకు వెళ్లారు. అంతే కాకుండా మేము ప్రత్యేకంగా అడ్వకేట్ జనరల్‌గారిని ఈ కేసులను తగు శ్రద్ధ తీసుకుని పర్సనల్‌గా ఈ కేసులకు అపియర్ కావాలని చెప్పడం జరిగింది. హైకోర్టులో తగు జాగ్రత్తలు తీసుకుంటాము. చాలా వరకు స్వాధీనపరచుకున్నాము. చాలా మంది వ్యక్తులు హైకోర్టు స్టాటస్కో ప్రకారం ఉన్న ఫెన్సింగ్‌ను తొలగించిన వారిపైన కంటెమ్ప్ట్ ఆఫ్ కోర్టు వేశాము. ఎవరయినా సర్వే, ఎంత పెద్దవారయినా సరే వదిలే ప్రశక్తి లేదని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. మీరు చూడండి ప్రతి డేట్‌వారిగా గ్రామవారీగా తెల్లాపూర్ గ్రామంలో ఆర్.ఓ.ఆర్ క్రింద ఆల్‌రెడీ తీసుకున్నాము. ల్యాండ్ గ్రాబింగ్ కేసుకు సంబంధించినంతవరకు భూమికి సంబంధించింది ల్యాండ్ గ్రాబింగ్ కేసు క్రింద కేసును ఫైల్ చేయబోతున్నాము. డేట్ వారిగా రిపోర్టులో చాలా క్లియర్‌గా చెప్పాను. సభా సమయం ఎక్కువ తీసుకోకుండా వెంటనే తగు చర్యలు తీసుకుని ప్రభుత్వపరంగా ఖచ్చితంగా కఠినమైన చర్యలు తీసుకుంటానని గౌరవ శాసనసభ్యులకు తెలియజేస్తున్నాను. విఠల్‌రెడ్డిగారు మిగతా వారందరూ కూడా సహకరిస్తున్నారు. వారు ఇన్‌ఫర్మేషన్ మాకు ఇచ్చినప్పుడు ఇమీడియట్‌గా అఫిషియల్స్‌ను పంపించి చాలా చక్కగా ఈ కేసులలో ఎలాంటి వత్తిడులకు, విమర్శలకు స్థానం లేకుండా పకడ్‌బందీగా చేస్తున్నాము. వేలాది ఎకరాలు, కాస్ట్‌లీ ల్యాండ్స్ తీసుకోవడం జరుగుతోంది. తీసుకున్న తరువాత ఏమి చేయాలన్నది ఆలోచన చేయవచ్చు. ఓపెన్ ఆక్షన్ పెట్టడమా, పేద ప్రజలు అడుగుతున్నారు కనుక వారికి హౌసస్ సైట్స్‌కు కొంత కన్సిడర్ చేసి మిగతాది ఓపెన్ ఆక్షన్‌లో పెట్టడమా అన్నది పూర్తిగా స్వాధీనం చేసుకున్న తరువాత యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

ల్యాండ్ గ్రాబింగ్‌లు ఇవన్నీ కూడా షొలాలు చాలా ధరలు పెరగడం వల్ల చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ఇలాంటి కేసులు చాలా వస్తున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చాక

ఎం.ఆర్.ఓ.లకు చాలా స్పష్టంగా ఆదేశాలు ఇచ్చాము. ఎం.ఆర్.ఓ.ల బదిలీలు జరుగుతున్నప్పుడు క్రొత్త ఎం.ఆర్.ఓ.కు రికార్డులను హ్యాండోవర్ చేయాలని ఒకవేళ వారి పిరియడ్‌లో ల్యాండ్ గ్రాబింగ్ జరిగితే వారిని బాధ్యులను చేయాలని ఈ ఆదేశాలు మొన్ననే విడుదల చేశాము. రాష్ట్రంలో ఉన్న అందరు ఎం.ఆర్.ఓ.లకు ఆదేశాలు పంపడం జరిగింది. హైదరాబాదులో స్పెషల్ స్క్వాడ్ ఉంది. రంగారెడ్డిలో ఈ మధ్య కాలంలో విపరీతంగా ధరలు పెరగడం వల్ల కబ్జాలు ఎక్కువ అవుతున్నాయి కాబట్టి స్పెషల్ స్క్వాడ్ ఇచ్చి చేయాలని ఆలోచన చేస్తున్నాము. దాని ప్రకారంగా తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను

దీనికి సంబంధించినంతవరకూ వీటిపైన ప్రత్యేకంగా ఒక సమావేశం ఏర్పాటు చేసి ఫ్లోర్ లీడర్లతో మీటింగ్ పెట్టాలనుకుంటున్నాను. ప్రస్తుతం ఉన్న చట్టం కాకుండా ఇంకా ఫర్దర్‌గా చట్టంలో ఇంకా ఏమయినా అధికారాలు అవసరం ఉన్నాయి. ప్రభుత్వ భూములు రోజు రోజుకు ఈ విధంగా ఎంతో పెద్ద ఎత్తున గ్రాబింగ్ జరుగుతోంది. వాటిని నివారించడానికి ప్రస్తుతం ఉన్న చట్టంలో కావాలంటే మార్పులు తేవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తగు సూచనల కొరకు అతి త్వరలో ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ ఏర్పాటు చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మెదక్ జిల్లాలో ల్యాండ్స్ విషయంలో 5, 6 నెలల నుంచి ప్రత్యేకంగా అందరమూ ప్రజలు, అధికారులు, మేము అంతా కృషి చేశాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:– సర్ రెవిన్యూ మినిస్టర్‌గారు చాలా వివరాలు ఇచ్చారు. వారి చిత్తశుద్ధిని శంకించే పరిస్థితి లేదు. కాని 1980 నుంచి 1996 వరకూ అంటే 16 సంవత్సరాలయింది, ఆక్రమణలోకి పోయి. పేదవారికని అస్సైన్ చేసిన భూమి, ఫ్రీడం ఫైటర్స్‌కు ఇచ్చినది తీసుకున్నారు. దీనిలో ఒక్క వ్యక్తి దీని వెనక ఉండి చేశాడు. 3 వేల ఎకరాల పైన ఇప్పుడు ఇన్‌ఫర్మేషన్ అంతా చెప్పారు. రంగారెడ్డి, హైదరాబాదు, మెదక్ జిల్లాలో వేల వేల ఎకరాలు ప్రభుత్వ భూములు వందల కోట్ల రూపాయల విలువైన భూములను ప్రైవేటు వారు భూ కబ్జాదారులను పట్టుకునే పరిస్థితి వచ్చినప్పుడు టోటాలిటీ ఆఫ్ ది సిట్యుయేషన్ దృష్టిలో పెట్టుకుని విథౌట్ ప్రిజుడీస్ ఆఫ్ ది హైకోర్టు ఇప్పుడు హౌస్ కమిటీ వేసుకుంటే పరిరక్షించడానికి మరింత తోడ్పడుతుందని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మినిస్టరుగారికి, ఆయన చేసే ప్రయత్నానికి మరింత పట్టుగా ఉంటుంది. మనం ప్రభుత్వ భూమిని రక్షించడానికి అవసరం అయితే పేద వారికి ఫ్రీడం ఫైటర్స్‌కు ఇవ్వడానికి ఉపయోగపడుతుంది. లేదా అంటే ప్రభుత్వం వద్ద డబ్బు లేదనుకుంటున్నారు కాబట్టి భూములు అమ్మి ప్రభుత్వ ఖజానాకు జమ వేయడానికి వీలవుతుంది. మరెంత సమాచారం సేకరించడానికి హౌస్ కమిటీని వేయమని, ప్రభుత్వాన్ని ఒప్పుకోమని కోరుతున్నాము. తద్వారా మీకు ఉపయోగపడుతుంది. రైట్ స్పిరిట్‌తో తీసుకోమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, దీని మీద హౌస్ కమిటీ వేయమని కోరుతున్నాము. తరువాత ఇప్పుడు మెదక్ జిల్లాలో, రంగారెడ్డి జిల్లాలో హైదరాబాద్ కాకుండా

రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొని వచ్చిన విషయము : మెదక్ జిల్లా, రామచంద్రాపురం, పటాన్ చెరువు మండలాల లోని ప్రభుత్వ భూమిని దురాక్రమణ చేయుట గూర్చి.

ఈ రెండు జిల్లాలకు స్పెషల్ ఆఫీసర్‌ని ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ సుబ్రహ్మణ్యం లాటి వారిని వేసి ఏ ఏ భూములు దురాక్రమణలో ఉన్నాయో వాటి రికార్డులను పరిశీలించాలి. కోర్టులకు వెళ్ళి స్టే తెచ్చుకుంటున్నారు. అడ్వకేట్ జనరల్ అంటే అన్ని కేసులు ఆయన ఒక్కరే చూడ లేరు కాబట్టి ఎవరికో అప్పచెబుతారు. వీరిని మానిప్యులేట్ చేసుకుని కేసు రాకుండా చూడమని భూమని అనుభవించడం జరుగుతోంది. కనుక ఈ కేసులు స్పెషల్‌గా చూడడానికి ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ని వేయాలి. వందల కోట్ల రూపాయల ఆస్తి కనుక రెండు జిల్లాల్లో ప్రధానంగా జరుగుతోంది. హైదరాబాదు కాకుండా పట్టణ పరిసరాలలో ఇవి చాలా ఉన్నాయి. కూకట్ పల్లిలో 200 ఎకరాలు పైగా అర్బన్ ల్యాండ్ సీలింగ్ క్రింద డిక్లరేషన్ ఇచ్చి స్వాధీనపరముకున్న భూమి ఉంది. మేము లెటరు రూపంలో ఇచ్చాము. అది ఏమయిందో తెలియలేదు. భాగ్యనగర్ సొస్టైటీ భూములు ఇవన్ని ఉన్నాయి. వీటికి స్పెషల్ ఆఫీసర్‌ని వేసి అవసరమైన రికార్డులను సేకరించే విధంగా చేయండి. డబ్బు లేదని పన్నులు పేదలపైన వేస్తున్నారు. వందల కోట్ల రూపాయల విలువ చేసే ఎకరాలు స్వాధీనం చేసుకుంటుంటే చూస్తూ ఊరుకుంటున్నారు. అందుకని ఏర్పాటు చేస్తారా? లేదా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, 3298 ఎకరాల భూమి ఒక వ్యక్తి నారాయణరావు పేరుతో హౌసింగ్ సొస్టైటీ పేరుతో కబ్జా చేశారు. 1980 నుంచి ఈ రోజు వరకూ కేసులు నడిపిస్తున్నారు. హైకోర్టులో పెండింగ్ ఉన్నాయి. ఈ 3298 ఎకరాల భూమిలో ఇప్పటి వరకూ ప్రభుత్వం ఎంత భూమిని స్వాధీనం చేసుకున్నారు? ఎన్ని ఎకరాలు తీసుకుంది? భూమి లేని పేదలకు, ఫ్రీడం ఫైటర్స్‌కు ఇచ్చారా? భూమి లేని వారికి భూమి ఇస్తామంటున్నారు. ఎంతవరకూ వచ్చింది. సభ్యులందరూ కోరుతున్నారు. స్వపక్షం నుంచి కోరుతున్నారు. భూ ఆక్రమణదారులు రంగారెడ్డి, మెదక్‌జిల్లాలో – హైదరాబాదుకు ఏ రకంగా స్పెషల్ స్క్వాడ్ పరిశీలిస్తున్నారో ఆ రకంగా రంగారెడ్డికి కూడా పెడతామంటున్నారు. మెదక్ జిల్లాకు కూడా కావాలి. రంగారెడ్డి జిల్లాలో, మెదక్ జిల్లా లోని భూములను స్పెషల్ స్క్వాడ్ ద్వారా స్వాధీనం చేసుకోవాలి. హౌస్ కమిటీ వేయాలని కోరుతున్నాను. అపోజిషన్ లీడర్లతో, ఫ్లోర్ లీడర్లతో సమావేశం ఏర్పాటు చేస్తామంటున్నారు. మీ ద్వారా కోరేది ఇంతకంటే ఎక్కువ ఉపయోగకరంగా ఉండడానికి హౌస్ కమిటీ ఏర్పాటు చేయండి. మరిన్ని సలహాలు వస్తాయి. ప్రభుత్వం భూములను రక్షించుకోగలుగుతాము. పేదలను ఆదుకోగలుగుతాము. హౌస్ కమిటీ వేస్తారా, లేదా తెలియజేయాలని కోరుతున్నాను.

డాక్టర్ ఎ. చంద్రశేఖర్:– అధ్యక్షా, మెదక్ జిల్లా గురించి మంత్రిగారు చాలా చక్కగా సమాధానం చెప్పారు. రంగారెడ్డి జిల్లాలో దుండిగల్ దగ్గర నాదెపూర్‌లో 320 ఎకరాలు ప్రభుత్వ భూములు కబ్జాదారులు తీసుకున్నారు. కూకట్‌పల్లి–మియాపూర్‌లో

110 ఎకరాలకు సంబంధించి హౌస్ కమిటీ వేశారు. అవసరమైన రికార్డుల కొరకు అడుగుతుంటే అధికారులు సబ్మిట్ చేయడం లేదు. సభా సంఘానికి అవసరమైన రికార్డులు కూడా అందించే ఏర్పాట్లు చేయాలి. అందుబాటులో లేకపోతే ఏమీ చేయలేము. కూకట్ పల్లిలో పాలెం నరసింహారెడ్డి కబ్జాలో 400 ఎకరాలుంది. 100 ఎకరాలు చాలా క్లియర్‌గా ఉంది. ఆ 100 ఎకరాలకు ఆదాయం వచ్చే పరిస్థితి ఉంది. హౌస్ కమిటీ వేసే విషయంలో జవాబు చెప్పాలి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, కేస్ ఆల్‌రెడీ డిటెయిల్డ్‌గా డిస్కస్ చేశారు. కొల్లూర్ గ్రామంలోని సర్వే నెం. 191లో 100 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. భూములను భూమిలేని వ్యవసాయ పేదల పేరిట పంచామన్నారు. నారాయణరావు అన్న పెద్ద మనిషి కొనుకున్నారన్నారు. దాని తరువాత 1996 మార్చిలో మళ్లీ స్వాధీనం చేసుకున్నామన్నారు ప్రభుత్వం ఏదయినా ఒక చట్టపరమైన నిర్ణయం తీసుకోకపోతే కష్టం. హైదరాబాదు చుట్టుప్రక్కల ఉన్న భూములకు ఒకప్పుడు చాలా తక్కువ విలువ ఉండేది. ప్రభుత్వ విధానం బట్టి పేదలకు వ్యవసాయ భూములు కాని లేకపోతే ఇళ్ల పట్టాలు కాని వారి పేదరికాన్ని తొలగించడానికి, వ్యవసాయం చేసుకోవడానికి భూములు పంచిపెడుతున్నాము. అంతటితో చాలా మంది పెద్ద మనుషులు ఆ భూములు మేము కొనుక్కున్నామంటున్నారు. డాక్యుమెంట్స్ ఉన్నాయో లేదో తెలియదు కాని అది మంచి పద్ధతి కాదు. ఇదివరకు ఒక హౌస్ కమిటీ వేయడం జరిగింది. పెద్దలు రాజేశ్వరరావుగారు హౌస్ కమిటీలో ఉన్నారు. చాలా డిటెయిల్డ్‌గా డిస్కషన్ చేయడం జరిగింది. ఈ హౌస్‌లక్ష చాలా సమస్యలు వస్తున్నాయి. హైదరాబాదు చుట్టుప్రక్కల మెదక్, రంగారెడ్డి, నిజామాబాద్ వెళ్లే రోడ్లలో చుట్టు ప్రక్కల భూములు విలువైనవి వస్తున్నాయి.

11.50 ఉ. దీనికి ఏదయినా ప్రభుత్వం గట్టి నిర్ణయం తీసుకోవాలి. చాలా వరకు కేసులు కోర్టులలో వేసి అదీ తేలకుండా చాలా జాగ్రత్తగా కోర్టులను ఆశ్రయించి న్యాయం జరగకుండా అది మరొకరకంగా కోర్టులలో వేసినట్లుగా భవనాలు, మల్టీస్టోరీడ్ బిల్డింగ్స్, ప్లాట్స్ చేసుకుంటున్నారు. అమ్ముకుంటున్నారు. కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారు. అందువలన నేను మనవిచేసేదేమిటంటే తొందరగా వాటికి పరిష్కారం జరగాలంటే ఇది వరకు వున్న హౌస్ కమిటీకి దీనిని కూడా అప్పజెప్పి వెంటనే దీని పైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వం కఠినమైన నిర్ణయం తీసుకోవాలి. పేదలకు ఇచ్చే భూములు కాబట్టి ప్రభుత్వ పాలసీలకు అనుగుణంగా ఏదయినా అవసరం వుంటే చట్టాలలో మార్పు చేయకపోతే అన్యాయం జరుగుతుందని మనవిచేస్తూ దీనిని కూడా హౌస్ కమిటీకి అప్పజెప్పమని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:– అధ్యక్షా, గౌరవసభ్యులు అందరు మనవి చేసినట్లు గానే ఇది ఏదో సామాన్యమైన ప్రశ్నలతో లేకపోతే ఇంకా ఏదో సమాధానాలతో పరిష్కారం

అయ్యేది కాదు. రాష్ట్రప్రభుత్వం యొక్క అత్యంత విలువైన వేలు, కోట్ల విలువైన ఆస్తులు రంగారెడ్డి జిల్లా, మెదక్ జిల్లా పరిసర పారిశ్రామికాభివృద్ధి జరుగుతున్న ప్రాంతాలలో సమస్యగా తయారు అయింది. మేము హౌస్ కమిటీలో ఒకటి, రెండు సబ్జెక్ట్స్ ఆలోచించాము. ప్రభుత్వాధికారులు కుమ్మక్కు కావడం వల్లనో, పోలీసుల జోక్యం వల్లనో ఆనాడు వున్న పెత్తందారీ వ్యక్తుల ప్రయత్నాల వల్లనో, ప్రభుత్వాధి కారులు అనేక ప్రలోభాలకు గురికావడం వలన చివరకు రికార్డులు కూడా మాయం అయ్యాయి. రెవిన్యూ ఆఫీసులో రికార్డులు లేవు. పరిశీలన చేస్తే డేటా అంతా ఇస్తారు కానీ మా దగ్గర దాఖలాలు లేవు అంటారు. పోనీ ఎక్కడ వున్నదంటే ఇక్కడ లేదు, అక్కడ లేదు, చివరకు రిజిస్ట్రేషన్ కూడా గవర్నమెంట్ రికార్డులలో లేదు. ఇలాంటి పరిస్థితులలో న్యాయస్థానాలకు అనేక సందర్భాలలో చెవులు వుండవు, కళ్లు వుండవు. చట్టాలలో వుంటే లొసుగుల వల్ల ప్రాక్టికల్ లైఫ్‌లో వుండే ఇబ్బందుల వలన లాయర్లు ముందు కోర్టులో వ్యాజ్యాలు వేయడం జరుగుతోంది. బెనిఫిట్ ఆఫ్ డౌట్ అనో, లేని కాగితాలను ఆధారం చేసుకొని వాదించడానికి వీలులేదు. అందుకొరకు నేను మనవిచేస్తున్నాను. దయచేసి మంత్రిగారు శ్రద్ధగా ఆలోచన చేయాలి. మన శాసనసభలో కూడా చట్ట నిపుణులు వున్నారు. వారి సలహాలు, బయట వారి సలహాలు కూడా తీసుకోండి. ప్రభుత్వ విచారణ ద్వారా, హౌస్ కమిటీల విచారణ ద్వారా ప్రభుత్వాధికారుల నిర్ణయాల ద్వారా ఏ,ఏ భూములు అయితే ప్రభుత్వ భూములుగా నిర్ణయాలు చేయబడ్డాయో ఆ భూములు అన్నీ ఎవరు కొన్నప్పటికినీ, ఏ చట్టబద్ధం అని చెప్పినప్పటికీ, Notwithstanding any law enforcement, law occupation, anything else etc.... అనే పదాలు చాలా వున్నాయి. వాటిని ఉపయోగించి ఈ సర్వే నెంబర్లనన్నిటిని గవర్నమెంట్ రీ నోటిఫై చేసి గవర్నమెంట్ ల్యాండ్స్ అనే పద్ధతులలో ఒక చట్టాన్ని తీసుకురావాలి. ఆ చట్టాన్ని కూడా సవాలు చేసే వాళ్ళు హైకోర్టులో వుంటారు. కానీ ఫర్వాలేదు. ఎన్ని చిక్కులు వచ్చాయంటే ఒక ఊరికి ఒక చిక్కు, ఒక సర్వే నెంబర్‌ది ఒక ప్రత్యేకత. ఒకటి ఇనాం లాయడ్, ఇంకొకటి బంజరు ల్యాండ్, ఒకటి గవర్నమెంట్ పోరంబోకు ల్యాండ్, ఖాళీ ఖాతా ల్యాండ్, సర్ ఫఖాస్ ల్యాండ్ ఇలా రికార్డులలో చిక్కులు వున్నాయి కాబట్టి Notwithstanding all these complications, once the land is declared as Government Land by any Committee, it will be deemed to be a Government Land and Government hereby gives powers to so and so ....అని ఒకటే చట్టాన్ని పకడ్బందీగా తయారు చేయకపోతే కష్టం. ఇది వరకే మన హౌస్‌లో 10 సంవత్సరాలు, 20 సంవత్సరాల నుంచీ నిర్ణయం చేసిన హౌస్ కమిటీ రిపోర్టులు కూడా నానిపోతున్నాయి. అడిగే వాళ్ళు లేరు. ఎందు కొరకు తెలుసుకునే వాడు లేడంటే గవర్నమెంట్‌కే చేతులు లేవు. ధైర్యం లేదు. అందుకొరకు నేను అనేది ఏమిటంటే ఇది వరకు ప్రభుత్వం నిర్ణయం చేసిన భూములు అన్నిటిని, దురాక్రమణ అని చెప్పిన భూములు అన్నిటిని కూడా తిరిగి ప్రభుత్వం స్వాధీనం

చేసుకొంటున్నది. ఇందుమూలంగా చట్టంలో ఏ లొసుగులు వున్నప్పటికినీ అదేవిధంగా ఒక క్రొత్త చట్టాన్ని తయారు చేసే విషయాన్ని దయచేసి ఆలోచించండి. లా డిపార్ట్‌మెంట్‌తో, నిపుణులతో ఆలోచించండి. అలాంటి ప్రయత్నం చేయండి. అది కూడా మన ఈ పోరాటంలో ఒక భాగంగా వుంటుందని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఈ భూములకు సంబంధించి ఆల్‌రెడీ ఒక హౌస్ కమిటీ వున్నది. అందులో ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం వచ్చే ఎన్నో భూములను ఏ విధంగా మ్యానిప్యులేట్ చేశారో ఏ విధంగా రికార్డులు మాయం చేశారనేది స్పష్టంగా తెలిసిపోయింది. ప్రభుత్వం అధికారులకు అప్పగిస్తే వాళ్ళు చాలా నగ్నంగా చెబుతున్నారు. ఈ సమస్య పరిష్కారం కాదు. పొరపాట్లు జరిగాయి, మా దగ్గర రికార్డులు మిస్‌ప్లేస్ అయ్యాయి, రికార్డులు లభించడం లేదనే నిస్సహాయతను వాళ్ళు హౌస్ కమిటీ ముందు ప్రకటిస్తున్నారు. ఇది వరకే వున్న హౌస్ కమిటీకే దీనిని అప్పగిస్తే విచారించే అవకాశం వుంటుంది.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవనీయ శాసనసభ్యులు చాలా మంది చాలా విషయాలు లేవదీశారు. రాఘవరెడ్డిగారు, నాగేశ్వరరావుగారు ముఖ్యంగా సిహెచ్. రాజేశ్వరరావుగారు చెప్పినటువంటి విషయాలు ప్రతి రోజు పత్రికలలో చాలా వస్తున్నాయి. అదే విధంగా మా దగ్గరకు కూడా కంప్లయింట్ వస్తున్నాయి. చట్టంలో వున్న లొసుగుల వలన నిస్సహాయ స్థితి వుండే పరిస్థితి కూడా వున్నది. అది వాస్తవం. ఈ రియాలిటీని మనమందరం కూడా కాదనలేము. నేను ఇంతకు ముందే చెప్పాను. ఒకసారి ఫ్లోర్ లీడర్స్ మంతా సమావేశమగుదాము. లా డిపార్ట్‌మెంట్ వాళ్ళతో చర్చించి చట్టంలో వున్న లొసుగులను కొన్నిటిని అయినా మార్చుకపోతే ఈ సమస్యకు పరిష్కార మార్గం దొరకదు. దాని పైన మేము ఓపెన్‌గా వున్నాము. ఖచ్చితంగా ఎలాంటి చర్యను అయినా తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది. కావలసిన సజెషన్స్ ఇవ్వండి. భూమికి సంబంధించిన వ్యవహారాలలో సభ్యులు ఏది అడిగినా ప్రభుత్వం ఎప్పుడు కాదని అనలేదు. వాస్తవాలు బయటకు రావాలనే ఉద్దేశ్యంతోనే దుండిగల్, మియాపూర్ ఇలాంటి భూముల పైన హౌస్ కమిటీని వేయడం జరిగింది. ఈ విషయంలో కూడా అన్ని చర్యలు తీసుకుంటాము. కానీ వారు ఇంకా ఇలాంటివి ఎన్నో బయటకు తీయగలుగుతాము అనుకుంటే తప్పనిసరిగా మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. అదే హౌస్ కమిటీకి దీనిని కూడా రెఫర్ చేస్తాము. అతి త్వరలోనే ఈ సమావేశం ఏర్పాటు చేస్తాము. దానికి కూడా సజెషన్స్ యివ్వవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కాల్ అటెన్షన్స్ సోమవారం తీసుకుంటాము. ఇప్పుడు 15 నిమిషములు టీ బ్రేక్ ఇస్తున్నాను.

(టీ బ్రేక్ కొరకు సభ గం. 11.57 నిమిషములకు అడ్జర్న్ అయినది)

12.10 మ. (శాసనసభ టీ విరామం తరువాత తిరిగి 12.15 ని.లకు సమావేశమైనది)

(అధ్యక్ష స్థానంలో స్పీకర్‌గారు వున్నారు)

ముఖ్యమంత్రిగారి ప్రకటనలు:

(1) రైతులకిచ్చు విద్యుత్ టారిఫ్ రివిజను గురించి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (ముఖ్యమంత్రి):- అధ్యక్షా, ఇటీవల అసెంబ్లీలో, అసెంబ్లీ బయట అంతా చర్చించిన తరువాత విద్యుచ్ఛక్తి రేట్లను కొంత తగ్గించడం జరిగింది. రెండు నెలలు డిబేట్ చేశాము. రెండు నెలలు చర్చించిన తరువాత, రైతులు వారి ఇబ్బందులను చెప్పిన దాని మీద, అదేవిధంగా ప్రజాప్రతినిధులు కూడా రైతుల యొక్క బాధలు ప్రభుత్వానికి చెప్పిన తరువాత – ఇంతకుముందు 50 రూపాయలు తగ్గించాము మరి యీరోజు కొంత తగ్గించాలనే ఉద్దేశ్యంతో యీ స్టేట్‌మెంటు చేస్తున్నాను.

Government have revised power tariff rates for agriculture from 1.8.1996. This has been reduced by Rs. 50/- per HP for motors of all capacities and metered tariff was removed for motors of 10 HP and above on 14.8.1996. In response to further representations from the farming community and the people's representatives, it is now decided to further reduce the tariff by Rs. 50/- for motors of capacities from 3 HP to less than 10 HP. In the case of motors of 10 HP and above, the reduction will be Re. 150/- per HP.

This revised tariff will be given effect from 1.8.1996. As a result of this reduction the revenues of the Electricity Board would be going down by Rs. 56 crores per annum.

The details are as below:

| Capacity of Pumpset | From 1.8.96 | Revised on 14.8.96 | Now proposed |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| Upto 3 HP | 250<br>200 DPAP | 200<br>150 DPAP | 150<br>100 DPAP |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| Above 3 HP, Upto 5 HP | 350<br>300 DPAP | 300<br>250 DPAP | 250<br>200 DPAP |
| Above 5 HP; Less than 10 HP | 450<br>400 DPAP | 400<br>350 DPAP | 350<br>300 DPAP |
| 10 HP and above | 600<br>50 Ps./unit Metered Tariff | 550 | 400 |

ఈ రోజు మొత్తం కూడా ఆలోచిస్తే మూడు హెచ్‌పి మోటార్లు రాష్ట్రంలో సుమారు 7 లక్షల పంపుసెట్లు వున్నాయి. మామూలు ఏరియా అయితే 150; డిపిఎపికి 100; ఒక హెచ్‌పికి 50 రూపాయలు మూడు హెచ్‌పికి పెరిగాయని తెలియచేసుకుంటున్నాను. అదే
12.20 మ. మాదిరిగా అప్ టు 5 హెచ్‌పి రూ. 250, డిపిఎసి రూ. 50 తగ్గింది కాబట్టి రూ. 150 అయిందని తెలియజేసుకుంటున్నాను. 7.5 హెచ్.పి.కి రూ. 350, డిపిఎపికి రూ. 300 అయింది. అంటే అక్కడ 5 నుండి 6 వరకు పెరిగింది. 10 హెచ్‌పికి రూ. 400 చేశాము. కాంగ్రెస్ పీరియడ్‌లో జనార్ధన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా అప్పుడు రూ. 400 చేశారు. అంటే మూడున్నర, నాలుగు సంవత్సరాల క్రితమే రూ.400 చేశారు. అంతకంటే ఏమీ పెంచలేదని తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు మనం ఆలోచించి నప్పుడు, ఎపియస్‌ఇబి గడచిన కొన్ని సంవత్సరాలుగా విపరీతమైన నష్టాలకు గురి అవుతోంది. అదేవిధంగా గవర్నమెంట్ యిచ్చిన లోన్స్‌ను ఈక్విటీగా కన్వర్ట్ చేయడంవల్ల, 3 శాతం రిటర్న్ చూపించడంకోసం, గవర్నమెంట్ లోన్స్‌ను ఈక్విటీగా కన్వర్ట్ చేశాము. ఇటీవల ఈక్విటీని రైట్‌ఆఫ్ చేశాము. ఈనాడు ఎపియస్‌ఇబి రూ. 2,200 కోట్లు బకాయిలను పే చేయవలసి వుంది. సుమారు రూ. 900 కోట్లు పవర్ పర్చేజ్ చేసిన దానికి, నైవేలీ నుండి కానివ్వండి, యన్‌టిపిసి నుండి కానివ్వండి, మహారాష్ట్ర, తమిళనాడు వారిని కానివ్వండి మనం పే చేయవలసిన అవసరం వుంది. ఇటీవల నైవేలీ యండి నన్ను కలిసి రూ. 600 కోట్లు పైన మీరు పే చేయాలి. పే చేయకపోతే మేము కరెంట్ యివ్వము అని చెప్పారు. డిస్‌కనెక్ట్ చేస్తామని వారు చెప్పడం జరిగింది. కేంద్రం నుండి సెంట్రల్ షేర్ 22 మిలియన్ యూనిట్స్ పర్ డే మనం డ్రా చేస్తున్నాము. 93 మిలియన్ యూనిట్స్ మనం ప్రొడ్యూస్ చేసి డ్రా చేస్తే, 22 మిలియన్ యూనిట్స్ కేంద్రం నుండి, నైవేలి, యన్‌టిపిసిల నుండి డ్రా చేస్తున్నాము. నేను ఆయనతో మాట్లాడిన తరువాత 'రాబోయే వన్ యియర్‌లో యిన్‌స్టాల్‌మెంట్స్ ప్రకారం పే చేస్తాము' అని టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టగా వారు ఒప్పుకోవడం జరిగింది. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ కూడా మనకు డబ్బు యివ్వడానికి ముందుకు రాలేదనే విషయం తెలియజేసుకుంటున్నాను. కెటిపియస్ నుండి పవర్ 500 మెగావాట్లు-ఒరిజినల్‌గా డిసెంబర్‌లో 250 మెగావాట్లు, ఫిబ్రవరిలో మరొక 250 మెగావాట్లు

రావాలి. మనకు లోన్ రాకపోవడంవల్ల జనవరికి, ఏప్రిల్‌కి పోస్ట్‌పోన్ అయింది. ఇటీవల రూ. 133 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. మిగతా డబ్బు యిస్తామని ఒప్పుకున్నారు. అది కూడా వస్తే యన్‌టిపిసి ద్వారా, కెటిపియస్ ద్వారా 500 మెగావాట్లు విద్యుత్తును జనరేట్ చేస్తామని తెలియజేస్తున్నాను. ఈ మధ్య కెటిపియస్‌కు రూ. 250 కోట్లు యివ్వాలని ఆ సంస్థ యండి ఫోన్ చేశారు. సప్లయర్స్‌గా తీసుకొని డబ్బు ఇవ్వలేదు కాబట్టి, ఎపియస్ఇబి వారు సిక్ అవుతున్నందున సర్‌ప్లస్ యివ్వము అని చెప్పారు. రెండు మూడు నెలలు టైమ్ యివ్వండి. తిరిగి పే చేస్తాము అని చెప్పాము. ఇటీవల రేట్స్ పెంచినందువల్ల కేంద్రం కౌంటర్ గ్యారంటీ యిచ్చింది. ఎపియస్ఇబి వయబుల్ అవుతోంది. కేంద్రం కౌంటర్ గ్యారంటీ వున్నందున క్లియర్ చేశారు. రాబోయే 4 సంవత్సరాల్లో 4000 నుండి 5000 మెగావాట్ల వరకు ఉత్పత్తి చేయగలుగుతాము. ఉదాహరణకు 1610 మెగావాట్లు షార్ట్ జెస్టేషన్ కొరకు యిచ్చాము. దీనికొరకు రూ. 2.50 ఏవరేజీన మనం ఎగ్రిమెంట్ చేసుకున్నాము. ఇది జనరేషన్ కాస్ట్. ఈనాడు హిందూజాలతో 1000 మెగావాట్ల కొరకు ఎగ్రిమెంట్ అయింది. ఢిల్లీకి పంపించాము. కౌంటర్ గ్యారంటీ, కోల్ సప్లయ్, లింకేజ్ ప్రాబ్లమ్ మొదలైనవి క్లియర్ కావడం కోసం. త్వరలోనే క్లియర్ అవుతాయి. యన్‌టిపిసి వారి 1000 మెగావాట్ల ప్రాజెక్టు వైజాగ్ దగ్గర సింహాచలంలో రావడానికి సిద్ధంగా వుంది. అది కూడా క్లియర్ చేశాము. వచ్చే నెల ఫౌండేషన్ వేస్తాము. ఒఇసియఫ్, స్పెక్ట్రమ్, జివికె ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్స్ వున్నాయి. జివికెలో జనరేషన్ జరుగుతోంది. రాబోయే ఆరు నెలలో 450 మెగావాట్లు అడిషనల్‌గా వచ్చే అవకాశం ఉంది. అందులో 50 మెగావాట్లు గ్రిడ్‌కి కనెక్టు చేయడం జరిగింది. ఇంతకుముందు కాంగ్రెస్ గవర్నమెంట్ వున్నప్పుడు పిపిఇ టిపియల్‌తో అగ్రిమెంట్ చేసుకున్నారు. అది డిస్కస్ చేయవలసిన అవసరం వుంది. అవి ఫైనలైజ్ అవుతే మరో 1000 మెగావాట్లకు క్లియర్ అవుతుంది. మరో 500, 600 మెగావాట్ల కొరకు యన్‌టిపిసి వారు పెట్టడానికి ఒప్పుకున్నారు. డిస్కస్ చేస్తున్నాము. జివికెతో అప్పట్లో అగ్రిమెంట్ అయిన దాన్ని క్యాన్సిల్ చేశాము. వారు కోర్టు ద్వారా తెచ్చుకున్న స్టే కంటిన్యూ అవుతోంది. నిర్ణయం కోర్టు ద్వారానే జరగాలి. ఫాలోఅప్ చేస్తున్నాము. 6,000 మెగావాట్ల ఉత్పత్తిని రాబోయే 4 సంవత్సరాల్లో చేయాలనే కార్యక్రమం పెట్టుకున్నాము. నేను మీ అందరితో మనవి చేస్తున్నాను. నేను రైతుల బాధలను అర్థం చేసుకొని వారు కోరిన విధంగా కొంతవరకు తగ్గించాము. మీరందరూ ఒక విషయం ఆలోచించాలి. వెస్ట్‌బెంగాల్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలలో కానివ్వండి, అదేవిధంగా కాంగ్రెస్ పరిపాలనలో వున్న మధ్యప్రదేశ్ పంజాబులలో కానివ్వండి; యూనిట్‌కు 50 పైసలు కలెక్టు చేస్తున్నారు. ఇది వాస్తవం అని తెలియజేసుకుంటున్నాను. ఈ రాష్ట్రంలో వ్యవసాయం కోసం గౌరవ శాసనసభ్యులు, రైతులు చెప్పిన తీరువాకే రూ. 400 చేయడం జరిగింది. మరొక విషయం మిమ్మల్ని కోరుతున్నాను. ఈనాడు రాష్ట్రంలో విద్యుత్ థెఫ్టు, పిల్‌ఫరేజ్ విపరీతంగా వుంది. ఇటీవల దానిపైన యాక్షన్ తీసుకుంటున్నాము. జూన్ మాసంలో మొత్తం 10 వేల సర్వీసెస్ యిన్‌స్పెక్టు చేసి రైడ్ చేయడం జరిగింది. 2,200 సర్వీసెస్, అంటే సుమారు 22 శాతం సర్వీసుల విషయంలో థెఫ్టు ఆర్ పిల్‌ఫరేజ్ వుంది. దీని వేల్యూను చూసినట్లయితే ఒక కోటి

ఎనభై లక్షల రూపాయలు వుంది. అదేవిధంగా జూలై నెల రైడ్ చేస్తే 4500 సర్వీసులు చూస్తే థెఫ్ట్ పర్సెంటేజ్ పెరిగింది. ఏవరేజిన 20 నుండి 25 శాతం వరకు థెఫ్ట్ లేదా పిల్ఫరేజ్ వుందని తెలియజేసుకుంటున్నాను. రాష్ట్రం మొత్తం మీద ఆదేశాలు యిచ్చారు. అన్ని మీటర్లకు సీల్సు వేయండని అన్నాము. హైదరాబాదులో వెరిఫై చేస్తే 90 శాతం మీటర్లకు సీల్సు లేవు. రంగారెడ్డి జిల్లాలో కూడా సీల్ వేయలేదు. ఇంతవరకు సీల్ లేకుండా రన్ చేస్తున్నారు. ఎనర్జీ ఆడిటింగ్ పెట్టండని ఆదేశాలు యిచ్చాను. 130 కెవి లైన్సుకు 11 కెవి డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లకు మాత్రమే పెడుతున్నాము. అంతే కాకుండా ఎలక్ట్రానిక్ మీటర్లు పెట్టి, ఎవరూ మ్యానిపులేట్ చేయడానికి వీలులేకుండా కంప్యూటర్లకు కనెక్ట్ చేస్తున్నాము. మీరందరూ సహకరించండి. కొన్ని ప్రాంతాలలో కుక్కింగ్ కొరకు, వేడి నీటికొరకు, డైరెక్టుగా లైన్ నుండి తీసుకొని వాడుకుంటున్నారు. దీని ఫలితంగా విపరీతమైన లోడ్ పడుతోంది. 100 హెచ్‌పి బదులు 200 హెచ్‌పి డ్రా చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు పాడైపోవడం, పంప్‌సెట్స్ చెడిపోవడం, లోవోల్టేజ్ మొదలైన సమస్యలు యిందువల్ల వస్తున్నాయి. మీ అందరి సహాయం వీటిని అరికట్టడంలో కావాలి. హైదరాబాదు నగరంలో అపార్ట్‌మెంట్సులో వుండే వారికి దొంగ కనెక్షన్స్ యిచ్చి డైరెక్టుగా ఒక వ్యక్తి డబ్బు కలెక్టు చేయడం జరిగింది. ఒక అమాయకుడు పోయి పట్టుకుంటే అతను చనిపోవడం జరిగింది. ఆ వ్యక్తిని అరెస్టు చేయండని స్పష్టమైన ఆదేశాలు యిచ్చాను. గౌరవ శాసనసభ్యులు కోఆపరేట్ చేసి, యిటువంటి యిల్లీగల్ కనెక్షన్స్, పిల్ఫరేజ్ లేకుండా చేయాలి. ఆ విధంగా సహకరించండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– పద్ధతి ఏమిటో చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ప్రజలను ఎడ్యుకేట్ చేయండి. ఇలా చేస్తున్నట్లు తెలిస్తే సమాచారం యివ్వండి. మేము చర్య తీసుకుంటాము.

12.30 మ. | శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మా పని అంతా అదేనా సార్?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– తప్పేమి లేదు. గౌరవసభ్యులు అసెంబ్లీలో క్రిటిసైజ్ చేయడమే కాకుండా, కన్‌స్ట్రక్టివ్‌గా పని కూడ చేయాలి. మీరు కూడ అది చేసి, ప్రభుత్వంతో సహకరించాలి. ఛార్జీలు పెంచవద్దని చెప్పడమే కాదు, అక్కడ జరిగే అవకతవకల గురించి, మిగతా విషయాల గురించి కూడ ఆలోచించి, వాటిని అరికట్టేందుకు ప్రయత్నం చేసి, గవర్నమెంట్‌తో సహకరించాలని మనవి చేసుకొంటున్నాను. అట్లాగే రాష్ట్రంలోని మొత్తం పవర్ కన్‌స్యూమర్స్ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. కరెంట్ పిల్ఫరేజ్; థెఫ్ట్‌కు పాల్పడే వారి మీద నిర్దాక్షిణ్యంగా కఠినంగా యాక్షన్ తీసుకొంటామని మీకు నేను తెలియచేసుకొంటున్నాను. ఇందుకు పాల్పడే వారు ఎంత పెద్ద వాళ్ళు అయినా, ఎవరైనా వారి మీద కఠిన చర్యలు తీసుకొంటామని తెలియజేస్తూ, ప్రజలు, రైతులు చెప్పిన దానిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ఛార్జీలు తగ్గించడం జరిగింది. దానిని మీరు అప్రిషియేట్ చేస్తారని ఆశిస్తూ, మీ దగ్గర నుండి సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, .....

Mr. Speaker:- After statement, there will be no discussion.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు, రైతులు ఉపయోగించే పంపుసెట్లు విద్యుత్ ఛార్జీలు తగ్గించినట్లు చెప్పారు కానీ, ఇళ్లలో వాడే విద్యుత్ ఛార్జీల గురించి ఏమి చెప్పలేదు. ముఖ్యంగా నేను మీ దృష్టికి తీసుకొని వచ్చేది ఏమిటంటే, 3 హెచ్.పి.ల వరకు 250 రూ.లు పెంచుతున్నట్లు గతంలో చెప్పారు. దానిని తరువాత 200 రూ.లు చేశారు, ఇప్పుడు మళ్లీ దానిని 150 రూ.లు చేశారు.. సార్, ఇందులో తగ్గించింది ఏమీ లేదు. 50 రూ.లు ఉన్న దానిని 150 రూ.లు చేశారు. సార్, ఇందులో తగ్గించింది ఏమీ లేదు. 50 రూ.లు ఉన్న దానిని 250 రూ.ల వరకు పెంచుకుంటూ పోయి, ఇప్పుడు ఏదో తగ్గించమని చెప్పుకోవడం ఏమి బాగోలేదు. ఒక హెచ్.పి.కి 150 రూ.లు అయితే మూడు హెచ్.పి.ల మోటార్లు ఉపయోగించే రైతుల మీద అదనంగా 300 రూ.ల భారం పడుతుంది .....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

సార్ ... నన్ను చెప్పనీయండి. ముఖ్యమంత్రి అన్ని డిటేల్స్ చెప్పినప్పుడు, మేము ఎందుకు చెప్పకూడదు? అధ్యక్షా, జనార్ధన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒకటి నుండి అయిదు హెచ్.పి.ల వరకు 100 రూ.లు, 10 హెచ్.పి.ల వరకు 400 రూ.ల వరకు ఛార్జి వేయడం జరిగింది. ఇప్పుడు మీరు చేసింది కూడ కాంగ్రెస్ వాళ్లు చేసిందేనని ఒప్పుకొంటున్నారా, చెప్పండి. సార్, జనార్ధన్‌రెడ్డిగారు ఒక హెచ్.పి.కి 100 రూ.లు చేస్తే, అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ఈ ముఖ్యమంత్రిగారు .....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

సార్ ఇదేమిటి సార్? నేను మాట్లాడాలా వద్దా.

Mr. Speaker:- You please conclude.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- జనార్ధన్‌రెడ్డిగారు హెచ్.పి.కి 100 రూ.లు చేస్తే, ముఖ్యమంత్రిగారు ఇక్కడ (ప్రతిపక్షం వైపు) ఉన్నప్పుడు పోరాటం చేస్తామన్నారు. అప్పుడు ఆయన మాట్లాడితే, పోరాటం, ఇప్పుడు నేను మాట్లాడితే పొందాగా లేదని చెపుతారా? ఆ తరువాత విజయభాస్కరరెడ్డిగారు వచ్చిన తరువాత 75 రూ.లు చేస్తే, అది కూడ ఎక్కువగా ఉందని వాళ్లు విమర్శించారు. అటువంటిది, ఈ రోజు 50 రూ.లు నుండి 150 రూ.లకు పెంచి, తగ్గించామంటున్నారు. ఇది ఏ మాత్రం తగ్గింపు కానే కాదు. పెంచడం తప్ప.

(బెల్)

వినండి సార్... రైతుల మీద మీరు అదనంగా 350 రూ.ల భారం వేశారు. అదేవిధంగా వాటర్ సెస్ పెంచారు. దాని గురించి ఏమీ చెప్పలేదు .....

(బెల్)

మిస్టర్ స్పీకర్:– స్టేట్‌మెంట్ తరువాత డిస్కషన్ ఉండదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సార్, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలోని మీటర్స్‌కు సీల్ లేవని చెప్పడం జరిగింది. ఈ జిల్లాల ప్రజల్ని చాలా తప్పుగా చిత్రీకరించడం జరిగింది. ఈ రెండు జిల్లాల ప్రజలే కరెంట్ దొంగతనం చేస్తున్నట్లుగా చెప్పడం జరిగింది. వారి మీద నింద వేయడం జరిగింది .....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అభ్యంతరం)

మీరు రేట్లు పెంచారే తప్ప, తగ్గించింది లేదని మా పార్టీ తరఫున మనవిచేసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్:– నాగేశ్వరరావుగారూ, మాట్లాడండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఈ ప్రభుత్వం అన్నిటికి సిద్ధపడి ఒకసారి రేట్లు పెంచింది. ఈవేళ మళ్లీ వారు స్పందించారు. దేశానికి వెన్నముక, అన్నదాతలైన రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని, అట్లాగే వివిధ పార్టీల ఎం.ఎల్.ఏ.లు ఇచ్చిన సలహాలను, అట్లాగే ప్రజలు ఇచ్చిన విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకొని, విద్యుత్ ఛార్జీలను తగ్గించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం పట్ల నేను అభినందిస్తున్నాను.

(అధికార పక్షం నుండి హర్షం)

సార్, మంచిని మంచిగా చెప్పుకోవాలి. చెడు జరిగినపుడు అందరితోబాటు విమర్శిస్తాం. ఈ రోజు రైతులకు కొంత రిలీఫ్ వచ్చింది. దానిని అభినందించకుండా ఎట్లా ఉంటామండీ? My friend Janardhan Reddy should appreciate. Whatever it is. నా కోరిక అది. ఆయన అప్రిషియేట్ చేయకపోతే ఆయన ఇష్టం. ఏ మేరకు అయినా రైతుకు కొంత రిలీఫ్ వచ్చింది. ఈ ప్రభుత్వాన్ని, చంద్రబాబునాయుడిని అభినందిస్తున్నాం ఇంకా రాబోయే రోజుల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా ఉన్నప్పుడు, మేము అనేక సజేషన్స్ ఇచ్చాం, వాటిని కూడ పరిశీలించి, అమలు చేసేందుకు ప్రయత్నించాలని చెపుతూ, మా పార్టీ తరఫున వారికి అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు రైతుల యొక్క విజ్ఞప్తులను, ప్రతిపక్షాలు చేసిన సూచనల్ని, సలహాల్ని దృష్టిలో ఉంచుకొని, వ్యవసాయ రంగానికిచ్చే విద్యుత్ ఛార్జీలు తగ్గించినందుకు అభినందిస్తున్నాను. వారు చేసింది మంచిదే

సంతోషం. అయితే అదే సందర్భంలో ముఖ్యమంత్రిగారికి ఒక విషయం విజ్ఞప్తి చేస్తున్నాను. పేదవాళ్ళకిచ్చే సబ్సిడీ బియ్యం గురించి కూడ ఆలోచించమని. ఈ విషయంలో మేము పదే పదే విజ్ఞప్తి చేశాం. పేదవాళ్ళకు తగ్గించిన బియ్యం కోటాను తిరిగి 25 కిలోలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. పైగా మీకు సెంట్రల్ గవర్నమెంట్ నుండి ఒక్కొక్క కార్డుకు 10 కిలోల చొప్పున ఎటూ తిరిగి ఇస్తున్నది. అంటే మూడవ వంతు మీకు వస్తున్నది. మళ్ళీ మీకు ఇష్యూ ప్రైస్‌లో తగ్గించి ఇస్తుంది. కాబట్టి వారి గురించి కూడ మీరు చెప్పకపోవడం విచారకరం -----

(బెల్)

నన్ను చెప్పనీయండి. తొందరపడవలసిన పనిలేదు. మీరు మంచి చేస్తే, మంచి చేశారని చెపుతాం. సరైన దారిలో పయనించకపోతే, పయనించడం లేదని చెపుతాం. అది తప్పు ఎట్లా అవుతుందో? నాకు అర్థం కావడం లేదు. అదేవిధంగా విద్యుత్‌ఛార్జీల విషయంలో డొమెస్టిక్ వాడకంలో 50 యూనిట్ల వరకు 40 రూ.లు పడుతుంది. 51వ యూనిట్ నుండి 61 రూ.లు అవుతుంది. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో కూడ ప్రకటన చేస్తే మంచిది. పూరి గుడిసె వాళ్ళు ఉపయోగించే విద్యుత్ గురించి మాట్లాడకపోవడం చాల అన్యాయం అవుతుంది. దయచేసి, దానిని దృష్టిలో ఉంచుకొని, వారి గురించి కూడ ప్రకటన చేయుమని కోరుతూ, రైతుల విషయంలో ఛార్జీలు తగ్గించినందుకు అభినందనలు తెలియజేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సార్, ముఖ్యమంత్రిగారు ఈవేళ ఇచ్చినటువంటి ప్రకటన కేవలం రాష్ట్రంలో వస్తున్నటువంటి రైతుల ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకొని, ఆ ఉద్యమం మీద కొంత నీళ్ళు చల్లి, దానిని శాంతింప చేయడం కోసమే చేస్తున్నటువంటి ప్రయత్నమే అయినా అభినందనీయమే. ముఖ్యమంత్రిగారే రేట్లు ప్రకటిస్తారు. ఎలక్ట్రిసిటీ బోర్డు ఆఫీసర్లను చెప్పి పెంచుతారు. వారే విమర్శిస్తారు. తిరిగి వారే తగ్గిస్తారు. తగ్గించి, ఆ ... ప్రతిపక్షాలు అభినందించక ఏమి చేస్తారు అనే పద్ధతిలో ఉండటం సరైన పద్ధతి కాదు. ఈ విధంగా మీరు రోజుకొక మెట్టు దిగుతూ, ఈ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యేలోగా, మీరు ఏవయితే ఛార్జీలు పెంచారో వివిధ పద్దుల క్రింద, వాటన్నింటిని రెడ్యూస్ చేయాలని నేను అర్థిస్తున్నాను.

12.40 దీనివల్ల రైతాంగానికి ఎటువంటి లాభమూ రాదు. నేటి తీరువా, వల్ల డైరెక్టుగా
ము. రైతుకు బెనిఫిట్ ఏమీ రావడం లేదు. క్యుములేటివ్ ఎఫెక్టు యిదివరకు వుంది. గృహ అవసరాల విద్యుత్ విషయంలో ప్రతి ఉద్యోగి మీద రూ. 800 నుంచి రూ. 1000 వరకూ అదనపు భారం పడుతోంది. 3 సంవత్సరాల బిల్లింగ్ సిస్టం వల్ల లెక్కలు సరిగా లేవు. వీటన్నిటిని సమూలంగా చర్చించి, ఉపసంహరించుకుంటే తప్పకుండా ముఖ్యమంత్రి అభినందనీయుడు. ఈ విధంగా పెంచిన వాటిని అన్నింటిని తగ్గించి స్టాటస్‌కో యాంటీని మెయిన్‌టెయిన్ చేయాలని మేము కోరుతున్నాం.

Sri Asaduddin Owaisi:- Speaker Sir, since the review of power tariff regarding agriculture sector has been made, I would like to point out onething. In slum areas of the twin cities, consumers were being charged Rs. 100/- approximately for getting electricity meter for one tube light and three bulbs till recently. Now, it has been increased to Rs. 800/- When the Govt. is committed to the upliftment of the poor, this hike is not proper. I therefore, request to look into this matter. Regarding illegal connections, in the guise of it, the APSEB is raiding and imposing heavy fines. This should also be looked into.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం ప్రెస్టేజికి పోకుండా రైతుల గురించి ఆలోచించి, టారిఫ్‌ను రెడ్యూస్ చేసినందుకు అభినందిస్తూ, యిప్పుడు సప్లయి చేస్తున్న కరెంటు 9 గంటలు సరిపోదు, అది కూడా సరిగ్గా యివ్వడం లేదు. అసౌకర్యంగా వుంది. కనీసం 14 గంటలైనా యివ్వాలి. అదేవిధంగా బియ్యం, నీటితీరువా విషయాల గురించి కూడా ముఖ్యమంత్రిగారికి చెప్పడం జరిగింది. ప్రజల కష్టనష్టాలను సానుభూతితో ఆలోచించి యింకా తగ్గించడానికి చూడాలని కోరుతున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి (కాళహస్తి):- అధ్యక్షా, యిది రైతులకు వెసులుబాటు కలిగించేలా వుంది. రైతులు ఉద్యమాలు చేయాలనుకోవడం లేదు, కరెంటు రేటు పెంచినప్పటికీ సక్రమంగా వస్తే చాలుననే పద్ధతిలో వున్నారు. ఉద్యమాలు వాస్తవం కాదు. శాసనసభ్యులందరూ రైతాంగం నుంచి వచ్చినవారమే, రైతులకు మనకంటే రిప్రజెంటేటివ్లు ఎవరూ లేరు. వాస్తవానికి 9 గంటలు కరెంటు యిచ్చి, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను 24 గంటలలో రిప్లేస్ చేసి, లోవోల్టేజి లేకుండా మోటర్లు కాలిపోకుండా రక్షించగలిగితే చాలునని వారంటున్నారు. అయినప్పటికీ ఈ రోజు భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ, బిజెపి గాని కాంగ్రెసస్ గాని పాలించే రాష్ట్రాలలో గాని ఈ విధంగా యివ్వలేదు. శ్లాబ్ సిస్టమ్ బాగుందంటున్నారు. కరెంటు లో వోల్టేజి లేకుండా, ప్రైర్లు ఎండిపోకుండా చూస్తే బాగుంటుంది. జనార్ధన్‌రెడ్డిగారు కూడా అభినందిస్తే బాగుండేది. ఎరువుల ధరలు విపరీతంగా పెంచారు. యునైటెడ్ ఫ్రంటు గవర్నమెంటు వెంటనే నూరు రూపాయలు తగ్గించింది. ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయాన్ని బలపరుస్తూ, అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, ఒక నిముషం.

Mr. Speaker:- For the statement given by the Chief Minister, where is the question of asking so many clarifications?

One Member from each party has already sought clarifications. We have to go for Budget discussion. Let us not deviate from the procedure.

Sri K. Bapiraju:- There is nothing wrong if second Member is given opportunity. You should permit us to express our opinion also.

Mr. Speaker:- If I go permitting everyone, we will lose time. I am concerned about the time. We are unable to discuss on the Budget. What is the meaning of summoning of the House? You should have time conscious.

Sri P. Ashok Gajapathi Raju:- Let us go to Budget discussion sir. Once again, I am requesting the Hon'ble Members and the Floor leaders to confine their time for budget discussion.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- థాంక్యూ సార్. గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేస్తూ పెంచిన విద్యుత్ ఛార్జీల పైన సుమారుగా రూ. 56 కోట్ల వరకూ తగ్గించినట్లు ప్రకటించారు. ఎలక్ట్రిసిటీ బోర్డు ద్వారా రూ. 642 కోట్లు 8 మాసాలకు పెంచామని అన్నారు. ఆ లెక్క ప్రకారం రూ. 963 కోట్లు అవుతుంది. అంత ఆదాయం వస్తుంది. సుమారు వెయ్యి కోట్లకు పెంచి, యిప్పుడు రూ. 56 కోట్లు మాత్రమే తగ్గించి చెప్పారు. ఇది కేవలం 5 శాతం మాత్రమే. మొదటి నుంచి స్పష్టంగా కోరుతున్నాం. పువ్వాడ నాగేశ్వరరావుగారు కూడా అభినందించాలని మమ్మల్ని కోరారు. కాంగ్రెసు పార్టీ మొదటి నుంచీ ముఖ్యమంత్రి మంచి నిర్ణయాలు తీసుకున్నపుడల్లా అభినందిస్తున్నాము.

12.50 మ. అధ్యక్షా, మీరు రేపు గ్రామలకు వెళితే తెలుస్తుంది. రైతులే మీకు జవాబు చెబుతారు. నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

(అంతరాయం)

ముందు వారిని కంట్రోల్ చేయండి సార్. మాట మాటకు అడ్డం వస్తున్నారు. నేను ముఖ్యమంత్రిగారిని కోరేది ఈ పెంచిన చార్జీలు రూ. 1000 కోట్లకు కేవలం రూ. 54 కోట్లు తగ్గించడం సమంజసం కాదు. దీనిపై పునరాలోచన చేసి వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. ఇది ఏ మాత్రం సమంజసం కాదు అధ్యక్షా.

శ్రీ జోత్యుల వెంకట అప్పారావు (జగ్గంపేట):- అధ్యక్షా, ఈనాడు ముఖ్యమంత్రిగారు తీసుకొన్న నిర్ణయం చాలా హర్షించదగింది. మెట్టప్రాంత ప్రతినిధిగా, మెట్ట ప్రాంతపు రైతుగా, విద్యుత్ వ్యవసాయ పంపుసెట్లు వాడే వ్యవసాయదారునిగా నా సంతోషం వ్యక్తం చేస్తున్నాను. రాష్ట్ర ఆర్థికపరిస్థితి అస్తవ్యస్థంగా ఉన్న పరిస్థితిలో ఈ భారం నుండి కొంతయినా తగ్గించే నిర్ణయం తీసుకొన్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ, తూర్పు గోదావరి జిల్లా రైతాంగంతో కూడా ఈ మేరకు మాట్లాడడం జరిగినందున వారు కూడా హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకొన్నందుకు ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

డాక్టర్ ఎ. చంద్రశేఖర్:- అధ్యక్షా, కొత్తగా పెట్టిన వ్యవసాయ విద్యుత్ రేట్లు తగ్గిస్తున్నట్లు గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు సభలో చేసిన స్టేట్‌మెంటు పట్ల సంపూర్ణమయిన హర్షం వ్యక్తం చేస్తున్నాను. ఇదే సమస్య మీద గౌరవనీయులైన జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడారు. మిత్రులు మాట్లాడారు. ఈ రోజు విద్యుత్‌కు సంబంధించి రాష్ట్రం ముందు వున్న సమస్యలు రెండు. రైతాంగం పంటలు కాపాడడానికి దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా మెరుగయిన విద్యుత్ సేవలు అందించడం, లేక ఒక్కొక్క పద్ధతిలో బిల్లులు పెంచుకుంటూ, మునిగిపోతున్న విద్యుత్ బోర్డును చూస్తూ ప్రేక్షక పాత్ర వహించడమా అనేది నిర్ణయించాలి. ఇందులో గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు స్పందించారు. చాలా సంతోషం. గత ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్ర చరిత్రలో ఎన్నడులేని విధంగా 15 వేల ట్రాన్స్‌ఫార్మర్లు సమకూర్చి వేలాది మోటార్లు కాలిపోకుండా కాపాడి. వారు నష్టపోకుండా రక్షించినందుకు ఒక మాట కూడా కాంగ్రెస్ మిత్రుల నుండి దానిని హర్షం, మెప్పు కాలేదు. ఒక్క నిర్మాణాత్మకమయిన సూచన కూడా ఇవ్వలేదు. వాస్తవ దృక్పథంతో పరిశీలించి ప్రతిపక్షాల డిమాండును ముఖ్యమంత్రికి చెప్పారు, శాసనసభా పక్ష సమావేశంలో మేము చెప్పాము, రైతులు కూడా చెప్పారు. దానిని గమనించి బాధ్యతాయుతమయిన తీర్పుతో ముఖ్యమంత్రిగారి నిర్ణయం ఏకగ్రీవంగా ఆమోదించాలని దీనిని ఇంకా రాజకీయం చేయడం అనేది ప్రజలు క్షమించరని, దీనిని గమనించాలని కోరుతూ, ముఖ్యమంత్రిగారిని అభినందిస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, ఇది రాజకీయం చేసే ప్రసక్తి లేదు. ఇది రాజకీయం చేస్తే అంతకంటే దురదృష్టం ఇంకొకటి లేదు. తమ ద్వారా ముఖ్యమంత్రిగారి బాధ్యత గురించి, ప్రజల యొక్క బాగోగుల గురించి చెప్పుకొంటున్నాము. నేను కూడా రైతులకు ఇచ్చిన సబ్సిడీ మళ్ళీ తగ్గించిన విషయంలో తమ ద్వారా కోరేది, తమకున్న ఎక్స్‌పీరియన్స్ నాకు లేకపోయినా, కొంచెం ఎక్స్‌పీరియన్స్ సంపాదించి నిష్కల్మషమయిన మనుసుతో మాట్లాడుతున్నాను. రైతులు రాజకీయాలకు అతీతంగా వుండాలని వారిని ఏ రాజకీయ నాయకుడు ఎంటర్‌టెయిన్ చేయవద్దని కోరుకొంటున్నారు. మీకు ఇచ్చిన అర్జీలను మరల మీరే తగ్గించి 10 తగ్గించాము, 50 తగ్గించాము కాబట్టి వాళ్ళు కన్విన్స్ అయినారు అని ఎవరో చెబితే అది నిజం అనుకోకండి. రాష్ట్రం అంతా తిరగాలి. మీరు వెస్ట్ గోదావరి విషయంలో కన్విన్స్ చేస్తే శాశ్వతంగా రాజకీయాల నుండి

వెళ్లిపోతాను. ఇక అసెంబ్లీలో కాలుపెట్టను అని మనవిచేస్తున్నాను. అంతేకానీ మా బోటి వారి మాటలు మీరు నిజం అని నమ్మితే అది చాలా పొరబాటు. మీరు అబెయన్స్‌లో పెట్టుకొని కాంట్రవర్సీ తీసుకోండి. నేను మీ శ్రేయస్సు గురించి చెబుతున్నాను. రైతుల ద్వారా చెబుతున్నాను. అర్థం చేసుకోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, నేను గౌరవసభ్యులందరూ అప్రిషియేట్ చేస్తారని అనుకొన్నాము. బాపిరాజుగారు ఇంకా బాధపడిపోయినట్లు మాట్లాడారు. నేను రైతులతో మాట్లాడుతున్నాను. వాస్తవాన్ని ఎక్స్‌ప్లెయిన్ చేశాను. నేను ఒక్కటే విషయం చెబుతున్నాను. ఈ రోజు కాంగ్రెస్ వాళ్ళు దీనిమీద మాట్లాడుతున్నారు, బి.జె.పి. ఇంకా ఎక్కువగా మాట్లాడుతున్నారు. మా మిత్రపక్షాలు సి.పి.ఎం. ఈ విషయంలో మాట్లాడు తున్నారు. సి.పి.ఐ. వారు కొన్ని సజెషన్స్ ఇచ్చారు. మీరు ఒక పనిచేయండి 100 మంది రైతులను తీసుకొని వెస్ట్‌బెంగాల్, కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలు చూచి, ఆ తరువాత ఏ విధంగా వేయమంటే అట్లా వేస్తాము. ఎందుకంటే మాకు బాధ్యత ఉంది కాబట్టి చెబుతున్నాను. వారు ఏమంటున్నారంటే అందుకే మేము కాంగ్రెస్ వారిని ఈ ప్రక్కకు కూడా రానివ్వడంలేదు. వాళ్ళు ఉండి ఇదంతా చేశారని రైతులు అంటున్నారు. ఇది వాస్తవం. రియాలిటీ మాట్లాడాలి కానీ అసెంబ్లీలో కూర్చొని, మీ గవర్నమెంట్ ఉంది, మేము అపోజిషన్‌లో ఉన్నాము కాబట్టి తగ్గించాలి అంటే సమాధానం చెప్పలేము. ఈ రోజు ఎ.పి.ఎస్.ఇ.బి. పరిస్థితి .....

శ్రీ కె. బాపిరాజు:– ఆ మాట నేను అనలేదు. తగ్గించాలనే మాట అనలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– వివిధ రైతు ప్రతినిధులతో మాట్లాడుతున్నాను. మొన్న మాట్లాడాను, నిన్న మాట్లాడాను, వెస్ట్ గోదావరి, కృష్ణా, ఈస్ట్ గోదావరి రైతులతో మాట్లాడాను. మా పార్టీతో మూడు రోజులు మీటింగ్ పెట్టుకొని మాట్లాడాను. మిత్రపక్షాలతో మాట్లాడాను. ఈ ఫీడ్‌బ్యాక్ అంతా తీసుకొన్నాను. కంప్యూటరైజ్ చేయబడింది. చంద్రశేఖర్‌గారు చెప్పినట్లు కరంటు ఇవ్వడమూ, లేకుండా చేయడమూ అనే రెండు సమస్యలు మనవద్ద వున్నాయి. రైతులకు కూడా ఖచ్చితంగా 9 గంటలయినా ఇచ్చి, లోవోల్టేజి లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో 14 వేల ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చాము. రైతులు పంటలు వేసుకొని ఈ పంటలు చేతికి వస్తాయా లేదా అని భయపడే సందర్భంలో నేను ఏ రోజుకు ఆ రోజు పవర్ స్టేషన్లను మానిటర్ చేస్తూ ఏ రోజు సమాచారం ఆ రోజు తెప్పించుకొంటున్నాను. దానిని కంప్యూటరైజ్ చేస్తున్నాము. దీని మీద ఏ ఇన్ఫర్మేషన్ కావాలన్నా ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము. ఈ విధంగా మానిటర్ చేస్తూ వారిని ఆదుకొన్నాము. ప్రజలు వాస్తవాలు తెలుసుకొన్నారు. ఇంకొకటి రంగారెడ్డి, హైదరాబాద్ కన్స్యూమర్స్ సెల్‌ను అవమానం చేస్తున్నారు అని ఒక మాట అన్నారు. ప్రతి జిల్లాను థరోగా చెక్ చేస్తే ఈ ఇన్ఫర్మేషన్ వచ్చింది అని తెలియజేసుకొంటున్నాను. ఏదో మా వూరిలో చేస్తున్నారు, హైదరాబాద్‌లో చేస్తున్నారు, వారి మీద యాక్షన్ తీసుకోవాలి అని అన్నారు. ఎటువంటి పక్షపాతం లేకుండా హైదరాబాద్ కానీ, చిత్తూరు కానీ, నల్గొండ కానీ ఎక్కడ

అనే సమస్య లేకుండా అన్ని చోట్ల ఆ పరిస్థితులకు సరిపడే విధంగా చేస్తున్నాము. అంతేకాదు. రాష్ట్రం మొత్తానికి ఈ సదుపాయలు చేయాలనే ధృడసంకల్పంతో ఉన్నాము. అది చేయలేకపోతే ఎ.పి.యస్.ఇ.బి. మొత్తం సిక్ అవుతుంది.

1.00 మ. సిక్ అయిపోయి బి.ఐ.ఎఫ్.ఆర్. కంపెనీ మాదిరిగా తయారయ్యే పరిస్థితి వచ్చింది. ఆల్విన్ ఇంకా మిగిలినవి మనం చూస్తున్నాము. ఆ స్టేజ్‌కు కంపెనీని పోనివ్వకండి. ఆ విధంగా చేయకుండా, రాజకీయాలకు అతీతంగా దీనిని స్ట్రీమ్‌లైన్ చేయవలసిన అవసరం ఉంది. బోడేపూడి వారు మాట్లాడుతూ, పేదవారికోసం ఒక మాట మాట్లాడ లేదని చెప్పారు. నాకు కూడా ఆవేదన ఉంది. బాధ ఉంది. ఈ రోజు రైతులకు మీటర్ పెట్టడానికి రూ. 50/– నుంచి 550/–ల వరకు పెంచాము కాబట్టి కొంతవరకు వెసులు బాటు కల్పించాలని ఇచ్చాము. ఇక్కడ మీరు ఈ విషయం మాట్లాడుతున్నారు, బయట దీనికి డబ్బులు ఇవ్వండి, ఎంప్లాయీస్‌కు డబ్బులు ఇవ్వండని, డెవలప్‌మెంట్‌కు డబ్బులు ఇవ్వండని మీరు మాట్లాడుతున్నారు. మార్నింగ్ కూడా చూశాను. ప్రాజెక్టుకు డబ్బులు ఇవ్వలేదని చెబుతున్నారు.

మనం ఎంత కలెక్ట్ చేస్తున్నామో, అందులో ఒక్క పైసా కూడా మిస్–అప్రాప్రియేషన్ లేకుండా ఖర్చు పెడుతున్నామా, ఆలోచించండి. రేషనలైజ్ చేస్తున్నామా లేదా అని ఆలోచించండి. తప్పులు ఉంటే చెప్పండి. కాని, అన్నీ ఒకేసారి చేయాలంటే సాధ్యం కాదు. నేను ఒక్కటే కోరుతున్నాను. పేదవాడి కోసం ఏమేమి చెయ్యాలో అన్ని కార్య క్రమాలూ డిస్కస్ చేద్దాం. దయచేసి ఇప్పటికైనా సరే మీరు గవర్నమెంటుతో సహకరించ వలసిందిగా కోరుతూ, 2వ స్టేట్‌మెంట్ విషయానికి వస్తున్నాను.

(అంతరాయం)

బోడేపూడిగారూ, ఒక్క విషయం. వాటర్ సెస్ గురించి కూడా కొన్ని చోట్ల డిస్కషన్ వస్తోంది. నేను ఈ సెషన్‌లోనే ఆ బిల్లు కూడా తీసుకువస్తున్నాను. వాటర్ సెస్ ప్లస్ కరెంటు ఛార్జీలు పే చేసే రైతులున్నారు. ఎందుకంటే డ్రైనేజ్ నుంచి నీరు తీసుకొచ్చి చేపల చెరువుకు లిఫ్టు చేసుకోవడం ... ఆ విధంగా వాటర్ సెస్, కరెంట్ ఛార్జీస్ వేస్తున్నాము. కొన్ని కొన్ని సమస్యలు – 2, 3 నెలలు వాటర్ వస్తోంది. మిగిలిన 3 నెలలు కరెంట్ వాడు కుంటున్నారు. అటువంటి అనామలీస్ అన్నీ చర్చించి, తప్పకుండా వారికి కూడా న్యాయం ఏ విధంగా చెయ్యాలో, ఆ విధంగా చేస్తామని తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ముఖ్యమంత్రిగారు రైతులను 150 మందిని 3 రాష్ట్రాలకు పంపడం జరుగుతుందని, పంపిన తరువాత అంతా చూసి రమ్మని చెప్పినట్లుగా వారు చెప్పడం జరిగింది. పార్లమెంటు ఎలక్షన్లకు ముందు ఇక్కడ ప్రజలకు వాగ్దానం చేయకముందు ముఖ్యమంత్రిగారు అక్కడ అంతా తిరిగి వాగ్దానం చేస్తే బాగుండేది.

వాగ్దానం చేసి ఓట్లు తీసుకున్న తరువాత, పార్లమెంటు ఎలక్షన్లు అయిపోయిన తరువాత ఈ విధంగా చెప్పడం మంచిది కాదు. ఈ రోజు రైతులలో చాలా ఆందోళన ఉంది. బాపిరాజుగారు చెప్పడం జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోని తెలంగాణా, రాయలసీమ, ఆంధ్రప్రాంతాలలోని ప్రజలు తీవ్రమైన ఆందోళనతో ఉన్నారు. ఈ రేట్లు పెరగడం గురించి. విద్యుత్ ఛార్జీలు రూ. 50/– నుంచి రూ. 150/– వరకు పెంచారు. 10 హెచ్.పి. మోటారుకు రూ. 400/– చొప్పున 4,000/– పెరిగింది. నెట్. రూ. 3,500/– పెరిగిపోయింది. నేను మనవిచేసేదేమంటే, ఇది తగ్గించడం కాదు, పెంచిన దానిని వారు వెంటనే విత్‌డ్రా చేయాలి. మీరు వాగ్దానం చేశారు, రైతులకు, పేద ప్రజలకు కిలో రూ. 2.00 బియ్యం ఇస్తామని వాగ్దానం చేసి, దానిని రూ. 3.50 లకు పెంచారు. అవన్నీ ఇంతకు ముందున్న విధంగానే ఉంచాలని కోరుతున్నాం. డొమెస్టిక్ కరెంట్ రేట్లు కూడా తగ్గించలేదు. దీనికి ప్రొటెస్ట్‌గా మేము వాకౌట్ చేస్తున్నాం.

(కాంగ్రెసు పార్టీకి చెందిన సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

(అంతరాయం)

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, మేము ప్రభుత్వానికి పదే పదే విజ్ఞప్తి చేశాము. ఏ ప్రభుత్వమైనా పన్నులు వేయకుండా నడవదని చెప్పాము. పద్ధతి ప్రకారం ఉండాలని చెప్పాము. పేదవారికి ఏమీ చేయలేదనేది మా బలమైన అభిప్రాయం. మీరు ఎప్పుడూ అదే అడుగుతారు అంటే, ఏమి చేస్తాం? ప్రభుత్వాన్ని అడుగుతాం, డబ్బులిమ్మని. ఖర్చు పెట్టమని చెప్పాము. ప్రభుత్వం పన్నులు వేయవద్దని చెప్పడం లేదు. ప్రభుత్వం పేదవారికి కనీసం ఆదుకోడానికి ప్రయత్నం చేయనందుకు నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తోంది.

(సి.పి.ఎం. పార్టీకి చెందిన సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇచ్చిన వివరణవల్ల మిత్రులకు వాకౌట్ చేసే అవకాశం దొరికింది. ముఖ్యమంత్రిగారు వివరణ ఇవ్వకపోయి నట్లయితే, బహుశ ఈ చర్చ వచ్చేది కాదు. ముఖ్యమంత్రిగారు సభా నాయకుడు, అంతే కాకుండా ప్రతిపక్షాలలో వారికి సరియైన మద్దతు ఉంది. రికగ్నైజ్ అపోజిషన్ – ప్రధాన ప్రతిపక్షం లేదు. కాబట్టి వారు కొన్ని సందర్భాలలో విధానాలను రూపొందించడం, అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న వ్యవస్థను విమర్శించడం, పరిష్కారాల కోసం అన్వేషించడం చేస్తున్నారు. దానిని నేను అభినందిస్తున్నాను. బడ్జెట్ చర్చలు జరుగుతున్నాయి. అప్రోప్రియేషన్ బిల్లులో ఇది ఇమిడి ఉంది. బడ్జెట్‌కు సంబంధించిన అంశాన్ని బడ్జెట్ సమావేశాలలో కూడా చర్చ జరగకముందే, కేవలం ఉపశమనం కలిగించడం కోసం ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం అనే విషయాన్ని కొంతమటుకు నేను అభినందిస్తున్నాను. కాని ఇది సక్రమమైన పద్ధతి కాదు. ముఖ్యమంత్రిగారు మళ్లీ

వివరంగా ఆలోచించి - ఎందుకంటే బడ్జెట్ కన్నా ముందు డిమాండ్లు, అవి చర్చించ బోతున్నాము. కాబట్టి గతంలో 2 రోజుల క్రితం ఒక డిమాండు చేయడం జరిగింది. పెంచినవన్నీ ఈ సెషన్స్ అయ్యే వరకు అబేయన్స్‌లో పెట్టాలని, దాని తరువాత సంపూర్ణమైన నిర్ణయం తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఒక విధంగా ఆలోచిస్తే కొంత బాధగా ఉంది. నేను ఇక్కడ ఈ హౌస్‌లోనే కాకుండా రాష్ట్ర ప్రజలకు ఎప్పుడూ సంజాయిషీ ఇవ్వ వలసిన అవసరం ఉంది. మంచి కాని, చెడు కాని, అందరి పరిస్థితిని, ఎప్పటికప్పుడు సమీక్ష చేసేది ప్రజలు. కాంగ్రెసు పార్టీని చూస్తున్నాను, నాకు ఎంతో బాధగా ఉంది, జాలి కూడా వేస్తోంది. ఎందుకంటే, 1992లో రూ. 400/-ల వరకు వారే పెంచి మళ్లీ అదే విషయం మీద వాకౌట్ చేసే హక్కు ఎవరిచ్చారు? 4, 5 గంటల కంటే ఎక్కువ సమయం కరెంటు ఇవ్వకుండా, అస్తవ్యస్తంగా కరెంటు ఇచ్చి, రాష్ట్ర రైతాంగాన్ని నడుం విరగొట్టిన వ్యక్తులు వీరు. ఇదే పార్టీ మధ్యప్రదేశ్‌లో 50 పైసల చొప్పున వసూలు చేస్తున్నారు. పంజాబ్‌లో ఇంకా ఎక్కువ వసూలు చేస్తున్నారు. మీకు ఏ మాత్రం రైతాంగం మీద ప్రేమ ఉంటే, అక్కడ ఎందుకు చేయకూడదని అడుగుతున్నాను. కాంగ్రెస్ పార్టీ వారు ఒకటే ఒకటి - మేము ఔను అంటే కాదని అనాలి, దానికి ఆలోచన ఏమీ ఉండదు. అదే పద్ధతిలో ఆర్గ్యూ చేస్తున్నారు, ప్రజలే నిర్ణయిస్తారు. బి.జె.పి. మిత్రులు నిరసన వ్యక్తం చేసి కూర్చున్నారు. మీ రాష్ట్రాలు కూడా ఉన్నాయి. మీ రాష్ట్రాలలో ఎందుకు చూడరు? ఎందుకు ఫోన్ చేసి ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకోరు? అక్కడొక న్యాయం, ఇక్కడొక న్యాయమూనా అని అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అక్కడ తెలుగుదేశం పార్టీ ఎందుకు ప్రారంభం చేయరని నేను అడుగుతున్నాను.

(నవ్వులు)

1.10 మ. శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అక్కడ ఫెడరల్ ఫ్రంటులో భాగస్వాములు తప్పకుండా వస్తారు. వారిని మేము ఎంకరేజ్ చేస్తాము. మీకు అనుమానాలు అవసరం లేదు. మీ బి.జె.పి. పార్టీకి వ్యతిరేకంగా, ఫెడరల్ ఫ్రెంటులో భాగస్వాములను ఎంకరేజ్ చేస్తాము. మీకు ఏ మాత్రం సందేహం వద్దు.

మా మిత్రపక్షమైన సి.పి.ఎం. వారికి వాస్తవాలు ఇక్కడా చెప్పాము, బయటా చెప్పాము. వెస్ట్ బెంగాల్‌లో 5 హార్స్ పవర్ వరకు స్లాబ్ రేటు పెట్టి అంతకంటే పైకి వెళితే 65 పైసలు యూనిట్‌కి కలెక్ట్ చేస్తున్నారు. మనం వ్యవసాయానికి 52 శాతం పవర్ ఉపయోగిస్తుంటే వారు అక్కడ 15 నుంచి 20 శాతం మాత్రమే వ్యవసాయానికి ఉప యోగిస్తున్నారు. అయినప్పటికీ 65 పైసలు అక్కడ యూనిట్‌కి వసూలు చేస్తున్నారు. మధ్య తరగతి వారిపై మనం యూనిట్‌కి 80 పైసలు వసూలు చేస్తుండగా, వెస్ట్ బెంగాల్‌లో

90 పైసలు వసూలు చేస్తున్న మాట వాస్తవం. వారు (సి.పి.ఎం.) కూడా మా పైన ఏ మాత్రం దయ లేకుండా ఇక్కడ వాకౌట్ చేయడంతో నేను బాధపడుతున్నాను. ఏదేమైనప్పటికీ వాస్తవాలను వారు గ్రహించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక్కడ ఉన్న వారిలో కొందర్ని నేను కన్విన్స్ చేయలేకపోవచ్చు. కానీ రాష్ట్ర ప్రజానీకాన్ని, రైతులను నేను కన్విన్స్ చేయగల్గుతానన్న నమ్మకం నాకు ఉంది. నేను సిన్సియర్‌గా ఎఫర్ట్స్ పెడుతున్నాను అన్న నమ్మకం వారికి ఉంది. క్వాలిటీ ఇవ్వడానికి, కరెంటు సక్రమంగా అందజేయడానికి ఈ డెసిషన్ తీసుకోవడం జరిగిందని రైతులకు నేను తెలియజేస్తున్నాను. ట్రాన్స్‌ఫారంల విషయం, కరంటు సక్రమంగా సప్లయి చేయడానికి అన్ని చర్యలు చేపట్టి కృషి చేస్తాను. ఈ విషయాన్ని మంచి సహృదయముతో తీసుకొని మమ్ములను ఆశీర్వదించాలని, ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రాష్ట్ర ప్రజలను కోరుతున్నాను.

అధ్యక్షా, ఇప్పటికైనా కాంగ్రెస్ మిత్రులు ఇక్కడికి వచ్చి ఈ మంచి కార్యక్రమంలో అయినా పాలుపంచుకొంటారని అనుకొంటున్నాను. ఈ ఒక్క మంచి పనైనా రాష్ట్రానికి చేస్తారని ఆశిస్తున్నాను. రాష్ట్రంలో చెట్లు నాటే కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపట్టాలని ఈ స్టేట్‌మెంట్ చేస్తున్నాను.

(2) ఎఫారెస్టేషన్ ప్రోగ్రాం గురించి

**SRI N. CHANDRA BABU NAIDU:**

As the Hon'ble Members of this House are aware, this Government has been giving the highest emphasis to Afforestation both within and outside Forest areas of our State. Under a massive programme of Joint Forest Management taken up during the last 7 months about 5 lakh hectares of degraded forest areas have been handed over to more than 2100 Vana Samrakshana Samithies. In addition to the outlays available under the World Bank funded AP Forestry Project, funds are made available under various rural development schemes. A total of 14 lakh Hectares (or 35 lakh acres) will be covered under this programme by the year 2000.

Outside forest area, massive tree planing activity was taken up under Shramadan Programme during July, 1996. Nearly 2.50 crore seedings were planted in public premises, community lands, road margins, field bunds and in weaker section housing colonies.

Reports from the field indicate that the survival rate of these plantations has been good, except in certain public places where delayed rains affected the plantations. We have received well distributed rains during late August. It is therefore proposed to take up the second phase of the tree planting under Shramadan Programme from 5-9-96 to 7-9-96.

One 1-9-96, the District Collector in each district will convene a District level coordidnation meeting of all the line departments and agencies engaged in developmental programmes. A master plan for the district will be drawn up, identifying the locations for planting, arrangements for transport of seedlings from the nearest nurseries and team leaders and members responsible for implementation. The Divisional Forest Officer (Territorial) will be the Coordinating Officer for the programme.

Under this programme, emphasis will be given to planting under JFM concept in forest areas, planting under waste lands, watershed and tribal developmental programmes. Planting will be taken up by local people with Shramadan in institutions like schools, hospitals, hostels, Government buildings, premises of local bodies, Community lands, tank fore shores, Weaker section housing colonies, Industrial premises, field bunds and other open spaces. Infrastructual support will be provided from Social Forestry, DRDA and other Developmental funds available at the District level.

About 3 Crore seedlings are to be planted in all 23 districts for the proposed second phase of Shramadan Plantations in public and private areas outside forest areas. In addition, 1100 hectares are to be planted under JFM in forest areas under Shramadan.

Ministers, M.Ps, M.L.As. Zilla Parishad Chairmen, Mandal Praja Parishad Presidents, Sarpanches, and other elected representatives of people will involve themselves actively in

the programme. All government servants, students and public at large will be involved, since environmental protection is the responsibility of one and all.

In each Mandal the team will ensure that planing sites with adequate aftercare facilities are chosen for planting. Forest Officials will ensure that the right species are planted at the right place keeping in view the site conditions and local preferences. Complete data on planting will be maintained to facilitate effective monitoring of the plantations.

I APPEAL TO EVERY CITIZEN OF THE STATE THROUGH THIS MESSAGE TO INVOLVE HIMSELF OR HERSELF FULLY IN THIS MASS MOVEMENT OF AFFORESTATION AND ENVIRONMENT CONSERVATION.

అధ్యక్షా, ఈ సందర్భంగా మిమ్మల్ని రిక్వెస్టు చేశాము 6, 7 వ తేదీలలో శాసన సభని వాయిదా వేయమని మీరు అంగీకరించారు. మన రాష్ట్రములో వర్షాలు బాగా కురుస్తున్నాయి. కాబట్టి 5, 6, 7 వ తేదీలలో పెద్ద ఎత్తున చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని కోరడం జరిగింది. మీరు, ప్రతిపక్ష పార్టీల వారు ఒప్పుకొన్నారు. చాలా సంతోషం. రాష్ట్రంలో ప్లాంటేషన్ వేయడం అన్నది మనందరి బాధ్యత. దీనిని ఒక ఉద్యమంగా తీసుకువెళ్ళాల్సిన అవసరం ఉంది. అలాగే రాబోయే సంవత్సరాలలో అడవులలో సీడ్స్ వేసేసి అంతటా చెట్లు నాటే కార్యక్రమాలను చేయాలనుకొంటున్నాము. నేను చాలా ప్రోగ్రాంలు చేపట్టాను. శ్రమదాన కార్యక్రమంలో కొంతమంది పార్టిసిపేట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంత మంది పాల్గొంటారో తెలియదు కానీ ఇది అందరి బాధ్యత. ఆక్సిజన్‌ని అందరం తీసుకొంటున్నాము. ఎన్విరాన్‌మెంట్ బాగుంటేనే వర్షాలు పడతాయి. ఎన్విరాన్‌మెంట్‌ని ప్రొటెక్టు చేసుకోవడానికి, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, సమాజంలో ఉండే అందరి ఆరోగ్యాన్ని బాగుచేయడానికి ఈ ప్రోగ్రాంలో అందరూ కలిసి పనిచేయాలి. చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. నేను రిక్వెస్టు చేయడం లేదు, డిమాండ్ చేస్తున్నాను. రాష్ట్ర ప్రజలందరినీ డిమాండ్ చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో భాగంగా ఎక్కడైతే పబ్లిక్ ప్లేసెస్ ఉన్నాయో ఎక్కడైతే గేట్లు లేవో అక్కడ గేట్లు, లేకపోతే ఫెన్సింగ్ పెట్టించాలనుకొంటున్నాను. అవసరమైన చోట్ల బోర్లని వేసి నీరు అందించి మొక్కలను పెంచడానికి చర్యలు తీసుకొంటాము. ఈ రోజు మొక్కలను నాటడమే కాదు. వాటిని కాపాడడానికి కూడా హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ వారు బాధ్యత వహించాలని చెప్పాను. టైం టు టైం మంత్లీ రివ్యూ చేయాలని అనుకొంటున్నాము. ఆరు నెలల తరువాత ఇవాల్యుయేషన్ చేసి మొక్కలు ఎంతవరకు ఎదిగాయో, ఎన్ని మొక్కలు చనిపోయాయో, చనిపోవడానికి కారణాలు ఏమిటి అనేవి కూడా పరిశీలిస్తాము.

శ్రీ కె. బాపిరాజు:- ఎవరు మొక్కలు ఎక్కడ పెట్టారో, వారే ఆపి బ్రతికాయా లేదా అనేది కూడా చూడాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎవరైతే మొక్కలు నాటుతారో వారే వాటిని బ్రతికించుకోవాలి. అలాగే అర్బన్ ఏరియాలలో ఇళ్ళు నిర్మించుకోవడానికి అప్రూవల్ తీసుకోవడానికి ఎవరైతే అధికారుల దగ్గరికి వస్తారో అదే సమయంలో వారు నిర్మించుకొనే ఇంటి స్థలంలో తప్పక చెట్లు నాటాలనే ఆంక్షలు విధించడానికి గాను ఒక బిల్లు తీసుకు రావాలనుకొంటున్నాము. స్వచ్ఛంధ సంస్థల వారు కూడా ముందుకు వచ్చి ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో చేయూత నివ్వాలని కోరుతున్నాను. రాష్ట్ర ప్రజానీకం ఏడు కోట్లు ఉండగా. నాలుగు కోట్ల మొక్కలను నాటాలను కొంటున్నాము. కనీసం ఒక వ్యక్తి ఒక చెట్టునైనా కాపాడగలిగితే మంచిది. ఈ రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయి. ఈ మంచి కార్యక్రమానికి సహకరించవలసినదిగా, సపోర్టు చేయవలసినదిగా మీ ద్వారా అందరిని కోరుతున్నాను.

## అనధికార తీర్మానములు

Sri Jakka Venkaiah:- Sir, I beg to move:

"That this House recommends to the Government to introduce Legislation to plug the loopholes in the existing Land Ceiling Act and to distribute Government waste lands and provide capital to the poor to enable them to own the trees on the basis of sharing the produce."

Mr. Speaker:- Motion moved.

Sri V. Narayana Rao:- Sir, I beg to move:

"This House resolves that the Government should strive to distribute lakhs of acres of land to the land-less poor by bringing in an amendment to the Land Reforms Acts in accordance with the judgement of the Supreme Court in order to bring about revolutionary changes in Agricultural Sector and to solve the Unemployment problem in Rural areas."

Mr. Speaker:- Motion moved.

1996-97 సంవత్సరమునకు బడ్జెట్‌పై సాధారణ చర్చ (ఐదవరోజు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, అశోక గజపతిరాజుగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటు ఏ కోస నుంచి చూసినా, ప్రజావసరాలకు సంబంధించిగానీ, ప్రజా ఆశలకు, ఆశయాలను అనుగుణంగాను లేదు. ప్రజలకు ఆశాజనకంగా లేదు. ముఖ్యమంత్రిగారూ మీరు వుండాలండీ మీరు లేకపోతే, అందరూ కూడా బయటకుపోతారు. నేను చెప్పే ఈ బడ్జెటుకు సంబంధించిన విషయాలు వినరు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వుంటాను. విద్యాసాగరరావుగారు చెప్పేది తప్పకుండా వింటాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఈ బడ్జెటు అన్నది క్రొత్తదనంతో కూడినది ఏమీ కాదు. ఇందులో ఎలక్ట్రిసిటీ చార్జీలకు సంబంధించి, దేశంలోని పరిస్థితులను గూర్చి, రాష్ట్ర పరిస్థితులకు సంబంధించి చెప్పారు. అయితే దేశంలోని ఇతర రాష్ట్రాల బడ్జెటులతో పోల్చినా, గతంలో కాంగ్రెసు పార్టీగానీ, టి.డి.పి. గానీ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెటులతో పోల్చినా అత్యంత నిరుత్సాహాన్ని విచిత్రాన్ని కలిగించేదిగా వుంది. ఇది నిరూప యోగమైన, నిస్సారమైన బడ్జెటు. ఇలాంటి బడ్జెటును దేశంలో ఏ రాష్ట్రంలోనూ ప్రవేశ పెట్టలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను మొత్తం ఆంధ్రదేశంలోని ప్రజలందరి మీదా శ్వేత పత్రాన్ని సంధించారు. ప్రజల దగ్గర నుంచి వచ్చిన సూచనల ఆధారంగానే పన్నులను పెంచామని బడ్జెటులో చెప్పారు. ఇది సత్యదూరమని మనవిచేస్తున్నాను. బడ్జెటు అంటే లెదర్ బ్యాగ్, తెలుగులో తోలు సంచి. హౌస్ ఆఫ్ కామన్ వెల్త్‌లో బడ్జెటును ఫైనాన్స్ మినిస్టరు దేశ ప్రయోజనాలకు, ప్రజల ప్రయోజనాలకనుగుణంగా వారి సంక్షేమం కోసం లెదర్ బ్యాగ్‌లో పెట్టి చట్ట సభలో ప్రవేశపెడతారు. మన మంత్రిగారు పాలిథిన్ కవర్‌లో రాష్ట్ర ప్రజలకుపయోగపడని పథకాన్ని ఈ శాసనసభలో యిచ్చారు. అయితే ఇందుకు గాను మన అశోక గజపతిగారికి స్ఫూర్తిగా ఇద్దరు వ్యక్తులున్నారు. వారు ఒక్క రూపాయి మాత్రమే జీతం తీసుకుంటున్నారు. వారిలో ఒకరు మన ముఖ్యమంత్రిగారు, రెండవ వారు మన శాసనసభా కార్యదర్శి వెంకటేశన్‌గారు. ఈ ఇద్దరి జీతాల స్ఫూర్తి మన రాష్ట్ర బడ్జెటులో చాలా స్పష్టంగా వుంది. వారు ప్రస్తుతం రాష్ట్రం దివాలాతీసే పరిస్థితిలో వుంది కాబట్టి, ఆ ఇద్దరితో కార్యక్రమాలను కొనసాగించాలని, ప్రజలకు నచ్చ చెప్పడానికి చేసిన ప్రయత్నంలా వుంది. అందుకే వారు ఒక్క రూపాయి జీతం తీసుకున్నా శ్రమిస్తున్నారు. ఒక్క రూపాయి తీసుకుని అంతటి శ్రమ చేస్తున్న బాండెడ్ లేబర్ వారు. బాండెడ్ లేబర్ నుండి విముక్తి కలిగించవలసిన పరిస్థితులలో బాండెడ్ లేబర్‌ను ఆంధ్ర రాష్ట్రంలో మన అశోక గజపతిరాజుగారు సృష్టించారు. కొనసాగిస్తున్నారు. Because this Government wants to be transparant. The Chief Minister and the Special Secretary, Legislature Sri C. Venkatesan are the bonded labourers.

Sri P. Ashok Gajapathi Raju:- Why don't you think it to be shramadhan because it is voluntary? Bonded labour definitely is not voluntary.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– శ్రమదానం ప్రజలతో చేయిస్తున్నారు. కేవలం రాష్ట్రంలో రెవిన్యూ సాధించుకునే ప్రాధాన్యత కలిగి, బాండెడ్ లేబర్ వర్క్ చేసే బదులు ప్రజలందరిచేతా చేయించి, వారిని బయిండ్ చేసే విధంగా ఈ బడ్జెటు వుంది. ఏ ప్రభుత్వం కూడా యింత మెజారిటీతో రాలేదు. మీ టి.డి.పి. మాత్రమే అత్యంత మెజారిటీని కలిగి వుంది. శాసనసభ ఎన్నుకున్న ముఖ్యమంత్రిగారున్నారు. ఆంధ్రరాష్ట్రంలో వున్న వివిధ వర్గాలకు చెందిన ప్రజల, ఆశయాలకు, ఆశలకు అనుగుణంగా బడ్జెటును రూపొందించవలసిన బాధ్యత, గురుతర బాధ్యత మీ మీద ఉంది. రాష్ట్రంలోనే పేద, బడుగు వర్గాల, దారిద్ర్యరేఖకు దిగువ వున్న ప్రజల, చేతివృత్తులవారి, మాల, మాదిగ, 59 కులాలు షెడ్యూల్డు కులాలవారున్నారు, కుంటి, గుడ్డి, అవిటి, మెంటల్లీ, డిజార్డర్డ్. హ్యాండీక్యాప్డ్, బిచ్చగాళ్ళు, ఏ నోర్పూ లేక పడుపు వృత్తిని చేపట్టిన మహిళల వ్యాపారం మీద దృష్టిని పెట్టుకొని అందరికీ అనుగుణంగా బడ్జెటును రూపొందించాల్సి వుంది. అయితే మీరు సమర్పించిన ఈ బడ్జెటు అందరికీ నిరాశనిచ్చింది. గాడ్గిల్ రివైజ్డ్ ఫార్ములా వుంది. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం సహాయాన్ని ఆశించిన విషయంలో, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర, దేశ ప్రయోజనాలను కాపాడుతూ, రాష్ట్రదాయాన్ని దృష్టిలో పెట్టుకుని బడ్జెటును చూసి డబ్బులు యివ్వడం జరుగుతుంది. బడ్జెటులో యితర వివరాలన్నీ వున్నాయి. అయితే గ్లేరింగ్గా వుంది వనరుల సమీకరణ మాత్రమే. 54వ పేజీలో వనరుల సమీకరణ గూర్చి చెపుతూ, ఎక్కువగా సమీకరించాలంటూ ముఖ్యమంత్రిగారు 56 కోట రూపాయలకు తగ్గించారు. అసలు ఇందులో బడ్జెటుకు ముందుగా మీరు పెంచిన పన్నుల ఆదాయ సమీకరణ కలసి వుందా? ఆ 2,500 కోట్ల రూపాయలు వున్నాయా లేక మీరు ముందుగా వున్నదానిని లెక్కించి చేసినది మాత్రమేనా? ఏ విధంగా బడ్జెటును రూపొందించారన్నది అర్థం కావడం లేదు. ఆ విషయాలు స్పష్టపరచాల్సి వుంది. ఇందులో మీరు రూ. 2,988.77 లక్షల బడ్జెటును సూచించారు. అయితే యిది వనరుల సమీకరణకు ముందు వేసిన ట్యాక్సులు వున్నదీ లేనిదీ చెప్పలేదు. ఎలక్ట్రిసిటీ, నీటితీరువ వంటి యితర అన్ని ట్యాక్సులు యిందులో వచ్చాయా లేదా తెలుపాలి. మీరు బడ్జెటు ముందు పెంచిన ధరలు వున్నవో లేదో తెలియడం లేదు. వనరుల సేకరణ అన్నది ఈ రాష్ట్రంలోని లోటు బడ్జెటును తీర్చేందుకా? అందుకొరకు ఎంత? ఏ విధంగా సమీకరించవలసి వుందో యిందులో లేదు. బడ్జెటు ముందు బడ్జెటు గూర్చి చర్చలు తప్ప, శ్వేత పత్రాలు యిచ్చి చేసిన చర్చలు తప్ప ప్రభుత్వం ఏ విధంగా వనరులను సేకరిస్తున్నది అందులో చెప్పలేదు. ఇకపోతే యిందులో ఒక విషయం మాత్రం చెప్పారు. పాపులేషన్ గురించి. అయితే నాకు అర్థం కావడం లేదు. వనరుల సమీకరణకు, ఈ రాష్ట్రంలో వున్నటువంటి జనాభాకు సంబంధం ఏమిటి? ఇందులో వీరు చెప్పేది – 1951 లో ఆంధ్రప్రదేశ్లో 3 కోట్ల 10 లక్షల జనాభా వున్నారు.

1.30 మ. అధ్యక్షా, 1951లో తమిళనాడులో కేవలం 3 కోట్ల మందే ఉన్నారు అన్నారు. కాని 1991లో ఆంధ్రలో 6 కోట్ల 55 లక్షల మంది ఉంటే, తమిళనాడులో 5 కోట్ల 55 లక్షల మందే ఉన్నారు. ఈ రాష్ట్రంలో సంతానప్రాప్తో, సంతానోత్పత్తో, కానీయండి కాని గణనీయంగా పెరుగుతోందని వివరించారు. ఈ సంవత్సరం కాలంపాటు శ్రమదానం

కానీయండి పి.వి.పి కార్యక్రమం వంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాము అని ఘనంగా చెప్పుకున్నారు. ఈ సంవత్సరం పాటు జరిపినటువంటి పరిపాలనలో రెండు శిశువులు జన్మించాయి. ఒకటి శ్రమదానం, రెండు, ప్రజల వద్దకు పాలన. వీటికి ప్రాధాన్యత ఇచ్చారు. వీటికి ప్రాధాన్యత ఇచ్చినా వనరుల కేటాయింపుకు సంబంధించి చాలా అస్పష్టంగా ఉన్నది. గాడ్గిల్ ఫార్ములాను అనుసరించి ఆంధ్రలో పాప్యులేషన్ ఎక్కువ ఉందనే పద్ధతిలో ఆలోచించి కనీసం పాప్యులేషన్ తగ్గించడానికి అయినా ఫ్యామిలీ ప్లానింగ్ గురించి ఇందులో చెప్పలేదు. మీ ఉద్దేశ్యంలో ఆంధ్రలో సంతానప్రాప్తో, సంతానోత్పత్తో ఎక్కువ అవుతుంది కాబట్టి ఇతర రాష్ట్రాలలో ఎవరిక్కైనా సంతానం కలుగకపోతే ఆంధ్రరాష్ట్రంలో ఒక నిద్ర చేస్తే వారికి సంతానం కల్గితే దాని మీద కూడ ఏమైన పన్ను వసూలు చేసేటటువంటి ఉద్దేశ్యం మంత్రిగారికి ఉందా? అనే సందర్భంగా ఈ అంశాన్ని మెన్షన్ చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- సమావేశాన్ని 2-9-96, సోమవారం ఉదయం 8.30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి సోమవారం ఉదయం 8.30 గంటలకు సమావేశమగుటకుగాను మధ్యాహ్నం 1.32 నిముషాలకు వాయిదా పడింది.)

## అనుబంధము - 1

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు

### RECRUITMENT OF CASUAL LABOURERS IN A.P.S.R.T.C.

21-

256-Q-Sri G. Veerasiva Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) the Region-wise Number of Casual Labourers recruited in Andhra Pradesh State Road Transport Corporation in the last five years;

(b) the reasons for recruiting the Casual Labour without calling the candidates from Employment Exchange; and

(c) the number of persons made permanent in the posts of Conductors and in other posts among the persons recruited as Casual Labour?

A-

(a) 8 Casual Labourers were appointed in Civil Engineering Departmet of Andhra Pradesh State Road Transport Corporation, during the last 5 years in Nellore Zone only.

(b) They were not engaged through Employment Exchange since they were drawn to attend sundry works and to assist the field Engineers for limited period. The other casual labourers were engaged by the contractors and not by Andhra Pradesh State Road Transport Corporation.

(c) No person was made permanent in the cadre of Conductor or in other post out of the 8 persons recruited as Casual Labourers during the last 5 years i.e., 1992-92 to 1995-96.

**CONTINUANCE OF THE MANAGING COMMITTEE OF NANA BAGH MOSQUE, HYDERABAD**

22-

2363(Y)-Q-Sri Asaduddin Owaisi:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Managing Committee of Nana Bagh Mosque, Bashir Bagh, Hyderabad had requested the Secretary Minority Welfare Department, Hyderabad on 20.9.1995 that the same Committee be continued for a period of three years as there are many cases pending in the Courts;

(b) whether it is also a fact that the Wakf Board, vide proceedings No. 13/H3/J1/K/94, dated 8.2.1995 has nominated one Sri M.A. Qadeer as president without the knowledge of the Members when the Secretary, Minority Welfare ordered the Wakf Board to continue the same Committee; and

(c) whether the Government removed the new President and continued the old body?

A-

(a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) Yes, Sir. The Managing Committee approved by the then Special Officer, Andhra Pradesh State Wlakf Board is stayed by the Government vide Memo. 1875/W1/95-1, dated 11.1.1996 until further orders and that the old Committee is continuing.

PROBLEMS OF CABLE TELEVISION OPERATORS

23-

2415-Q-Sarvasri B. Venkateswara Rao, P. Ramaiah, D. Rajagopal, N. Narasimha Reddy, Ch. Raji Reddy and Ch. Vidyasagar Rao:- Will the Chief Minister be pleased to state:

(a) whether the Government is aware of the problems of the Cable Television Operators including the licence fee charged; and

(b) if so, whether any action was taken by the Government to solve the problems?

A-

(a) Yes, Sir.

(b) The matter is under examination.

REPAIRS TO THE B.T. ROAD ON N.H. 9 BETWEEN AMBERPET AND NARKETPALLI

24-

2714-Q-Sarvasri N. Narsimha Reddy, N. Raghava Reddy and J. Ranga Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that inconvenience is being caused to the Vehicular Traffic due to the dislodgement of B.T. on the N.H. 9 between Amberpet and Narketpally;

(b) if so, the steps taken to get repairs done to the said road; and

(c) whether there is any proposal to construct storm water drains on both sides of the National Highway at Chityal and Narketpally to protect the road from being damaged; if so when the works will be started?

A-

(a) No, Sir.

(b) Does not arise.

(c) No such proposals, Sir.

**SMOKELESS BUSES**

25-

2740-Q-Sri Ch. Vidyasagar Rao:- Will the Chief Minister be pleased to state:

(a) whether there is any proposal to run about 100 smokeless buses experimentally; and

(b) if so, the details thereof?

A-

(a) Yes, Sir.

(b) the Corporation has submitted a proposal for operation of 100 buses on experimental basis with Ethanol as Duel Fuel mode, to the Minister of Non-conventional Energy Sources (MNES), Government of India, New Delhi in January 1996. The Director, MNES has communicated the approval for operating 100 buses in Hyderabad City duly converting Duel Fuel mode. The Corporation has sent confirmation letter to the Director, MNES in the month of March, 1996. Further communication regarding the grounding of the project is awaited from Director, MNES.

The somke emission from these buses is expected to be very low and minimum when operated with Ethanol with Duel Fuel mode.

**LOSS OF PROPERTY DUE TO POLITICAL RIVALRY IN TADPATRI, ANANTHAPUR DISTRICT**

26-

2931-Q-Sarvasri P. Nageswara Rao, K. Rama Krishna, K. Biksham, G. Mallesh and M. Anjaneyulu:- Will the Chief Minister be pleased to state:

(a) the details of assistance given to the people who sustained loss of property due to political rivalry during 1989-94 in Tadpatri and other villages in Anantapur District; and

(b) the total amount spent therefor?

A-

(a) No assistance was given.

(b) No amount was spent.

SUICIDE DEATHS COMMITTED IN 1995

27-

2348-Q-Sarvasri Ch. Vidyasagar Rao and B. Bal Reddy:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that out of 84,224 deaths of suicide in our country, majority are from Andhra Pradesh State; and

(b) if so, the number of persons committed suicide in the year 1995?

A-

(a) No, Sir.

(b) During the year 1995, 7,115 persons have committed suicide in Andhra Pradesh State.

MURDER AT TIRUMALA HILLS

28-

2619-Q-Sarvasri P. Janardhan Reddy, M. Kodanda Reddy, C.K. Jayachandra Reddy and D. Nagender:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that a day light murder took place on Tirumala Hills on 1.1.1996; and

(b) if so, the action taken in the matter?

A-

(a) Yes, Sir.

(b) A case in Crime No. 1/96 under section 147, 148, 302 Indian Penal Code of Tirumala II Town P.S. was registered. In this case all accused were arrested and sent for remand except Vijay and Kodur Subbaiah both surrendered in the Court of A.D.J., Tirupathi. Case is being charged.

**CONSTRUCTION OF NEW BRIDGE NEAR BUDDUGURAIAHPETA, VIJAYANAGARAM DISTRICT**

29-

2650-Q-Sarvasri N. Jayaraju, K. Sadasiva Reddy and G. Vijaya Rama Rao:- Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that Konada Village in Pusapatirega Mandal, Vizianagaram District is the main shopping centre catering for about 20 sea side villages;

(b) whether it is also a fact that the fishermen are forced to pay Rs. 2 to 5 per head per trip to ferry on the bridge to reach to village is in a dilapidated condition; and

(c) if so, whether there is any proposal to construct a new bridge near Budduguraiahpeta?

A-

(a) Yes, Sir.

(b) The road on which the bridge connecting the village does not pertain to Panchayati Raj Department.

(c) No, Sir.

**PROVIDING FACILITIES LIKE DRINKING WATER, SCHOOLS ETC. TO THE VILLAGES OF CHITTAMURU MANDAL, NELLORE DISTRICT**

30-

2654-Q-Sri S. Chandra Mohan Reddy:- Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether the Government are aware that the people living in coastal belt in Nellore District i.e., in Buradagaali, Kummaripalem, Chennammapuram, Ellure, Veligagulapalli

etc., villages in Chittamuru Mandal do not have basic facilities like drinking water, schools, medical facilities, electricity etc., and;

(b) if so, the steps taken to provide these necessities to the villagers?

A-

(a) No, Sir, the Government have provided the following facilities to the villages:

| Sl. No. | Name of the village. | Basic facilities provided to the villagers. |
|---|---|---|
| (1) | (2) | (3) |
| 1. | Buradagaali (V) (Population-1307) | MPWS Scheme is functioning with existing open well |
| | (a) Buradagaali-Kothapalem (Population-862) | MPWS Scheme is in working condition from Buradagaali. |
| 2. | Kummarapalam (Population-748) | i) Pipe line extended from Buradagaali upto village limits and functioning. |
| | | ii) Drinking water pond also available (now water available). |
| 3. | Chinnammapalem (Population-102) | Drinking water pond available but no other facilities available in the village. |
| 4. | Yelluru | i) MPWS Scheme not functioning as the source turned to brackish water due to development of prawn culture. |
| | | ii) Drinking water pond is available and water in the pond is free from pollution and the water is being used at present. |
| 5. | Veligajulapalli (Population-444) | i) MPWS Scheme extended from Yelluru and the scheme is not functioning as the source turned to brackish due to development of prawn culture. |

| (1) | (2) | (3) |
|---|---|---|
| | | ii) Drinking water pond is available, now water is available in the pond. The revenue authorities are transporting the water from April to June if the pont is dried during summer season. |

REGARDING SCHOOLS:

(a) School facilities (M.P. elementary schools) are available in all the villages i.e., Buradagaali, available in all the villages, i.e., Buradagaali, Kummaripalem, Ellur, Veligajulapalli etc., except Chinnammapalem.

(b) All these villages are located near the sea coast and the people of the villages are fetching water mainly from drinking water ponds which are rainfed ponds. The water available in drinking water wells is polluted due to Prawn Culture. During the summer season transportation of water is provided to the following villages. 1. Yellow; 2) Gollanattu; 3) Veligajulapalli; 4| Perapatithippa (Chennammapuram).

A permanent solution is being made by providing a CPWS Scheme to the following villages:- 1. Yellur; 2. Veligajulapalli, 3. Buradagaali, 4. Buradagaali-Kothapalem, 5. Kummaripalem; 6. Perapatithippa (Chinnammapuram) 7. Gollalamattu; 8. Sannareddipalem.

Regarding schools:

The construction of school buildings will be taken up in the remaining villages.

CONSTRUCTION OF ADDITIONAL ROOMS IN MALADAKAL HIGH SCHOOL, MAHABOOBNAGAR DISTRICT

31-

2820-Q-Sarvasri D. Vasudeva Rao, R. Chandrasekhar Reddy, G. Vijayarama Rao, K. Sadasiva Reddy, A. Sudershan, Smt. Y. Sita Devi and Sri C. Krishna Yadav:- Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether the construction of additional rooms sanctioned for Employment Guarantee scheme and J.R.Y. in the Maladakal High School, Mahaboobnagar District has been discontinued; and

(b) if so, steps taken to complete the said construction work before 31st March, 1996 without delaying the funds so lapse?

A-

(a) The construction of two additional class rooms to Zilla Parishad High School at Maladakal was sanctioned for at Rs. 1.70 lakhs under E.A.S., during the year 1993-94. The above work was entrusted to the Group Leader in village and completed upto basement level by March, 1995. As the Group Leader did non continue the work there was no progress in the work for sometime. Construction of another additional room was sanctioned by the Gram Panchayat under J.R.Y. work upto basement level has been completed, further work could not be taken up due to non availability of funds under J.R.Y. (GP Sector) for the Gram Panchayat.

(b) Group leader to whom E.A.S. work has entrusted has started the work again in March, 1996. Building has been completed upto Lintel level and it will be completed by August 1996. The Gram Panchayat has allocated more funds under J.R.Y. for the completion of one room taken up under J.R.Y.

## OCCUPATION OF BUILDING BY GRAM PANCHAYAT AT KOKKERANCHA, KURNOOL DISTRICT

32-

2854-Q-Smt. Y. Sita Devi, Sarvasri A. Sudershan, B. Narasimhulu and Y. Krishnamurthy:- Will the Minister for Panchayat Raj and Rural Development be pleased to state:

(a) whether it is a fact that in Kokkerancha rehabilitation village (under Srisailam Project) in Kothapalli Mandal in Kurnool District, the Gram Panchayat and the ancillary Primary Health Centre buildings constructed in 1982 are still unoccupied;

(b) whether it is also a fact that while the anciliary primary health centre is deteriorating, in 1993-94 three new buildings, one for Mahila Mandal, one for anganwadi and the third for ancilliary primary Health Centre were completed;

(c) whether it is also a fact that while all the said buildings were not put to use. So far not a single pucca house was sanctioned although there are 800 S.Cs living in the village?

A-

(a) Yes, Sir, As ascertained from village Sarpanch, Gram Panchayat building at Kokkerancha (v) was constructed as gramachavadi building, but not occupied. The ancilliary P.H.C. building constructed in 1982 has been handedover to the Health Department, but it is not under use.

(b) The ancilliary Primary Health Centre Building constructed in 1982 at Kokkerancha is not deteriorating. But the Building requires repairs and white washing. The said building was constructed by the Srisailam Project wing under Rehabilitation and Restoration grant. The three new buildings were completed.

(c) The said buildings were already occupied by the workers concerned. But the new Primary Health Centre is not occupied. A Community Hall building for S.Cs were sanctioned in 1992-93 but due to site dispute the work was cancelled.

**POLLUTION OF DRINKING WATER IN VIJAYAWADA MUNICIPALITY**

33-

1997-Q-Sri K. Subba Raju:- Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is a fact that drinking water is being polluted due to the leakage in pipes in the limits of Vijayawada Municipal Corporation.

(b) if so, the action being taken to prevent it; and·

(c) whether there is any proposal to establish seperate Sewerage Board in the limits of Vijayawada Municipal Corporation?

A-

(a) Yes, Sir. The leakages may be due to rusting of pipes which is commonly experienced in pipes which were laid long back.

(b) As and when leakages are noticed they are being rectified immediately by the Corporation to arrest the possible pollution of water in pipes.

(c) There is no necessity at present to establish a Sewerage Board in the limits of Vijayawada Municipal Corporation.

## FILLING-UP TEACHER VACANCIES IN MUNICIPALITIES

34-

3033-Q-Sarvasri B. Hulikuntappa, K. Ramakrishna and P. Kesav:- Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is a fact that a number of posts of teachers are vacant in different Municipalities in the State;

(b) if so, the number of posts vacant at present; and

(c) the time by which the said vacant posts of teachers will be filled up?

A-

(a) Yes, Sir.

(b) Approximately 1832 posts of Teachers in all the Municipalities of Andhra and Rayalaseema Region are vacant.

(c) The vacant posts of teachers will be filled up shortly.

## DILAPIDATED CONDITION OF THE P.H.C. IN VUYYUR MANDAL, KRISHNA DISTRICT

35-

2279-Q-Sri N. Raghuram and Smt. Y. Sita Devi:- Will the Minister for Health, Medical be pleased to state:

(a) whether it is a fact that the Primary health Centre and the doctors quarters in Katur (V) of Vuyyur (M) Krishna District inaugurated in the year 1967 have reached dilapidated Stage;

(b) whether it is also a fact that there is no Provision of drinking water either in the Primary Health Centre or in the doctors quarters; and

(c) if so, the action taken to repair the said buildings and provide basic amenities;

A-

(a) No, Sir. But they need repairs which are being attended to.

(b) No, Sir.

(c) For effecting minor repairs a sum of Rs. 30,000/- has been provided and the repairs are being under taken.

**ENCROACHMENT OF LAND BELONGING TO INSTITUTE OF MENTAL HEALTH, ERRAGADDA**

36-

2435-Q-Sarvasri E. Pratapa Reddy and D. Nagender:- Will the Minister for Medical and Health be pleased to state:

(a) whether it is a fact that the vacant land belonging to Institute of Mental Health Erragadda has been encroached?

(b) if so, whether the Government propose to construct compound wall to the said hospital to save the land from encroachments?

A-

(a) Yes, Encroachment had taken place mostly prior to handing over of the land by the P.W.D. Department to the Institute of Mental Health, Hyderabad, i.e., before 1977.

(b) The P.W.D. (R. & B.) Department have constructed a compound wall at Eastern and Southern sides of the Hospital. There is no Compound wall on the Western and Northern sides of the Hospital, because the land owners had gone to the Court and obtained stay orders against construction of compound wall. Some areas of the compound wall were demolished by the outsiders. Requisition has been made to R. & B. Department for reconstruction of the demolished portions.

**MEDICAL ASSISTANCE TO THE PEOPLE OF KALLURU MANDAL, KURNOOL DISTRICT THROUGH PRIMARY HEALTH CENTRE**

37-

2531-Q-Sarvasri E. Pratapa Reddy and D. Nagender:- Will the Minister for Medical and Health be pleased to state:

(a) whether it is a fact that proper medical assistance is not available to the 90,000 Population of Kallur Mandal in Kurnool District as the Primary Health Centre located in the said mandal is not in a position to serve their needs; and

(b) whether there is any proposal to post Additional Doctors and other staff with other facilities like adequate medicines etc., at the said Primary Health Centre besides constructing a building therefor?

A-

(a) No, Sir. Kallur Mandal is having a Primary Health Centre at Kallur during 1995-96 one more Primary Health Centre at Vullingakonda was sanctioned keeping in view of the Population and to serve their needs in a better way.

(b) The Primary Health Centre is having the shifting pattern as per norms and no proposal is pending to post Additional Doctor and other Staff. The Primary Health Centre is being supplied medicines 70,000/- per Primary Health Centre and the proposal for constrution of Building is under active consideration.

**CONSTRUCTION OF BUILDING FOR A.P. COOPERATIVE MARKETING FEDERATION LTD.**

38-

2622-Q-Sarvasri P. Janardhan Reddy, M. Kodanda Reddy, D.L. Ravindra Reddy, Gade Venkata Reddy and D. Nagender:- Will the Minister for Cooperation be pleased to state:

(a) whether it is a fact that Andhra Pradesh Cooperative Marketing Federation Ltd. is housed in a Private Building;

(b) if so, the amount paid every month;

(c) whether it is also a fact that own building is also being constructed to locate the said Federation; and

(d) if so, the time by which it will be completed?

A-

(a) No, Sir. The Andhra Pradesh State Cooperative Marketing Federation Ltd. is located in "Parishrama Bhavan" owned by State Industrial Development Corporation.

(b) For the present, a monthly rent of Rs. 33,822.75 (@ Rs. 3.25 per SFT) is being paid. On 17.1.1994, A.P. Industrial Development Corporation issued notice raising rent to Rs. @62,442.00 (@ Rs. 6.00 per SFT) from 1.2.1994 and the A.P. State Cooperative Marketing Federation Ltd., is pursuing with the A.P. Industrial Development Corporation to agree to a rent of Rs. 46,831.50 (@ Rs. 4.50 per SFT).

(c) Yes, Sir. It is proposed to construct a building on a site owned by A.P. State Cooperative Marketing Federation Ltd. measuring 3341 Sq. Yard at Jambage, Hyderabad.

(d) At present, basement has been completed covering 80% of area only.. The Contractor has stopped further work. Action is being taken for terminating the present contract and to call for fresh tenders in view of this, completion of the work presently taken up will be depend on finalisation of fresh tenders.

**DISTRIBUTION OF SEEDS THROUGH SEEDS CERTIFYING AGENCY**

39-

2685-Sri Ch. Vidyasagar Rao:- Will the Minister for Agriculture be pleased to state:

(a) whether the Seed Certifying Agency of Andhra Pradesh is planning to increase the usage of certified seeds in the State; and

(b) if so, what are the steps proposed to be taken by the department for the effective distribution of the seed to the farmers?

A-

(a) Yes, Sir. The Seed Certification Agency of Andhra Pradesh is planning to increase the usage of Certified Seed in the State throught Department of Agriculture.

(b) The seed Certification Agency is not directly involved in educating the farmers in use of certified seed, since the extension work is done by the Department of Agriculture. However the A.P. State Seed certification Agency is participating in all "Kisan Melas" orgainsed by the A.P. Agricultural University and their Research Stations at various places duly keeping one stall and informing the farmers the activities of A.P. State Seed Certification Agency and also importance of certified seed in increasing their productivity level. T.V. and Radio bulletins are being issued frequently to promote the usage of certified seed.

The following steps are being taken by the Department of Agriculture for the effective distribution of the seeds to the farmers.

(1) Subsidy on seed is allowed only to the certified Seeds.

(2) The Government of India are being addressed that certification may be made compulsory for all notified varieties instead of voluntary.

(3) Seeds development Corporation opened number of outlets at each Mandal level where certified seed is distributed to the maximum extent possible.

(4) Assessment of seed requirement and placing indents to A.P. State Seeds Development Corporation much in advance to season.

(5) Planning for requirement of breeder seed and foundation seed and making arrangements for required breeder seed and foundation seed.

**FILLINGUP OF TEACHER VACANCIES IN Z.P. HIGH SCHOOLS UNDER I.T.D.A.**

40-

133(Y)-Q- Sarvasri S. Venkateshwara Rao and P. Singanna Dora:- Will the Minister for Secondary Education be pleased to state:

(a) whether it is a fact that there are a number of Vacancies of teachers posts in Zilla Parishad High Schools under Integrated Tribal Development Agency;

(b) if so, the time by which the said vacancies are likely to be filled up; and

(c) whether Government have received any proposal to merge such schools in the Integrated Tribal Development agency?

A-

(a) Yes. There are 587 School Assistant Posts, 4061 Secondary Grade Teacher Posts, 45 Telugu Pandits, 1 Urdu Pandit, 84 Hindi Pandits and 162 Physical Education Teacher Posts Vacant.

(b) All the Vacant Posts have been notified by District Selection Committees and the recruitment is under process.

(c) No, Sir.

పేజీ · నెం·

6· ముఖ్యమంత్రిగారి ప్రకటనలు:

1· రైతులకిచ్చు విద్యుత్ టారిఫ్ రివిజను గురించి· .. 152
2· ఎఫారెస్టేషన్ ప్రోగ్రాం గురించి· .. 166

7· అనధికార తీర్మానములు: .. 169

1· ఇప్పుడున్న భూగరిష్ట పరిమితి చట్టంలోని లొసుగులను సరిదిద్ది ప్రభుత్వ బంజరు భూములను పెదవారికి పంపిణీచేసి, పెట్టుబడిని సమకూర్చి, ఫలసాయాన్ని పంచుకొనే ప్రాతిపదికపై వారు స్వంత దారులగుటకు వీలు కల్పిస్తూ శాసనాన్ని ప్రవేశపెట్టవలసిందిగా ఈ సభ ప్రభుత్వము నకు సిఫారసు చేస్తున్నది· .. 169
—(ప్రతిపాదించబడినది)

2· వ్యవసాయరంగంలో విప్లవాత్మకమైన మార్పులను తెచ్చుటకు గ్రామీణప్రాంతాలలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించుటకు వీలుగా 'సుప్రీంకోర్టు' తీర్పు ననుసరించి భూసంస్కరణల చట్టానికి సవరణలు తెచ్చి లక్షలాది ఎకరాల భూమిని భూమిలేని పేదలకు పంపిణీ చేయుటకు ప్రభుత్వం కృషి చేయాలని ఈ సభ సిఫారసు చేస్తున్నది· .. 169
—(ప్రతిపాదించబడినది)

8· 1996–97 సంవత్సరమునకు బడ్జెట్‌పై సాధారణ చర్చ .. 170
—(ఐదవరోజు)

9· నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు .. 172
—(అనుబంధము–1)

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Busines
in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Pres
Public Gardens, Hyderabad."